ఆంధ్ర సచిత్ర వారపత్రిక

4-6-82
125 పైసలు



నెస్టమ్ శిశువు జీర్ణానికి మంచిది

మీ పసిపాపకోసం
11 విటమిన్‌లు
ఇనుముగల
బియ్యంతో
తయారయిన
ఒకే ఒక పదార్థం.





ప్రకృతి సిద్ధమైన పద్ధతులలో మీ పాపని పెంచండి. ఇవ్వగలిగినంత కాలం పాపకి చనుపాలు యివ్వండి—మీరు ఇవ్వగలిగిన పుష్టికరమూ, సున్నితమూ అయిన ఆహారం అదే.

పాపకి 4 నెలలు వచ్చేసరికి ఎక్కువ పోషక పదార్థాలు కావాలి. ఘన పదార్థాలు తీసుకోడానికి పాప సిద్ధంగా వుంటుంది నెస్టమ్ గురించి, పాప ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టడం గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి నెస్టమ్ బియ్యంతో తయారు చేయబడింది—ఎంతో సులభంగా జీర్ణమయ్యే సీరియల్.

నెస్టమ్ బేబీ సీరియల్ రైస—పాల నుంచి ఘన పదార్థాలకి సున్నితమైన మార్పు


నెస్టమ్®
బేబీ సీరియల్ రైస్

పాల నుంచి ఘన పదార్థాలకి సున్నితమైన మార్పు


తయారు చేసే పద్ధతి :



ముందుగా మరిగిన వెచ్చని పాలు



పోయండి.
నెస్టమ్ చేర్చండి.





కలపండి. తినిపించుటకు తయారు.


NESTLÉ®

SAA/FSL/N/2257 TEL

ఖర్చులు తగ్గించుకొనేందుకు-
సిఫార్సుప్రకారం ఎరువులను వాడండి







వర్షాధారపు వేరుశనగ పంటకు సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన చాలా లాభకరం.

ఏ పంటకైనా ఎరువుల వాడకం ద్వారా ఒక క్వింటాలు దిగుబడి కయ్యే ఖర్చును తగ్గించవచ్చు. వర్షాధారపు వేరుశనగకు, సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన ఒక క్వింటాలు వేరుశనగ పండించ టానికి అయ్యే ఖర్చు క్రింద సూచించిన విధంగా తగ్గుతుంది :

వర్షాధారపు వేరుశనగ	ఎరువులు వేయకపోతే	సిఫార్సు ప్రకారం ఎరువులు వేసినప్పుడు
ఎకరానికి సాగుబడి ఖర్చు	రు. 520/-లు	రు 680/-లు
ఎకరానికి దిగుబడి	3 క్వింటాళ్లు	6 క్వింటాళ్లు
క్వింటాలుకు ఖర్చు	రు 173/-లు	రు. 113/-లు

పంట ఖర్చులు తగ్గించుకోవాలన్నా, హెచ్చు లాభాలు పొందాలన్నా సిఫార్సు ప్రకారం ఎరువులను వాడాలి. ఎరువుల వాడకంద్వారా పైరు బెట్ట పరిస్థితులను కూడా చాలావరకు తట్టుకొని, ఆశించిన ఫలితాన్ని యిస్తుంది.

వర్షాధారపు వేరుశనగకు అనువైన ఎరువు విజయ్ 14-28-14, ఎకరానికి 45 కిలోల విజయ్ 14-28-14 ను 10 కిలోల మ్యురేట్ ఆఫ్ పొటాష్‌తో కలిపి దుక్కిలో విత్తేటప్పుడు విత్తనానికి 5 సెం.మీ. లోతుగాను, 5 సెం.మీ. ప్రక్కగాను వేయండి

హెచ్చు లాభం పొందటానికి అనువుగా మీరు వర్షాధారపు వేరుశనగతోపాటు కందిని మిశ్రమ పంటగా వేసుకోవచ్చును.

ఇంకా వివరాలకు ఈ క్రింది విరునామా నుండి ఈ పంటకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించుకోండి.

ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు
లిమిటెడ్
44, శాంతినగర్,
హైదరాబాద్-500 028



పైర్ల సరియైన పోషణకు
విజయ్

విజయ్ 14-28-14 ఎరువుల నిర్ణీత పరిమాణముల శాతం	
నత్రజని	14
భాస్వరం	28
పొటాష్	14
నింపుడు పదార్థం (మెత్తటి ఇసుక లేదా డాలమైట్)	11.5

HTM-MFL-2793

ముఖచిత్రం

7.5.82 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖ చిత్రం పూర్ణిమా జయరామ్ చాలా అద్భుతంగా ఉంది.

కె. ఎస్. ఎన్. ప్రసాద్ (తాళ్లపాలెం)

* * *

7.5.82 ఆంధ్ర సచిత్ర వారపత్రిక నటి పూర్ణిమా జయరామ్ ముఖ చిత్రం ఆకర్షణీయంగా, అందంగా ఉంది.

కె. కుమార్ చౌదరి [కాశీబుగ్గ]

సీరియల్స్

నటి పూర్ణిమా జయరామ్ ముఖచిత్రంతో వెలువడ్డ ఆంధ్ర సచిత్ర వారపత్రిక చూడ ముచ్చటగా ఉంది. 'మనసుకథ' చాలా బాగుంది. ఇంకా ఏమవుతుందో అనే ఆత్రుతతో ఎదురుచూస్తున్నాము.

కె. విశాలాక్షి, కె. హంసవేణి, కె. భారతి, కె. లోకేశ్వర్ (హైదరాబాద్)

* * *

తార సీరియల్ చదువుతున్నకొలదీ ఎంతో ఆసక్తికరముగా సాగుతున్నది. వెంకటరత్నం మరణం ఎంతటి కఠినాత్ముడినైనా ఇట్టే మనస్సును కరిగిస్తుంది. ఇంత అద్భుతమైన సీరియల్ వ్రాసినందుకు శ్రీమతి హజరాగారికి మాయొక్క కృతజ్ఞతలు.

రాపేటి వీరభద్రరావు, వేపాడ నాగేశ్వరరావు (ఖర్గపూర్)

* * *

నటి పూర్ణిమా జయరామ్ ముఖ చిత్రంతో వెలువడిన పత్రిక బహు ప్రశంసనీయంగా ఉంది. సీరియల్ 'తార' ఈ వారం మా హృదయాలను దహించివేసింది. కమ్యూనిస్టుపార్టీ ప్రముఖులలో పేరు తెచ్చుకున్న ఒక్క విప్లవ వీరుడు వెంకట్ చనిపోవడంతో అందరి మనసులు కన్నీరుగా మారాయి. కథ మరో మలుపు తిరిగింది. శ్రీమతి హజరాగార్కి మా థాంక్స్.

కావేటి వెంకటేశ్వరరావు, కావేటి లక్ష్మీభారతి, చోడవరపు పద్మావతి (ఇల్లెందు కాలరీస్)

* * *

మీ(మా) పత్రికలో ప్రచురిస్తున్న 'తార' సీరియల్ హైలైట్. వెంకటరత్నం చనిపోయాడని చదువుతుంటే కళ్లవెంబడి నీళ్లు ధారాపాతంగా కారిపోయాయి. ఆ రోజుల్లో జరిగినవి జరిగినట్లుగా రచయిత్రి వర్ణిస్తుంటే కళ్లకు కట్టినట్లుగా ఉంది. హజరాగారికి నా హృదయ పూర్వక అభినందనలు.

జె. రాణి (న్యూపాల్వంచ)

* * *

అవుతుంది, అవుతుంది అనుకున్న బ్రహ్మాండం ఈ వారం 'తార'లో బ్రద్దలయింది. అందులో నుండి వెలువడిన లావా ఎందరు దుర్మార్గులను దహించివేస్తుందో చూడాలి. ఈవారం ప్రారంభమైన 'ఏడడుగులు'బాగుంది. హిస్టీరియా పేషెంట్



భర్తతో మాలిని జీవితం ముందు ముందు ఎలా ఉంటుందో వూహించలేకున్నాము.

ఎస్. ఇందుముఖి (హైదరాబాద్)

* * *

కామ్రేడ్ వెంకట్‌కు విప్లవాంజలి! రచయిత్రులు కూడా గొప్ప కథలు వ్రాయగలరని నిరూపించిన శ్రీమతి హజరాగార్కి అభివందనములు.

బి. వి. వి. ప్రసాద్ (తణుకు)

కథలు

7.5.82 నాటి సంచికలో 'ఎదుటివారికి చెప్పేందుకే నీతులు' అన్నట్లుగా నందం రామారావుగారు 'కుక్క బుద్ధి' కథలో చక్కగా వివరించారు.

కడియాల చంద్రుడు (మహబూబ్‌నగర్)

* * *

నటి పూర్ణిమాజయరామ్ ముఖచిత్రముతో వెలువడిన పత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది. 'గుర్తింపు', 'కుక్క బుద్ధి' కథలు చాలా బాగున్నాయి.

ఎస్. సురేంద్ర (సూళ్లూరుపేట)

* * *

7.5.82 సంచికలో 'కుక్క బుద్ధి' కథ చాలాబాగుంది. రచయిత నందం రామారావుగార్కి కృతజ్ఞతలు. 'యోగం' కథ ఫర్వాలేదు.

కొణతాల వెంకటరావు (విశాఖపట్నం)

* * *

7.5.82 సంచికలో 'ఆప్యాయతకు ఆనకట్ట' కథ బాగుంది. రచయిత పాలగిరి వేణుగార్కి మా అభివందనలు.

వై. హేమసుందరరావు, హేమబిందు, ప్రియ (డోర్నకల్)

* * *

7.5.82 సంచికలో 'కుక్క బుద్ధి', 'ఆప్యాయతకు ఆనకట్ట' కథలు వెరైటీగా చాలా బాగున్నాయి. 'గుర్తింపు' కథ ఫర్వాలేదు.

సింహాద్రి కృష్ణప్రసాద్ (దివిసీమ)

* * *

7.5.82సంచికలో గుడిసేవ సుందరరామయ్యగారి కథ 'గుర్తింపు' చాలా బాగుంది.

గుండా సాంబశివరావు (నేలకొండపల్లి)

* * *

7.5.82 సంచికలో 'ఆప్యాయతకు ఆనకట్ట' కథ మమ్మల్ని ఆకట్టుకుంది. రచయిత పాలగిరి వేణుకి మా ధన్యవాదాలు.

రావువారి వెంకటేశ్వర్లు (పర్చూరు)

7.5.82వ తేదీలో వెలువడిన పత్రిక ముఖచిత్రం అంతగా ఆకర్షించలేకపోయింది. కారణం, తెలియని ముఖం కాబట్టి. కథలలో 'గుర్తింపు' 'కుక్క బుద్ధి' బాగున్నాయి.

పెన్మెత్స సూరిబాబు, పువ్వాడ శివ, పోడూరి రవి (హైదరాబాద్)

* * *

7.5.82 సంచికలో 'గుర్తింపు' కథలో ఇతరులను కించపరచేవాళ్లను, 'యోగంలేదు'కథలో డబ్బుండి దరిద్రం అనుభవించేవాళ్ళను,ఆప్యాయతకు ఆనకట్టకథలో రిక్తైన వాళ్ల బ్రతుకులను రచయితలు చాలా చక్కగా చిత్రించారు.

ఆకెళ్ల సుబ్బారావు (కందికుప్ప)

* * *

7.5.82 ఆంధ్ర సచిత్ర వారపత్రిక అత్యంత సుందరంగా ఉంది. 'గుర్తింపు', 'కుక్క బుద్ధి' కథలు మాకెంతో నచ్చాయి.

పాకనాటి జగదీశ్‌కుమార్, పాకనాటి లక్ష్మి, రాయపూర్ (మధ్య ప్రదేశ్)

* * *

పూర్ణిమా జయరామ్ ముఖ చిత్రం బహు పసందుగా ఉంది. కథలలో 'గుర్తింపు' కథ మాకెంతగానో నచ్చింది. కథలోని థీమ్ వెరైటీగా ఉంది. కానీ రాసిన విధానం ఇంకా బాగా రాసి ఉంటే అద్భుతంగా ఉండేది.

విజేంద్రనాద్ ప్రసాద్ (ఆదోని)

* * *

7.5.82 సంచికలో 'గుర్తింపు', ఆప్యాయతకు ఆనకట్ట ఈ రెండు కథలు మాకు నచ్చినవి.

బి. స్వర్ణలత (బోధన్)

* * *

7.5.1982 సంచికలో 'గుర్తింపు' కథ చాలా బాగున్నది. 'ఆప్యాయతకు ఆనకట్ట' కథ కూడా నచ్చింది.

ఎస్. పద్మజ, శైలజ, చెందు, కమల (కడప)

* * *

7.5.82 పత్రిక ముఖచిత్రం బాగుంది. 'యోగం లేదు' 'ఆప్యాయతకు ఆనకట్ట' రెండు కథలు మాకెంతో నచ్చాయి.

వాణి, వాసు, లక్ష్మి (నరసపూర్)

వ్యాసాలు

నటి పూర్ణిమా జయరామ్ ముఖపత్రం అత్యంత ఆకర్షణీయంగాఉంది. మానవహక్కులు— హిందూ సంఘము వ్యాసం ప్రబోధాత్మకంగా ఉంది.

వీరాకృష్ణ (పాలమూరు)

* * *

7.5.82 పత్రికలో విజయ రచించిన 'మానవ హక్కులు—హిందూ సంఘం' వ్యాసం ఎంతగానో ఆలోచింపజేసింది. హిందూ సంఘ పరిరక్షణకోసం అందరి కృషి, ఎంతో అవసరమై యున్నది. 'ధర్మపథం'లో ఉపవాస ప్రయోజనం ఎంతో ఉపయోగ ప్రదమైయున్నది.

పులపర్తి శ్రీరంగ (మొగల్తూరు)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938--1972]
శుక్రవారం : 4-6-'82
దుందుభినామ సం, జ్యేష్ఠ, శు. త్రయోదశి
సంపుటము 75 : సంచిక 39
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్ట్‌లో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి "సుమలత"
(ఫోటో : టి. జె. నవనీతన్)

కథలు :

అరాచకీయం ... 14
అనురాగదేవత నీవు ... 27
విధివిపరీతం ... 52
నీకు పెళ్లి-నాకు శిక్ష ? ... 58


సీరియల్ నవలలు :

ఏడడుగులు ... 6
మనను కథ ... 20
కాలం కరిచాక (ప్రారంభం)... 3(

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు—4, లోకంపోకడ — 5, వారఫలం — 12, ధర్మపథం — 18, డాక్టర్ సలహాలు — 26, బొమ్మల మహాభారతం—40, సినిమా—42, ఊహలఉయ్యాల [రంగులబొమ్మలకథ] 50, ఫిలాక్స్ గ్యాలరీ — 51, జోహారు—57, ప్రశ్నావళి — 63, హైదరాబాద్ నోట్‌బుక్—64, అనీ—షీ—లన్నీ—65.

లోకం పోకడ * డేరిమెన్



సీరియల్

హృదయగీతి

"వినీషి"

(గత సంచిక తరువాయి)

9

డాక్టరు మూర్తిగారు వెయ్యమన్న పన్ను చేసి ఆ కాగితాలు రిపోర్టులూ, ఎక్స్‌రేలూ తీసుకుని డాక్టరుగారిని మళ్ళీ చూసి అతను చెప్పిన మందులు వాడటం ప్రారంభించింది. భర్త ట్రీటుమెంటుకి ఒప్పుకున్నాక, మంచి రోజు చూసి మరీ మందు లిచ్చింది. ఆ తర్వాత తాను డ్యూటీలో చేరతానని మీనాక్షి మామితో ఇంగ్లీషులో చెప్పి ... రికి మణితమ్మా చేసి తల్లికి చెప్పేడు.

ఆగిన 'పిళయార్ కోరు...' అంటూ అరవంలో అన్నదాన్ని మణి ఇంగ్లీషులో చెప్పేడు, కపాలీశ్వరుడి గుడిలో విఘ్నేశ్వరుడికి కొబ్బరికాయ కొట్టి మరీ పనిలో చేరమని వాళ్ళ అమ్మ గారి పని. వారిలికి పెద్ద వాదనా ... అన్నారు కదా అని అలాగేనంది మాలిని ఇంగ్లీషులో చెప్పింది అప్పుడప్పుడు ఔట్ హౌస్‌లో అంకుల్ని చూసుకోమని మామీ వాళ్ళ తోట వాడితో చెప్పి జాగ్రత్తగా చూడమంటానని హామీ యిచ్చింది.

డ్యూటీలో జాయినయిన మాలినికి పని కొత్త కాకపోయినా భాష రాకపోయేసరికి కాస్త అలసట అనిపించింది. వచ్చిన పేషంట్లందరికీ ఇంగ్లీషు రాదు కదా! తనకో అరవం రాదు, మళయాళం అసలే తెలీదు. ముఖ్యంగా వస్తు పేషంట్లు వాళ్ళేను. డాక్టరు రుక్మిణి అంది అరవం నేర్చుకోవడం ఏమీ బ్రహ్మవిద్య కాదనీ, ఒక నెల్లాళ్ళు పోతే అదే వస్తుందనీ అనేసరికి ఎల్లాగయినా నేర్చుకోవాలనుకుంది డ్యూటీ అయి ఇంటికి వస్తూ కాస్త బెంగ బెంగగానే ఇంట్లోకి అడుగు పెట్టింది. కానీ కుక్కరుతో అవస్థ పడుతున్న భర్తని చూసి జాలి వేసింది, నవ్వూ వచ్చింది. గబగబా ముఖం కాళ్ళూ కడుక్కుని వెళ్ళి "మీరు బయటకెళ్ళిరండి. నేను చూసుకుంటాను" అంది.

"ఫర్వాలేదు. కాస్త చూపించు, కాలిన్య ముయితేనే కుక్కరన్నా వేస్తాను" అంటున్న భర్తని ప్రేమగా చూసింది దేముడితని కెన్ని మంచి గుణాలిచ్చి ఆరోగ్యం ఎందుకివ్వలేదో కదా! అనుకుంటూ బియ్యం కడగటం, కుక్కర్ పెట్టడం చూపిస్తూ చేసింది. పాలు కాచి కాఫీ కలిపింది. వంటయ్యాక ఇద్దరూ బీచ్ కేసి వచ్చారు ఫ్లాట్‌ఫారం మీద మేకులు, స్క్రూడ్రైవర్లు, కత్తెరలు, పిన్నులు, జేబురుమాళ్ళు బ్రష్షు సీసెస్ ఒకటేమిటి అవసరమైన ప్రతి సామానూ అమ్ముతున్నారు. ... కాలు పెట్టటానికి వీలు లేనంతగా సామానని పరిచేరు ఇద్దరూ కలిసి అవన్నీ చూస్తూ మెల్లగా అక్కడ అక్కడా ఆగి సినిమా పోస్టర్లని చూస్తూ శాంతి విహార్ దగ్గర నిలబడ్డారు. శాంతి విహార్‌లోకి వెళ్ళున్న ఒక స్కూటరు మీద ఉన్న ఒక జంట పిలిచి చూసి ఆగారు

జరిగిన కథ — తె: శోభనం రాత్రే భర్త రంగనాథ్ మూర్ఛ రోగగ్రస్తుడని గ్రహిస్తుంది డాక్టర్ మాలిని. తండ్రికి తెలియనివ్వక ట్రీట్‌మెంట్ కోసం అతనిని కలకత్తా తీసుకెళ్తుంది. రంగనాథ్‌కి వైవాహిక జీవితం పనికిరాదన్న డాక్టర్ ముఖర్జీ సలహాను తల్లిదండ్రులు త్రోసి పుచ్చారని ముఖర్జీ ద్వారానే తెలుస్తుంది రంగనాథ్, మాలినిలకు. స్నేహితురాలు వనజద్వారా డాక్టరు రుక్మిణికి అసిస్టెంటు కావాలని తెలుసుకొంటుంది మాలిని. మద్రాసులో ఉద్యోగం చేస్తూ భర్తకు మూర్తి వద్ద ట్రీట్‌మెంట్ ఇప్పిస్తూ ఉంటుంది మాలిని.

"హలో మాలినీ, ఇక్కడెక్కడున్నావు" అంటూ వస్తున్న వ్యక్తిని చూసి మాలిని కూడా నవ్వుతో "రాజీ నువ్విక్కడ ఎలాగు తెంపు?" అంది.

"ఇమా తనుఅన్నయ్య. ఐ ఐ టి లో పని దొరికింది మనకి వసం లేదుగా, అన్నయ్యకి వంట సాయంగా వచ్చేం"

"ఈయన మావారు. రాజీ స్కూల్లో నాకు చాలా జూనియర్. రోజూ నేనే స్కూలుకి తీసుకెళ్ళేదాన్ని" అంటూ పరిచయం చేసింది.

"డాక్టరు ప్రాక్టీసు పెట్టావా?"

"లేదు ఇక్కడ క్లినిక్‌లో అసిస్టెంటుగా చేరాను."

"ఓకే. నువ్వు మా యింటికి రా. అడ్రసు రాసి యిస్తాను 'నేనూ వస్తాలే క్లినిక్‌కి ఫోను చేసి మరీ వస్తాను. బై" అంటూ "అన్నయ్యా వెళ్దామా" అని స్కూటరెక్కింది. చీకటి పడేంత వరకు పూరికే తిరిగి ఇంటికి వచ్చేరు.

10

ప్రొద్దున్న హిందులో మావగారు జపాన్ నుంచి తిరిగి కలకత్తాకి వచ్చేసినట్లు కంపెనీ వాళ్ళిచ్చిన అడ్వర్టయిజుమెంటు చూసిన మాలిని వెంటనే అతనికి ఉత్తరం వ్రాసింది.

అతను అన్నీ అర్థం చేసుకుంటారన్న నమ్మకం మాలినికుంది. ఎనిమిది గంటలకల్లా క్లినిక్కి వెళ్ళింది. డాక్టరు రుక్మిణి 'రాను' అన్నందువల్ల ఆ రోజు పేషెంట్ల నందర్నీ తానే చూసుకోవాల్సి వచ్చింది నర్సు పుష్పకి డ్యూటీ. డెలివరీ కేసులేమీ లేవు. దాంతో పని త్వరగానే ముగిసింది. నర్సు పుష్ప సాయంతో తమిళం మాటాడడం నేర్చుకోవడం ప్రారంభించింది. 'వేణుం, యూరు' మొదలైన మాటలకి అర్థం తెలుసుకుంది. ముప్ఫయి రోజుల్లో తమిళం అన్న పుస్తకం కొనుక్కుందామన్న నర్సు పుష్పతో కొనమని చెప్పింది డ్యూటీ అయి యింటికి వచ్చేసరికి లలిత ఫోను చేస్తోంది.

"డాక్టర్ డ్యూటీలో జాయినయ్యా రేమిటి. నాకు తీరిక లేక రాలేదు డాక్టర్. మీ ఆయనెలా వున్నారు?" అంటూ ప్రశ్నించింది.

"ఫర్వాలేదు లలితా. మునుపటి కంటె మెరుగు."

"డాక్టరుగారు ఏమన్నారు?"

"డయగ్నాసిస్ ఏమయితే నీకెందుకు? వ్రాసిన మందులు వేళ తప్పకుండా ఇయ్యి. నువ్వు డాక్టరువని మర్చిపోయి నా సలహా ప్రకారం అన్నీ చెయ్యి మీవార్ని బాగు చెయ్యడం నా డ్యూటీ" అన్నారు. నాకు మందుల్ని బటి ఫలానా అని తెలవదేంటి! అయినా రెగ్యులర్గా మందులివ్వడం, తరచి తరచి రోగం గురించి కనుక్కోవడం మానేసాను. ఆయనకి పాపం ఏమీ తోచడంలేదు."

"నేనొక ఐడియా ఇవ్వనా! మామీకి కారు లేక పోయినా షెడ్డు వుంది. అందులో పుస్తకాలు పెట్టి లెండింగ్ లైబ్రరీ ప్రారంభిస్తే, వారికి వ్యాపకమూ వుంటుంది, ఆట్టే శ్రమయినూ వుండదు. లాభాలు రాక పోవచ్చునుగానీ నష్టం వుండదు."

"మంచి ఐడియాయేనే. కానీ కొన్ని రోజు లవాలి ఇవన్నీ జరగాలంటే."

"సరే డాక్టర్. ఏమైనా కావాలంటే ఫోను చెయ్యండి. మా ఆఫీసు ఫోను నెంబ రిస్తాను. వస్తా" అంటూ ఫోను నెంబరు రాసిన కాయితం మాలిని చేతికిచ్చింది.

ఇప్పుడు పుస్తకాలు కొనాలంటే డబ్బు కావాలి అత్తగారింటికి రాయడం మాలినిక ఇష్టంలేదు తండ్రి ఇచ్చినడబ్బులో పుస్తకాలు కొనడానికి వాడితే నెల రోజులూ గడవడం కష్టం. డాక్టరు రుక్మిణిని అడగడం మంచిది కాదేమోను. ఇలా సరిపరి విధాల ఆలోచించి ఆఖరికి ప్రస్తుతానికి తాను చేసే దేమీ లేదన్న నిర్ణయానికి వచ్చింది. కొన్ని రోజులు పోయాక చూసుకోవచ్చులే అని వంట ముగించింది. అలా బయటికి వెళ్ళిన రంగనాథ్ మరునాటికి కావల్సిన కూరలతో వచ్చేడు. ఇద్దరూ కలిసి టాక్సీలో బీచ్కి వెళ్ళి, వచ్చారు. చల్లగాలి ఇద్దర్నీ సేద తీర్చింది.

భోజనాలప్పుడు చెప్పింది ప్రస్తుతానికి ఒక లెండింగు లైబ్రరీ ప్రారంభిస్తే డాక్టరు మూర్తిగారు ఒప్పుకున్నాక వేరే సరైన వ్యాపారంగానీ ఆఫీసునగానీ చెయ్యొచ్చునని.

"ఓకే రేపే షాపులకి వెళ్ళి పుస్తకాలు కొందాం" అన్నాడు రంగనాథ్.

"మరి డబ్బు" అంటూ నసిగింది.

"పిచ్చిదానా. డబ్బుకేం లోటు. నాపేరన బ్యాంకులో నాన్నగారు చాలా డబ్బే వేసారు. నా ఉద్యోగంలో వచ్చిన డబ్బుని నేనేనాడు ఇంటికివ్వలేదు. అంతా నా దగ్గరే వుంది. ఏదో మీ నాన్నగారు సరదాపడి యిస్తుంటే వద్దనడమెందుకని ఊరుకున్నాను. నా చెక్కు బుక్కులు ఇక్కడే వున్నాయి. ఇంతకీ లైబ్రరీ ఎక్కడ పెడదాం?"

"మామీగారింటికి ఆ పక్కన ఉన్న షెడ్డుని అద్దెకడుగుదాం. ఇస్తే సరే, లేకపోతే వేరేచోట చూసుకుందాం. మీకు శ్రమయినూ అట్టే వుండదు. ఖాళీగానూ ఉండరు" అన్న మాలిని మాటలకి అడ్డు వస్తూ,

"డాక్టరుగారి మాటలకేనాడైనా అబ్జెక్షన్స్ రెయిజ్ చేసానేంటి? బుద్ధిగా మందులు మింగడమే పని కదా! బ్రేక్ఫాస్టు,



ఏడడుగులు

మందులు లంచ్ మందులు డిన్నరు మందులు...'

"ప్లీజ్ విసుక్కోకండి ఒక్క పూట కూడా మిస్ అవకుండా వేసుకోవాలన్నారు డాక్టరు మూర్తిగారు నా తండ్రి కదా! విసుక్కోకుండా వేసుకోండి ప్లీజ్" అంటూ బతిమలాడుతూన్న మాలిని చూస్తూ తలాడించాడు రంగనాథ్

వింత ఓర్పున్న మనిషికి ఆరోగ్యం సరిగ్గా లేకపోతే బాధేను మందులని చూస్తేనే విసుగు కాని ఏం చేయటం తప్పదుమరి! అనుకుంటూ మందులు వేసుకుంటాడు రెండు రోజుల తర్వాత హఠాత్తుగా దిగిన మావగార్ని చూసి భయంతో వెనక్కి వెళ్ళింది మాలిని.

రాజేశ్వర్ మాత్రం ప్రశాంతంగా నవ్వుతూ "బాబూ ఎలాగున్నావు? ఏవమ్మా కాస్త కాఫీ ఇయ్యి" అంటూ లోపలికి వచ్చేరు. వెనకాలే సూటుకేసుని తీసుకొచ్చి మామిగారి తోటవాడు లోపల పెట్టేడు

ఇలాంటి ఇంట్లో తన గారాబవు కొడుకుని ఉంచానని ఏమంటారో నని మాలినికి భయం, బెరుకుతో ముచ్చెమటలూ పోస్తూంటే గబగబా కాఫీ కలిపి తీసుకువచ్చి ఇచ్చింది. ఇంటి వంతని పరకాయించి చూస్తూ పరీక్ష చేస్తున్న మావగార్ని చూస్తూంటే మాలినికి కాళ్ళలో వణుకు ప్రారంభం అయింది.

"ఏవమ్మా మాలినీ నేను ఊరు నుంచి వచ్చేంతవరకు ఆగలేక పోయారా?" అన్న మావగారి ప్రశ్నతో మాలినికి తను చేసిన తప్పు బాగా అర్థమయింది. కాస్త ఓపికపట్టి అతను వచ్చేకనే అతని సాయంతో ఇక్కడకి వచ్చి ఉండొచ్చును. ఏవిటో 'ఆత్రగానికి బుద్ధి మట్టు' అన్నటుగా తన బుద్ధి ఆలోచనా సరళి అన్నీ మందగించి హడావుడిగా నిర్ణయం చేసేసుకుంది.

"సారీ. నాది పొరపాటు. నేను తప్పే చేసాను" అని తప్పు ఒప్పుకుంది.

"అయితే ట్రీటుమెంటు ప్రారంభించారా?"

"ఆ, నెలకి పైనే అయింది"

"ఎలాగుంది?"

రంగనాథ్ తండ్రినిచూస్తూ—

"సారీ డాక్టర్! డాక్టరుగార్నే అడగండి" అంటూ మాలినికేసే చూసేడు.

మాలిని నవ్వుతూ అంది.

"మునుపటిలా ఫ్రీక్వెంటుగా రావటంలేదు. సీనియర్సూ రావటం లేదు. చాలా లాంగ్ డ్రాన్ ట్రీట్మెంటు కదా! మెల్లగా చూడాలి"

"ఓ కే చూటానికి వచ్చేను చూసేను మరి మిమ్మల్ని సరిగ్గా సెటిల్ చేసి వెళ్లాలి. దానికి ఒప్పుకుంటావా? లేక అభిమానం అడ్డొస్తుందా?"

"అబ్బే అసలే చేసిన తప్పుకి నేను చాలా బాధ పడుతున్నాను. మీతో చెప్పకుండా అనుమతి లేకుండా ఏం ఇలా వచ్చేసేం. మీరేం చెప్పినా సరేను కానీ ఈయనకి ప్రస్తుతం ఖాళీగా ఉండకుండా వుండటానికి లెండింగు లైబ్రరీ పెడదామని నా ఉద్దేశం. దానికి మీరు ఒప్పుకుంటారా అని..."

"అనుమానాలేం పెట్టుకోకమ్మా! ఏం కావాలన్నా అడుగు. మంచి ఊహేను. మిగతా వ్యాపారాలయితే మెంటల్ స్ట్రెయిన్స్ వుంటాయి. వీడు డబ్బు సంపాదించాలన్న అగత్యం లేదు. ఏదో వ్యాపకం. అన్నీ సరిగ్గా ఉంటే అప్పుడే బుక్ షాప్ తెరవచ్చును." అని అనుమతి ఇచ్చేరు

బయటికి వెళ్ళివచ్చిన తండ్రీ కొడుకులకి వడ్డిస్తూంటే "నీకు మెడికల్ చదువులో వంట కూడా నేర్పేరా" అంటూన్న మావగార్నిచూస్తూ "ఉషా! మా అత్తయ్యే నేను స్కూలు కెళుతుండంగానే వంట నేర్పింది. వీలయినప్పుడల్లా చేయటంతో అలవాటయింది" అంది.

వారం రోజు లక్కడే వుండి వాళ్ళ ద్దరికీ అనుకూలంగా వుండేట్లు మరో మంచి యింటిని, ఫర్నిచర్నీ కుదిర్చాడు. ఇంట్లోనే ఒక హాలునీ, ఒక గదినీ లెండింగు లైబ్రరీకి కేటాయించారు. తండ్రీ కొడుకూ కల్సి పుస్తకాలు కొన్నారు. అన్నీ ఇంగ్లీషువే కొన్నారు. అతనికి తెలిసినవాళ్ళ ద్వారా వంటకి మణి అని తెలుగు వచ్చిన పాలఘాట్ మనిషిని కుదిర్చారు. కుదిర్చిన రోజునే 'అవియల్' చేయమని పురమాయించి దాన్ని మెచ్చుకుంటూ తిన్నారు.

"ఇంక కలకత్తా వెళ్ళిపోవాతానమ్మా. ఈ యింటిని అమ్మేతారని విన్నాను. ఆ మాటగాని నీ చెవిన పడితే తప్పకుండా నాకు వ్రాయి. కాని సేడ వేసేం అంటే మేమూ లావణ్య పెళ్ళయ్యాక ఇక్కడికే వస్తాం. ఓ. కే."

అలాగేనంది మాలిని.

"వస్తానమ్మా, అప్పుడప్పుడు ఆఫీసు పనిమీద ఈ వూరికి డ్యూటీ వేసుకుంటాను. నే వచ్చినప్పుడల్లా నువ్వే వండాలి సుమా" అంటూన్న మావగార్ని చూసి తన దురదృష్టంలోనూ కొన్ని అదృష్టాలన్నా

ఏడడుగులు

యని దేవుడికి మనసారా కృతజ్ఞతలు తెల్పుకుంది.

12

రెండేళ్ళయేసరికి డాక్టరు మూర్తిగారి ధర్మమా అని రంగనాథ్ పూర్తిగా కోలుకున్నాడు. డాక్టరు మాలినికి మంచి పేరు వచ్చింది. డాక్టరు రుక్మిణి క్లినిక్‌ని మాలినిపై వదిలి అమెరికాకి కూడా వెళ్ళి వచ్చింది. ఈ మధ్య కాలంలో మావగారు అత్తగారూ కూడా వచ్చి మాలిని సంసారంని మెచ్చుకున్నారు. లావణ్యకి పెళ్ళి సంబంధాలు చూస్తున్నాం అని చెప్పేరు. మాలినికి భాష బాగా రావటంతో పేషంట్లందరితోటే, మీనాక్షీ మామీతోటి అరవంలో చక్కగా కబుర్లు ప్రారంభించింది. మీనాక్షి మామీకి మెటర్నిటీ క్లినిక్ అవసరం లేకపోయినా చిన్న తలనొప్పయినాసరే మాలినికే చూపించుకోవడం అలవాటయింది. లలితకే ఏ సంబంధాలూ కుదరడం లేదు. నక్షత్రం మూల అవడాన అని ఆవిడ వాపోయేది. వాళ్ళలో నక్షత్రం మూల అయితే ఆడపిల్లకి పెళ్ళి అవడం మరీ కష్టంట. "మొగాడిది మూలా నక్షత్రం అయితే రాజ్యాలు ఏలుతాడు. ఆడదానిది మూలా నక్షత్రం అయితే అంతా సర్వనాశనం" అన్న సామెతకూడా ఉందట. 'రాకెట్ల యుగంలోకూడా జన్మ నక్షత్రాలనీ జాతకాలనీ విడిచిపెట్టలేం కదా! అనుకుంది మాలిని. మొట్టమొదటిసారిగా ఇద్దరూ కల్సి శుభం థియేటర్‌లో ఆడుతున్న సినిమాకి వెళ్ళేరు. సినిమా జరుగుతున్నంతసేపు అందులోని ఏ సంఘటనైనా రంగనాథ్ మీద తన ప్రభావం చూపుతుందేమోనన్నజంకు వున్నా మాలిని ధైర్యం చేసింది. కానీ రంగనాథ్ పూర్తిగా సినిమాని చూసేడు. దేముడికి దణ్ణం పెట్టుకుంటూ టాక్సీ ఎక్కింది మాలిని. ఏదో రోజులు యిలా వెళ్ళితే చాలనుకుంది.

తండ్రి ఉత్తరంలో తమ నిద్దర్నీ వీలైతే సంక్రాంతికి రమ్మని మరీ మరీ వ్రాసారు. డిసెంబరులో జరిగే సంగీతోత్సవములో బాలమురళీ కచ్చేరీ, చిట్టిబాబు వీణ, మొదలైనవాటికి ఇద్దరూ వెళ్ళి ఆనందించారు.

"సినిమాలకంటె నాకివే బాగున్నాయి మాలినీ సత్యజిత్‌రే సినిమాలు చాలా స్లో. అన్పించినా నాకవే బాగుంటాయి నాకు ఈ సినిమాలు బాగుండవు" అన్నాడు రంగనాథ్. కలకత్తాలో పుట్టి పెరిగిన తెలుగువాళ్ళు అవే మాటలివే అనుకుంది.

ఇద్దరూ కల్సి సంక్రాంతికి తండ్రి దగ్గర కెళ్దామనుకున్నారు తండ్రికి ఉత్తరం వ్రాసే ముందర మావగార్కి వ్రాసేసరికి, ఆయన మార్చి నెలలో లావణ్యకి పెళ్ళి కుదిరింది కనుక పెళ్ళికి సెలవు సంక్రాంతికీ సెలవంటే ఇయ్యరేమోనని సంశయాన్ని వెలిబుచ్చారు. దాంతో రుక్మిణిని అడిగింది.

"మాలినీ. నేనీ క్లినిక్‌ని పెద్ద నర్సింగ్ హోముగా చేసి డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో పెట్టలేదు మొత్తం ఉన్న గదులే ఆరు. అందువల్ల మనకి ఇద్దరు డాక్టర్లుండి తీరాలన్న బెంగలేదు. నేను అమెరికా వెళ్ళినపుడు నువ్వు ఒక్కర్తివే చూసుకోలేదేంటి? అలాగే ఇప్పుడూను. మా వారి అత్తయ్య కూతురు ఇక్కడ కీల్పాకులో హౌస్ సర్జన్‌గా వుంది. నా కవసరం అయితే తనని రమ్మంటాను. జనవరి పన్నెండునుంచి మార్చి పన్నెండో తారీఖు దాకా రెండు నెలలు సెలవు తీసుకో. దేముని దయవల్ల వారు కులాసాగా ఉన్నారు. సింహాచలం దేముడ్నీ కలకత్తా కాళినీ కూడా చూసి నీ కృతజ్ఞతల్ని తెల్పుకో. మనవాళ్ళందర్నీ చూసినట్టూ ఉంటుంది" అంటూన్న రుక్మిణికి చాలా థాంక్సు చెప్పింది.

(ఇంకా ఉంది)

స్పందన

వీణలో నిక్షిప్తమై
ఉంటుంది నాదం
కానీ-
మీటితేనే అది వెలువడుతుంది.
హృదయంలో నిగూఢమై
ఉంటుంది భావం
కానీ-
స్పందిస్తేనే అది బయట పడుతుంది

- దొడ్డంకి వెంకట్రావ్

వారఫలం

4-6-1982 శుక్రవారం మొదలు 10-6-1982 గురువారం వరకు

★ మేషం : దినదినాభివృద్ధి చెందుటకు అవకాశం గలవారం. మీకు ధనలబ్దికిగాని, మిత్రబృందంతో కలయికకుగాని, బంధుసమాగామానికిగాని ఎలాంటి ఇబ్బంది కలుగని వారం. చేతికి అందతగిన ధనం అంది తీరుతుంది. స్త్రీలకు: ఉద్యోగాభివృద్ధి, అవివాహితులకు సంబంధ నిశ్చయానికి అవకాశంగలవారం.

★ వృషభం: గత కొన్ని వారాలకన్నా, అన్ని రంగాలలో సదవకాశాలు లభించే మార్గముంటుంది. కళా సాహిత్య రంగానుభవంగల వారికి ధనాదాయమున్నది. సదవకాశాలు లభించగలవు. వ్యాపారంలో లోపం లేక జరగడం, వ్యవహార చింతన ముగియుటం చెప్పదగిన వారం. స్త్రీలకు: సుఖశాంతులకు, ధనాదాయానికి అవకాశంగల వారం.

★ మిథునం : అధికారుల ఆదరణ, అప్రయత్న ధనలబ్ది, రచనా రీత్య రూపాన ధనాదాయం సంభవించడం, విలువగల వస్తువులు సేకరించడం, ఈ వారం లక్షణం. అప్పులు వసూలు చేసికొనుటకు కొందరు ప్రయత్నిస్తారు. స్త్రీలకు: ఉద్యోగాభివృద్ధి, కొందరకు యత్న కార్యసిద్ధికి అవకాశం ఉంటుంది.

★ కర్కాటకం : చీకు చింతా లేకుండాలనీ, ఎలాగైనా హాయిగా వారం గడపాలనీ మీరు యత్నిస్తారు, కాని ఏదో అశాంతి కలిగించేవార్త వింటారు. చేతికందవలసిన ధనం సమయానికి అందకపోవడం గమనించనున్నారు. స్త్రీలకు: అధికారం పెరగడం, నూతన విషయాలుతెలిసికొనుటకు అవకాశంగలవారం.

★ సింహం: వ్యాపారంలో లోపంలేకుండాసాగిపోవటం, ధనాదాయానికి లోటు లేకపోవడం, నూతన విషయాలు తెలిసికొనే అవకాశం కల్గటం, ఉన్నతాల మూలాన శుభ కార్య ప్రస్తావనలకు అవకాశం కల్గటం వారలక్షణం. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులందు ప్రగతి, కళా రంగంలో ప్రతిష్టనందడం వార లక్షణం.

★ కన్య: అనేక విధాల ఇబ్బందులకు గురి కావడం, చిక్కులనుండి విముక్తి కాకపోవడం, చేతిలో ఉన్న నాల్గు రూకలు పోగొట్టుకోవడం, బంధు విరోధం కొని తెచ్చికోవడం వారలక్షణం. కొందరు సభా కార్యక్రమంలో పాల్గొననున్నారు. స్త్రీలకు: నాల్గువిధాలా లాభదాయకం. వస్తువులు పోగొట్టుకొన్నవి దొరికే మార్గం కనిపించడం జరుగుతుంది.

★ తుల: ఆదాయం కొరకు ఎదురు చూడటమే కాని చేతికందే మార్గం లేదు. అప్పులు రావలసినవి ఉంటే వసూలు కావడానికిబదులు, ఇవ్వవలసినవారి తొందర ఎక్కువవుతుంది. ఎలాగో నిత్య వ్యవహారాలకు లోటు లేకుండా జరిగిపోయే వారమే. స్త్రీలకు: నూతనోద్యోగాల ప్రయత్నాలు కొందరకు ఫలిస్తాయి

★ వృశ్చికం: ఆశకుపోయి ఉసతే పోగొట్టుకోరాదు. నిదానం ప్రధానం. పోయిన వస్తువుల భోగట్టా తెలియగలవారం. దూర బంధువులు ఇంటికి రానున్నారు. త్వరపడి వ్యాపారస్తులు క్రొత్త ప్రయత్నాలు వ్యాపారంలో చేయకండి. స్త్రీలకు: ఉద్యోగంలో ప్రగతి, రాజకీయ ప్రయత్నాలు కొనసాగుతాయికూడ.

★ ధనస్సు : రాజకీయ రంగంలో ప్రవేశంగల వారికి ఈ వారం అనుకూలం. ప్రయత్నాలు సుగమంగా సాగిపోతాయి. నూతన వ్యవహారాలలో విజయ సూచనగల వారం. ధనలబ్దికి ఎలాగో అవకాశంగలదని గ్రహించాలి. స్త్రీలకు: విద్యా రంగంలో సదవకాశాలు లభిస్తాయి.

★ మకరం : ఎలాగో అవసరాలు తీరిపోతాయి. అందుకు తగిన వసతి ఎలాగో ఏర్పడే అవకాశం కూడా లేకపోలేదు. బంధు సమాగమానికి, శుభ కార్య విశేషాలువర్ధించుటకు అవకాశం గల వారం. స్త్రీలకు: సుఖ సంతోషాలకు, కొందరకు దూర ప్రయాణాలకు అవకాశంగల వారం.

★ కుంభం: కుటుంబ ఆనందానికి, రాజకీయ రంగంలో అవకాశాలకు, కళా సాహిత్య రంగాలలో సదవకాశాలు లభించే మార్గమున్నది. మీతో విరోధించిన వారు దాపుకు రానున్నారు. స్త్రీలకు: విద్యా, వ్యవహార, వ్యాపార రంగంలో, కొందరకు రాజకీయ రంగంలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు: ఆదాయం, అన్ని రంగాలలో సదవకాశాలుంటాయి.

★ మీనం: ఉత్సాహజనకమైన వారం. ఏవో ఆలోచనలతో సతమతమవుతారు. నాల్గు విధాల ఆదాయార్హత సంపాదించగలరు. మాటకు విలువ పెరిగి యథాప్రకారంగా రాదగిన ఆదాయలోపం లేదు. స్త్రీలకు: రాజకీయరంగానుభవంగల వారికి, ఉన్నత విద్యాభ్యాసానికి, విదేశీ ప్రయాణాలకు కొందరకు అవకాశం గల వారమే, గ్రహించాలి.


—విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యవంతమైన గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన అప్పైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate DENTAL CREAM
Colgate
STOPS BAD BRE
పరిపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ట్రిగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి
1 పళ్ళ ఎనామెల్‌కి రక్షణ
2
3 చిగుళ్ళకు రక్షణ
DC.G.74 TL

అరాచకీయం

రామసూరి



అనగా అనగా అందాల తోట.

ఆ తోటలో చెట్లు నియోజక వర్గాలు కోలాహలంగా ఉన్నై. రంగు రంగుల పక్షుల వివాదాలతో దిక్కులు ప్రతిధ్వనిస్తున్నై.

గూటి గూటికీ వెళ్ళి మరీ ఓట్లు అడుగుతున్నై పక్షులు.

తుమ్మెదలు తేనెలు తాగేసి రొద పెడుతున్నై గ్రామఫోను రికార్డుల్లా! వన మయూరాలు పురివిప్పి మరీ రికార్డింగు డాన్సులు చేస్తున్నై.

తోటంతా సందడిగా ఉంది.


చిగుళ్ళు తొడిగిన మావి రెమ్మలు ఆశ్చర్యంగా గాలికి ఊగుతున్నై. ఊహ తెలియని మల్లెతీగెలు ఆనందంగా తలలూపుతున్నై.

కాకి, చిలక ఎన్నికల్లో నిలబడ్డై.

తోట ఆనందంగా రాజకీయం 'పాట' పాడుతోంది—

కాకులూ, చిలకలూ 'సెపరేట్'గా సుప్రసిద్ధ కళాకారిణి కోకిల గారి దగ్గరికి వెళ్ళి తమ తమ పార్టీల తరపున పాటలు పాడి ప్రచారం చెయ్యాలని మనవి చేసినై.

కళా హృదయం కలిగిన కోకిల అలాంటివి


ఫ్రెంచ్ సుగంధం—
మీ ప్రియుడి
ప్రియమైనది.
లావెండర్ డ్యూ
లగ్జరీ సబ్బు మరియు టాల్క్
అసలైన ఫ్రెంచ్ లవెండర్ యొక్క తన్మయం
పొందేలా చేసే సుగంధం.
ప్రపంచంలోని ఒక అత్యుత్తమమైన సుగంధం—ఫ్రెంచ్ లవెండర్.
ఇప్పుడు శుద్ధము చేయబడి, మేళవించబడినది,
అమోఘమైన లగ్జరీ సబ్బు మరియు టాల్కమ్
పౌడర్‌లో—లవెండర్ డ్యూ.
ఆస్వాదించండి యీ సువాసన, తన్మయం
పొందండి ఫ్రెంచ్ సుగంధంలో.

అ రా చ కీ యం

తన కిష్టం లేదంది. దయచేసి రాజకీయాం లోకి లాగద్దని బతిమలాడింది.

కాకుల రొదలో

చిలకల కిలకిలలో

కొంసేపు,

మూగవోయింది కోకిల. ఇరుపక్షాల వారూ బెదిరించారు.

మనలో మనకి పార్టీలు వద్దన్న కోకిల ఆలోచన కాకి గోలలో కలిసిపోయింది.

చిలక ముక్కు ఎర్రగా చూపింది.

కాకి ముక్కు కర్కశంగా చూసింది.

చివరకి, కాకి చిరునవ్వు నవ్వి కోకిలని దగ్గరికి పిలిచింది.

మన రంగు ఒకటే అంది.

మన కులం ఒకటే అంది.

పైగా మీ కోకిలలని పొదిగి ఎగిరేలా చేసి ప్రసిద్ధ కళాకారిణులుగా తీర్చి దిద్దింది మా 'కాకులే' అని బెదిరించి తీయగా నవ్వింది.

* * *

'కోకిల' కాకుల పక్షాన పాటలు పాడుతోంది. పాడిపాడి అలిసి పోయింది.

'కుహూ కుహూ' రాగాలాపనతో ఆమనికి స్వాగత గీతం పాడే కోయిల—

చిలమావి తోటల తన పాటల వెన్నెల తేటలతో హాయిని పంచిన తీయని గాయని కోయిల —

విదలోయలని ఊయలలూపిన వసంత కోయిల—

తన గొంతులో మార్పు గమనించింది.

మతి తప్పిన కాకుల రొదలో

శ్రుతి తప్పిన కోకిల ఎదలో

బాధ ధ్వనించింది.

ఆ బాధలో గట్టిగా అరుద్దామనుకుంది.

గొంతు 'కాకి గొంతు'లా మారింది.

కళాంకితమైన కోయిల రాజకీయ కళంకితమై 'కావ్'...'కావ్'... 'కావ్' మని రొదిస్తోంది—

స్వార్థ రాజకీయాల ఎడారిలో కోయిల.

అంకితం

["సీతక్క" కి

దేవుడు వరమిచ్చినా-

— బులుసు వేంకటరమణయ్య

గుడిలోని దేవుడు అనుగ్రహించి వరం యిచ్చినా, గుడిలోని పూజారి అడ్డుపడితే ఆ వరం ఎంత భక్తుడి కయినా లభ్యం కాదని సామెత ఉన్నది. లోక పద్ధతి కూడా ఇలాగే ఉంటుంది. పై అధికారులు దీనుల కష్టాలను గ్రహించి వారికి తగిన సౌకర్యాలు కలుగజేయాలని నిశ్చయించినా, క్రింది ఉద్యోగుల అనుగ్రహం ఉంటేనేగాని కాగితం కదలదు, ఇది అందరూ ఎరిగిన విషయమే!

ప్రతి యుగంలోనూ ప్రజాక్షేమాన్ని కోరిన మహాపురుషులు — స్వార్థం అణుమాత్రమూ లేనివారు ఉంటారు. వారు సంస్థలు స్థాపించి, తన్మూలంగా ప్రజాహిత కార్యాలను జరుపుతూనే ఉన్నారు. వీరి ప్రబోధంవల్ల ప్రభావితులైన ఉదార హృదయులు ఆ సంస్థలకు అయాచితంగానే పెక్కు విధాల సహాయం చేస్తూ ఉంటారు. శ్రీరామకృష్ణమఠాలు, ఆచార్యస్వాములపీఠాలు, ఉదారులు స్థాపించిన సంస్థలు వేర్వేరు సమాజాలు గొప్ప గొప్ప ఆశయాలతో స్థాపించబడినవే! వాటిని స్థాపించిన వారు వాటి యాజమాన్యం వహించి, అవి సక్రమంగా నడిచే ఏర్పాటు చేస్తూనే ఉన్నారు. అయినా, వారు సర్వదా ఆయా సంస్థలను అంటి పెట్టుకొని ఉండలేరు. ప్రజాహిత కార్యాల కోసం యితర స్థలాలకు వెళ్ళవలసి కూడా ఉంటుంది. అట్టి సంస్థల నిర్వహణలో వారికి ఇతరుల సహాయ సహకారాలు అవసరం కూడా. కాని, సహాయుల హృదయాలు, సంస్థల ఉద్యోగుల మనస్సులు ఉదారంగా ఉంటాయని యెవ్వరూ చెప్పలేరు. ఇతరుల యెడల వారి ప్రవర్తన కూడా వింతగానే ఉండటం జరుగుతున్నది. యజమానులకు సామాన్యులపై ఉండే అభిమానం వీరికి ఉండడం అరుదు. చాలచోట్ల నిర్లక్ష్యభావమే కానవస్తుంది. ఇట్టి వారివల్ల సంస్థల గౌరవం కొరవడుతుంది. దీనిని యజమానులు గుర్తించి, అక్కడ పనిచేసే వారిని సరియైన పద్ధతిలో ఉంచి, వారిలో ప్రజాభిమానాంకురాలను నాటాలి. అలా జరగని పక్షంలో సంస్థాపకుల ఆశయాలు పూర్తిగా నెరవేరడం కష్టం. సంస్థ వలని ప్రయోజనం కుంటుపడుతుంది. సంస్థకు చెడ్డపేరు రావడానికి దారి ఏర్పడుతుంది.


ప్రకృతి కానుక ప్రతి ఒక్కరికి.
కోమల,యవ్వన ఛాయ
సర్వాంగాలకి
పోర్చుగీస్‌లో వేప పేరు మార్గోసా. వివిధ
రూపాల్లో వేప దేహానికి, చర్మానికి చేసే విశేషమైన
మేలుకు తిరుగులేదు. అందుకనే తరతరాలుగా
వేప అన్నా అంత ఆదరణ.
మార్గో సబ్బు ఒక్కటిలోనే అధిక భాగం వేపనూనె
వుంది. శుద్ధమైన, సహజసిద్ధమైన మార్గో సబ్బు
శరీరాన్ని పరిశుభ్రంగా నుంచి అంగాలన్నిటి
చర్మాన్ని సంరక్షిస్తుంది.
ప్రకృతికి తరలండి. మార్గోతో స్నానం
చెయ్యండి. మీరు ప్రతిసారి స్నానం
చేసేక మీ శరీరమంతా పరిశుభ్రంగా,
తాజాగా, మెరుస్తూ వుంటుంది.
శరీరమంతా పరిశుభ్రం
తల్లిలా చేసే సంరక్షణ

సీరియల్

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

శరత్‌బాబు పాపను మోకాళ్ళమీద బోర్లావడుకో బెట్టుకొని, రెండు చేతుల్తో పొట్ట నొక్కుతూ కన్పించాడు. పాప నోట్లోనుంచీ, ముక్కుల్లో నుంచీ నీళ్లు కారుతున్నాయి. అతని బట్టలు పూర్తిగా తడిచిపోయివున్నాయి.

నర్సమ్మ వెర్రిదానిలా అరుస్తూ బిడ్డ ముందు వాలిపోయింది.

"ఉండు! కాస్త ఆగు! నీ బిడ్డకేం ప్రమాదం లేదు. పొట్టలో ఉన్న నీళ్లన్నీ బయటికి రావాలి" ఒక చేత్తో నర్సమ్మను నెడుతూ, రెండో చేత్తో పాప పొట్టమీద నొక్కుతూ అన్నాడు శరత్‌బాబు. నిట్టూర్చాడు. మరో ఐదు నిముషాల్లో సుజాత కళ్ళు తెరిచింది.

"గుడ్!" అనుకుంటూ శరత్‌బాబు సుజాతను ఎత్తుకొని నిలబడ్డాడు.

నర్సమ్మ శరత్‌బాబు కాళ్ళమీద పడిపోయింది.

"అదేమిటి? ఛే! ఛే!" కాళ్ళు వెనక్కు తీసుకున్నాడు.

"మీరు దేవుడు బాబూ! నా బిడ్డను రక్షించారు."

నర్సమ్మ శరత్ కాళ్లను మళ్లీ చుట్టేసింది.

అరుణోదయం అవుతోంది.

లేత కిరణాలు చెట్ల రెమ్మల్లోనుంచీ, కొమ్మల్లో నుంచీ సందు చేసుకొని, వెలుగు బాణాల్లా నేలను తాకుతున్నాయి.

సుజాత కదిలింది.

పొడవాటి ఆమె నీడ పాపను ఎత్తుకొని ఉన్న శరత్‌బాబు వైపుకు కదిలింది.

శరత్‌బాబు పాపను తల్లికి అందించాడు.

నర్సమ్మ పిల్లను అందుకుంది.

తనివితీరా ముద్దులు పెట్టుకొంది.

"పాపను ఖంగారు పెట్టకు. ఇలాతే!" శరత్‌బాబు సుజాతను తల్లి దగ్గర నుంచి తీసుకున్నాడు. పాపను భుజాన వేసుకొని ఇంట్లోకి నడిచాడు. నర్సమ్మ అతని వెనకే నడిచింది. సుజాత యాంత్రికంగా వాళ్లను అనుసరించింది.

గదిలో తన పక్కమీద పాపను పడుకోబెట్టాడు. బ్రీఫ్‌కేస్ తెరిచి ప్రిస్క్రిప్షన్ ప్యాడ్ తీశాడు. గబగబా రాసి, కాగితం నర్సమ్మ చేతిలో పెట్టాడు. హేంగర్‌కు తగిలించివున్న కోటు జేబులోనుంచి పదిరూపాయల నోటుతీసి నర్సమ్మకు ఇచ్చాడు.

"అప్పుడే మందుల షాపులు తెరవరేమో? కాని ఆసుపత్రి దగ్గిర ఉండే షాపులైతే తెల్లవార్లూ తెరిచే ఉంటాయి. అక్కడ చూడు. లేకపోతే, ఏ షాపు అయినాసరే తెరిచేదాకా ఉండి ఈ మందులు తీసుకురా. రెండు ఇంజక్షన్ బుడ్లూ, పన్నెండు గోలీలూ ఇస్తారు. వెళ్ళి తీసుకురా. నీ బిడ్డకేం భయంలేదు. నేను చూస్తుంటాను."

"అట్లాగే అయ్యగారూ!" చీటీ, డబ్బూ తీసుకొని, నర్సమ్మ బిడ్డను ఓసారి చూసుకొని గదిలో నుంచి బయటికి వెళ్ళిపోయింది.

"ఏమిటలా చూస్తూ నిలబడిపోయారు? పాలు వచ్చాయేమో చూడండి. వస్తే వేడిచేసి తీసుకురండి. పాపకు తాగిద్దాం" పాప పక్కగా మంచంమీద కూర్చుంటూ సుజాతతో అన్నాడు శరత్‌బాబు.

సుజాత కీ ఇచ్చిన మరబొమ్మలా గదిలోనుంచి బయటికి వెళ్ళింది.

ఇరవై నిముషాల తర్వాత సుజాత ఓ కప్పు టీ, ఒక గ్లాసు పాలూ తెచ్చింది.

శరత్‌బాబు ఆమె చేతిలోనుంచి ముందుగా పాలగ్లాసు అందుకోబోయాడు.

"పాపకు పాలు నేను పడ్తాను. మీరు టీ తీసుకోండి."

"పాలు కొద్ది కొద్దిగా ఇవ్వండి." అంటూ శరత్ టీ కప్పు అందుకున్నాడు.

శరత్ టీ తాగి కప్పు పక్కన పెడుతూ "మీరు కాఫీ తాగారా?" అని అడిగాడు.

"లేదు." అన్నట్టు తల ఊపింది. అప్పటికి చిన్న సుజాత చేత అరగ్లాసు పాలు తాగించింది పెద్ద సుజాత.

"ఇలా ఇవ్వండి. నేను తాగిస్తాను." శరత్ సుజాత చేతిలోనుంచి గ్లాసు అందుకోబోయాడు.

"పర్వాలేదు." మాట్లాడటం మర్చిపోయిన మనిషికి అకస్మాత్తుగా మాటలు వచ్చినట్టుంది. సుజాత మాట్లాడింది.

"సుజాత బావిలో ఎట్లా పడిందీ?" ఎక్కడో దేన్నో, కనబడనిదాన్ని వెదుకుతున్నట్టు, తనను తానే ప్రశ్నించుకొన్నది సుజాత.

శరత్‌బాబు విననట్టే మౌనంగా ఉండి పోయాడు.

"మిమ్మల్నే!"

ఉలిక్కిపడి చూశాడు.

"మళ్ళీ బయటికి తీశారెందుకూ?"

శరత్‌బాబు వీపుమీద కొరడాదెబ్బ తగిలినట్టు అయింది. అదిరిపడ్డాడు. తను కూర్చున్న మంచం ముక్కలై రాలిపోతున్నట్టు అయింది. మంచంమీద పెట్టిన కప్పు అతని చెయ్యి తగిలి కిందపడింది. భళ్ళున పగిలింది. అతడు తేరుకోవడానికి కొద్ది నిముషాలు పట్టింది.

"మీ ప్రశ్నలోనే సమాధానం కూడా ఉంది. పాపను చంపదల్చుకుంటే మళ్లీ ఎందుకు బతికిస్తానూ?"

"అయితే ఈ పాప బావిలో ఎలా పడింది మరి? ఈ ఇంట్లో ఉన్నది మన ముగ్గురమే. ఒకటి మీరు. రెండు నర్సమ్మ. మూడు నేను."

సుజాతకు పాలు తాగించి గ్లాసు పక్కన పెట్టింది.

మళ్ళీ అన్నది – "మీరు కాదు – తల్లి నర్సమ్మ కాదు. ఇకపోతే మిగిలింది నే...నే... నేను." సుజాత ముఖం వివర్ణమైంది.

"ఆగండి. ఈ పాపే తనంతట తను పడి ఉండొచ్చుగా? చీకట్లో నడుస్తూ వెళ్లి కాలు జారి పడి ఉండొచ్చుగా?" శరత్‌బాబు ఆమెను మధ్యలోనే ఆపి అన్నాడు.

"ఇంత చిన్నపాపకు పైన వేసిన బోల్టు ఎలా అందుతుందీ?"

"అసలు తలుపు బోల్టు వేసి ఉండకపోతేనో?"

ఏమిటీ? తలుపు బోల్టు వెయ్యలేదా? లేదా? తనకు వేసినట్టు గుర్తులేదు. తను వేయ

జరిగిన కథ – 14 : శరత్‌బాబుపై సుజాత పెంచుకొన్న అనుమానాలు వఠి భ్రమలు మాత్రమేనని రేడియోలో వచ్చిన వార్తల ద్వారా తేలిపోతుంది. అయినా ఆమె అనుమానం మాత్రం అలాగే మిగిలిపోతుంది. శరత్‌బాబుకి 'మతి స్థిమితంలేదు' అని శివప్రసాద్ ద్వారా తెలుసుకొన్న సుజాత అతనిపై తన సానుభూతిని వ్యక్తం చేస్తుంది. సుజాత గత స్మృతుల్లోకి జారుకొంటుంది. సుజాతను చూడటానికి శివప్రసాద్ వస్తాడు. శరత్‌బాబు పెళ్లయిన కొద్దికాలానికే పిచ్చివాడయ్యాడని శివప్రసాద్ చెప్పగా, సుజాత దానిక్కారణం అతని భార్యేనని వూహించుకొంటుంది. శరత్ భార్య సునంద తనలాగే ఉంటుందనీ, ఈత నేర్చుకొంటూ నీళ్ళల్లోపడి మరణించిందనీ భర్తద్వారా విన్న సుజాత శరత్తే ఆమెని చంపి వుంటాడని అనుకొంటుంది. సుజాత ఏవేవో పీడ కలలు కంటుంది. శివప్రసాద్ ఢిల్లీ వెళ్లటానికి టికెట్ బుక్ చేసుకొంటాడు. సుజాత శరత్‌ని ఇంకా అనుమానిస్తూనే వుంటుంది. సుజాతకు పసుపు కొమ్మూ, పసుపుతాడుతో తన పెళ్లైన వైనం గుర్తొస్తుంది. క్యారియర్ మీల్స్ తెచ్చిన శరత్‌ను చూసి విస్తుపోతుంది. ఆ రాత్రి తనకు కావలా పెట్టుకున్న పనిచేసే నర్సమ్మ కూతురు కనపడదు.

లేదు. జ్ఞాపకమొస్తోంది. నర్సమ్మను వేయమన్నది. అది వేసే ఉంటుంది.

నర్సమ్మ మందులు తీసుకొని లోపలకు వచ్చింది.

"నర్సమ్మా రాత్రి వంటగది దొడ్డివైపు తలుపు వేశావా ?"

క్షణం ఆలోచించి "నేను వెయ్యలేదమ్మా,



రోజూ మీరే వేసుకుంటారుగా ?"

"నువ్వొస్తావని తలుపు బోల్టు వేయకుండా ఉంచాను. నువ్వు లోపలకు వచ్చాక వెయ్యలేదా ?"

"లేదమ్మగారూ !"

"నిన్నే వెయ్యమని చెప్పానుగా ?"

"చెప్పారా ? ఏమో !"

"చెప్పలేదా ?"

సుజాత ముఖం ఒక పెద్ద ప్రశ్నార్థకంగా ఉండిపోయింది.

ఈలోపల శరత్‌బాబు బ్రీఫ్‌కేస్ నుంచి సిరంజీ, సూదీ తీసి సుజాతకిస్తూ "స్టెరిలైజ్‌చేసి తీసుకొస్తారా ?" అన్నాడు.

సుజాత సిరంజీ, సూదీ తీసుకొని వంట గదిలోకి వెళ్ళింది. ఆమె వెనకే నర్సమ్మ కూడా వెళ్ళింది.

"నర్సమ్మా ! పొయ్యిమీద గిన్నెలో సగంవరకు నీళ్ళు పోసిపెట్టు. ఇవి అందులో వేసి ఆవిర్లు వచ్చేదాకా ఉంచాలి" నర్సమ్మకు పని పురమాయించి సుజాత శరత్ గదిలోకి వచ్చింది.

"ఒక్క విషయం ... "

"అడగండి – ఆగారేం ?"

"అదే ! మీరు డాక్టరా ?"

టేబుల్‌మీదున్న ప్రిస్క్రిప్షన్ ప్యాడ్ తీసుకొని చూస్తూ అడిగింది.

"అదేమిటీ అలా అడుగుతున్నారూ ? ప్రసాదు చెప్పలేదా ?"

"న్యూక్లియర్ సైన్సులో డాక్టరేట్ పొందారని చెప్పారు."

"ఏమిటీ ? వాడలా చెప్పాడా ?"

సుజాత శరత్ ముఖంలోకి పరిశీలనగా చూసింది.

అతను దేన్ని గురించో చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు అన్పించింది.

"అవును ! అలాగే చెప్పారు" నొక్కి నొక్కి అన్నది సుజాత.

శరత్ తనలో తనే నవ్వుకుంటూ సుజాతకేసి చూశాడు.

"ఆయనకు అలా అబద్ధం చెప్పాల్సిన అవసరం ఏమొచ్చింది ? అసలు మీరేం డాక్టరు ? అదే – అసలు దేనికి డాక్టరు ?"

"మీ చేతిలోనే పెట్టుకొని నన్నడగడం దేనికీ ? చదవండి."

సుజాత చేతిలో ఉన్న లెటర్‌ప్యాడ్‌ను చూస్తూ "డాక్టర్ వి. శరత్‌బాబు, ఎం. డి., సైకోథెరపిస్టు, ఆనంద నిలయం క్లినిక్., అడయార్, మద్రాసు." పైకే చదివేసింది.

ఆమెకు కాసేపు ఊపిరి ఆడలేదు. బుర్ర పని చెయ్యలేదు. నెత్తిన పిడుగుల వర్షం కురిసినట్టు అయింది.

"సైకో థెరపిస్ట్ !" అంటే పిచ్చికి డాక్టరా? అదే ! పిచ్చివాళ్ళకు డాక్టరా ?

"మానసిక రుగ్మతలకు చికిత్స –"

"అంటే పిచ్చేగా ?" అతన్ని మాట పూర్తి చేయనివ్వలేదు సుజాత.

"అనేకాదు – రకరకాల మానసిక వ్యాధులు."

"అంటే రకరకాల పిచ్చులు – అంతేగా ?"

"అలా అనికాదు. ఎన్నో రకాల మానసిక వ్యాధులు ఉంటాయి. వాటిల్లో మళ్ళీ ఎన్నో దశలు ఉంటాయి. వీటిలో కొన్ని మానసిక వ్యాధులు ముదిరితే, మీరు అనుకొనే పిచ్చికిందకు మార్తాయి."

"అదిసరే ! మరి మీరు ఈ డాక్టర్ అయితే న్యూ క్లియర్ సైన్స్ డాక్టర్ అని ఎందుకు చెప్పారూ ?"


దేశమంతటా నాగరీక యువతులు కోరి
ధరించేది ఐటెక్స్ తిలకం నారీమణుల వృష్ఠ
విధానాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం
చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో
దొరుకుచున్నవి. శాస్త్రీయ విధానంలో
తయారుచేయుబడు ఐటెక్స్ తిలకం
చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
DELUXE KUMKUM
EYETEX
SHAKE WELL
EYETEX

శరత్‌బాబు మౌనంగా చూశాడు.

"పైగా న్యూక్లియర్‌కాంప్లెక్సు కాన్ఫరెన్సులో పాల్గొనడానికి వచ్చారనికూడా చెప్పారే ?"

"అలా అని నేను !"...

"ఆయన చెప్పాడని మీకు తెలుసు ! మీరే అలా చెప్పమని ఉంటారు. లేకపోతే నాతో అబద్ధం చెప్పే అవసరం ఆయనకేముంటుంది ?" రోషంగా, కసిగా అన్నది.

"ఆ అవసరం నాకు మాత్రం ఏముంది ?"

"అదే నేనూ అడిగేది !"

నర్సమ్మ పొగలు కక్కుతున్న గిన్నె పట్టుకొని రావడం చూసి శరత్ లేచి నిలబడ్డాడు.

శరత్‌బాబు సిరంజి తీసి, సూది గుచ్చి పక్కన పెట్టి ఇన్‌జక్షన్ వయల్ మూతి చిట్లగొట్టాడు.

"ఇలా వచ్చి పాపను పట్టుకోండి." సుజాతతో అన్నాడు.

పాపకు ఇన్‌జక్షన్ ఇచ్చి నర్సమ్మతో అన్నాడు—

"పాపను ఇంటికి తీసుకెళ్ళొచ్చు. రేపు ఉదయం ఇంకో ఇన్‌జక్షన్ ఇవ్వాలి. ఈ గోలీలు రోజుకు మూడు వెయ్యాలి. తెలిసిందా ?"

"అట్టాగే బాబుగారూ ! నా బిడ్డను దేవుడల్లే వచ్చి కాపాడారు." అంటూ మళ్ళీ కాళ్ళమీద పడబోతున్న నర్సమ్మను రెక్క పట్టుకొని పైకెత్తాడు శరత్‌బాబు.

నర్సమ్మ మందుబిళ్ళలు బొడ్లో దోపుకొని, పిల్లను భుజాన వేసుకొని ఇంటికి వెళ్ళడానికి సిద్ధం అయింది.

"నర్సమ్మా ! నీ పెద్దకూతుర్ని పంపు. అంట్లు అయినా తోమి వెళ్తుంది."

"అట్టాగేనమ్మా !"

నర్సమ్మ వెళ్ళగానే శరత్ గదిలోనుంచి బయటికి వచ్చాడు. డైనింగు హాల్లో ఉన్న వాష్ బేసిన్‌లో చేతులు కడుక్కొన్నాడు.

టవల్ అందిస్తూ "నర్సమ్మ కూతురు దానంతటదే పోయి బావిలో పడిందంటే నేను నమ్మను." అన్నది సుజాత.

"మీ రూహించేది కరెక్టేనేమో ! నాకూ అలాగే అనిపిస్తున్నాది."

"అయితే ఈ పని ఎవరు చేశారు ? మీరొచ్చిన దగ్గర్నుంచీ ఈ కొంపలో అన్నీ ఘాతుకాలే జరిగిపోతున్నాయి. అన్నీ పిచ్చివాడి చేష్టలే."

"అంటే మీ ఉద్దేశ్యం ?" శరత్ టవల్ సింక్‌రాడ్‌మీద వేస్తూ అడిగాడు.

"ఆయనగారు మీ గురించి అంతా చెప్పారు."

"నా గురించా ?" ఆశ్చర్యంగా అన్నాడు శరత్.

"అవును ! మీ గురించే !"

"ఏమని ?"

"అమ్మగారూ ! ఓ అమ్మగారూ !" అంటూ నర్సమ్మ కూతురు లోపలకు వచ్చింది.

"వచ్చావా ? రా !" నర్సమ్మ పెద్దకూతుర్ని తీసుకొని సుజాత వంటింట్లోకి వెళ్ళింది.

పనిపిల్లకు చెయ్యాల్సి పని చెప్పి, బాత్‌రూంలోకి వెళ్ళింది.

హాల్లో గడియారం ఏడుగంటలు కొట్టింది.

బుర్రంతా వేడెక్కినట్టుంది.

తల తిరిగిపోతున్నట్టుగా ఉంది.

వళ్ళంతా విరగ్గొట్టినట్టుంది.

తను ఎప్పుడో లేచింది నర్సమ్మ ఏడుపు విని. అతడి ఒళ్ళో నీళ్ళు కక్కుతూ పసిబిడ్డ కన్పించింది. ఎలాగో బతికించాడు. లేకపోతే ఏమయ్యేది ?

చన్నీళ్ళ షవర్ విప్పి కింద కూర్చుంది. తీరిగ్గా ఆలోచించసాగింది. శరత్‌బాబు వచ్చినప్పటినుంచీ జరిగిన సంఘటనల్ని ఒక్కటొక్కటే మననం చేసుకోసాగింది. అతను ఇంటికి వస్తూనే అనుమానం రేకెత్తించాడు. ఆయనకు ఈయన ఎయిర్‌పోర్టులో కన్పించాడు. ఆయన ప్రయాణం మానుకొని ఇంటికి తీసుకొచ్చాడు. ఆ సాయంకాలం — ఆ రాత్రీ — వాళ్ల సంభాషణా — ప్రవర్తనా — చిత్రంగానే ఉంది.

ఆ రాత్రే పిల్లి చావడం, లేబరేటరీలో అగ్ని ప్రమాదం, ఆ తెల్లవారుఝామునే వాళ్ళు స్విమ్మింగ్‌కు పోవడం - రెండోరోజు రాత్రి తను పెళ్లి ఫొటో బావిలోవేసి మళ్లీ తెచ్చి గోడకు తగిలించడం — ఆ తెల్లవారే ఇతగాడి మతి చెలించిందని ఆయన చెప్పడం — మూడో రాత్రి ఇతను తన గొంతు పిసకడానికి ప్రయత్నించడం — నాలుగో రోజు ఆయన ఢిల్లీ ప్రయాణం పెట్టుకోవడం — రాత్రి నర్సమ్మ కూతురు బావిలో పడటం — తెల్లవారేసరికి ఇతగాడు డాక్టరై ఇంజక్షన్ ఇవ్వడం— అంతా ఒక మాయలా ఉంది.

కలలా జరిగిపోయింది.

ఆయనగారు చెప్పింది నిజమే !

అక్షరాలా నిజం !

ఈ శరత్‌బాబు నిజంగానే పిచ్చివాడు.


అందులో సందేహంలేదు.


పిల్లిని నీళ్లలో వేసి చంపాడు.

ఫొటో బావిలో వేసి తను చూసేసరికి, ఏమీ ఎరగనట్టు బావిలో నుంచి తీసి గోడకు తగిలించాడు. రాత్రి ఆ పాపను బావిలో పడేసి ఉంటాడు. నర్సమ్మ పక్కలో ఉన్న పిల్లను ఎత్తుకొని వంటగదిలో నుంచి పెరటి గుమ్మం ద్వారా తోటలోకి వెళ్ళుంటాడు. తనే బోల్టు తీశాడన్నమాట. ఇప్పుడు అర్థం అవుతోంది. తలుపు బోల్టు అసలు వెయ్యలేదనట్టు సజెస్టు చేశాడు. తనను బోల్తా కొట్టించాడు. తెలివితేటలు అమోఘంగా ఉన్నాయి.

నర్సమ్మ పక్కలో పిల్ల కన్పించకపోవడం వల్ల లేచి ఉంటుంది.

బిడ్డకోసం తోటలో వెదుకుతున్న నర్సమ్మను అతను చూసి ఉంటాడు. నర్సమ్మ తనను చూసిందేమోనని భయంతో బావిలోదిగి పిల్లను తీసి ఉంటాడు. డాక్టర్‌లా నటించి మందులు రాసి ఇన్‌జక్షన్ ఇచ్చాడు. డాక్టర్ కాకపోతే ఇన్‌జక్షన్ ఎలా





ఇవ్వగలిగాడూ ? ఆ ! అదేమంత ఘనకార్యంలే ! డయాబిటిస్ పేషెంట్లు తమకు తామే ఇంజక్షన్ ఇచ్చుకుంటారు.

ఇంతకూ ఏమింజక్షన్ ఇచ్చాడో ? పిచ్చాడు ఏమిచ్చాడో ఏమిటో ?

నర్సమ్మ పెద్దకూతురికి చెప్పి పంపితే మంచిది. వేరే డాక్టర్‌కు చూపించమని చెప్పాలి. ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌మీద డాక్టర్ వి. శరత్‌బాబు, ఎం. డి., సైకియాట్రిస్టు అని వేయించుకున్నాడు. అదీ అతని పిచ్చిలోని ఒక భాగమే ! అన్నీ పిచ్చివాడి చేష్టలే.

అతను పిచ్చివాడని అతనికి తెలియకూడదట ! ఆయనగారు చెప్పారు. చిత్రంగా ఉంది.

చెప్తారు ! చెప్తారు ! ఎందుకు చెప్పరూ ?

ఆయనగారికేం పోయిందీ ?

అనుభవిస్తున్నది తనేగా ?

నర్సమ్మకు ఎంతో అన్యాయం జరిగి ఉండేది.

అభం శుభం తెలియని పసిదానికి నూరేళ్ళు నిండిపోయేవి. ఇక ఇతడ్ని ఉపేక్షించి ఊరుకుంటే లాభంలేదు. ఈ పిచ్చివాడు అంత తేలిగ్గా వదిలి పోతాడా ? తను ఇంటికి తాళం వేసి సునీత ఇంటికి వెళ్ళిపోవాలి. వెళ్ళేముందు, అతన్ని దులిపేసి మరీ వెళ్ళాలి.

''నువ్వు పిచ్చివాడివి.

పెళ్ళాన్ని చంపినవాడివి.

పిల్లిని చంపినవాడివి.

పిల్లను చంపడానికి ప్రయత్నించినవాడివి.

పో ! వెళ్ళిపో !''

'ధన్' 'ధన్' బయటనుంచి బాత్‌రూం తలుపు బాదుతున్నారు ఎవరో.

సుజాత ఉలిక్కిపడింది.

గాభరాగా లేచింది,

ఎవరా తలుపు కొట్టేది ?

ఇంకెవరు ? ఆ పిచ్చివాడే !

టవల్ అందుకుంది.

అడుగుతీసి వేసింది.

కిందకు చూసింది.

మోకాలి దగ్గరవరకూ బాత్‌రూంలో నీళ్ళు !

మ న సు క థ

మోరీ బ్లాక్ అయింది.

నీళ్ళు పోవడంలేదు.

పైనుంచి షవర్ నీళ్ళు చిమ్ముతున్నది.

''సుజాతగారూ ! సుజాతగారూ !'' తలుపు బాదుతూ పిలుస్తున్నాడు.

అది అతని గొంతే !

ఆ పిచ్చివాడి గొంతు ! శరత్‌బాబు గొంతు !

టవల్ చుట్టుకొని తలుపు తెరిచింది సుజాత.

ఒక్క అంగలో బాత్‌రూంలోకి దూకి షవర్ కట్టేశాడు శరత్‌బాబు.

''ఏమిటండీ ఇది ? మోరీకి ఏమైనా అడ్డం పడిందేమో చూశారా ?'' మోరీమీదున్న జాలీని పరీక్షగా చూస్తూ అన్నాడు శరత్‌బాబు.

జాగ్రత్త

శరీరంలో చేరిన
విష బీజాలకు × శక్తి బీజాలకు
జరిగే యుద్ధకాండలో —
శక్తి బీజాలు గెలిస్తే —
దేహం ఆరోగ్యపూర్ణమౌతుంది
రాముడు గెలిచినట్టు !

అలా కాక —
విష బీజాల విజయం
దేహానికి అనారోగ్యదాయకం
రావణాసురుడు గెలిచినట్టు !
ఒక విషబీజం పది తలలై —
శరీరాన్ని రోగపూర్ణం చేస్తుంది.
అప్పుడు యముడు రాజ్యమేలుతాడు.
దేహమైనా —
దేశమైనా —
అంతే ! దేశవాసులారా ! !
తస్మాత్, జాగ్రతో జాగ్రత ! ! !

— కాశీపాతం లింగన్న

సుజాత అడుగులు పట్టి పట్టి వేస్తూ బాత్‌రూంలోనుంచి బయటికి వచ్చింది.

బెడ్‌రూంలో రెండంగుళాల లోతు నీళ్ళున్నాయి. బెడ్‌రూంలో నుంచి డైనింగ్ హాల్లోకీ, అక్కడ్నుంచి డ్రాయింగ్ రూంలోకీ ప్రవహిస్తున్నాయి.

డ్రాయింగ్ రూంకీ, డైనింగు హాలుకూ మధ్య శిలలా నిలబడిపోయింది సుజాత.

ఈలోపల బాత్‌రూంలో నీళ్ళుపోయే ఏర్పాటు చేసి వచ్చాడు శరత్‌బాబు.

''అలా నిలబడ్డారేం ? మీరు బట్టలు కట్టుకు రండి. ఆ తర్వాత ఈ నీళ్ళు పోయే మార్గం చూద్దాం.''

ఆమె తృళ్ళిపడింది. సిగ్గుపడిపోయింది. అంత వరకూ తను టవల్ చుట్టుకొని నిల్చున్నాననే ధ్యాస కూడా ఆమెకు లేదు. తుర్రున తన గదిలోకి పరుగు తీసింది.

పనిపిల్లా, సుజాతా చీపుళ్ళతో నీళ్ళు బయటికి చిమ్ముతున్నారు. శరత్‌బాబు గోడలకున్న చిన్న తూముల్లోకి పుల్లలు గుచ్చి శుభ్రం చేస్తున్నాడు. అర్ధగంటలో నీళ్ళన్నీ బయటికి పోయినై.

కింద కూర్చుని పొడిబట్టతో గచ్చు తుడుస్తూ, సోఫావరకూ వచ్చి సుజాత ఆగిపోయింది.

''ఇదెక్కడ్నుంచి వచ్చిందీ ?'' లేచి నిలబడింది. సోఫాలో ఉన్న సూట్‌కేసుకేసి ఆశ్చర్యంగా చూసింది.

అది ఢిల్లీకి వెళ్తూ శివప్రసాదు తీసుకెళ్ళిన సూట్‌కేసు.

''ఏమిటండీ పిల్చారా ?'' శరత్ ఆమె దగ్గరకు వచ్చాడు.

''ఈ పెట్టె ఇక్కడికెలా వచ్చిందీ ? ఆయన ఢిల్లీ వెళ్ళలేదా ?''

''ఢిల్లీయా ?'' శరత్‌బాబు తెరిచిన నోరు తెరిచినట్టే క్షణకాలం ఉండిపోయింది.

''అవును ! మీరే చెప్పారుగా ?''


శరత్‌బాబు తడబడ్డాడు.

''ఈరోజు సాయంత్రం వెళ్తానని చెప్పాడు. మీకు — నిన్ననే వెళ్తున్నట్టు చెప్పాడా ?''

''మీకేమని చెప్పాడూ ?'' సుజాత ఆదుర్దాగా అడిగింది.



మీ మనసులోని మధురస్మృతుల మౌనగీతాలు వినిపిస్తై
రాజ్‌కమల్
కాటన్ ప్రింటెడ్ చీరలు



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

టి. వి. డి. — నంద్యాలంపేట

ఉదయం పళ్ళు తోమేటప్పుడు రక్తము వస్తున్నది. దీనికి ఏమి చెయ్యాలి? పంటిమీద గార పోవాలంటే ఏమి చెయ్యాలి?

★ విటమిన్ "సి" లోపం వల్ల ఇలా జరిగే అవకాశం ఉన్నది. ప్రతిరోజూ 'విటమిన్ 'సి' మాత్రలు (500 మి.గ్రా.) రోజుకి ఒకటి వంతున వరుసగా 2 నెలలు వాడండి. ఆహారంతోబాటుగా ఎక్కువగా బత్తాయి, నారింజ, మొదలయిన పండ్లు తీసుకోవటం, ఆహారంలో నిమ్మ, ఉసిరికాయలతో చేసిన ఊరగాయలు వేసుకోవటం మంచిది.

పంటిమీది గార పోవాలంటే దంతవైద్యుల వద్ద క్లీన్ చేయించుకొన్న తర్వాత ప్రతిరోజూ దంతధావన శ్రద్ధగా చేయవలసి ఉంటుంది.

కె. ఎ. — కొత్తూరు

నా వయస్సు 45 సంవత్సరములు. నాకు కడుపులో మంటగా వుంటుంది. భోజనం గూడా సరిగ్గా జీర్ణం కావట్లేదు. మంట వచ్చిన 2,3 గంటల తరువాత తగ్గుతుంది. మంట వచ్చినప్పుడు భరించలేక తలగడ కడుపుకి ఆనించి పడుకోవలసి వస్తుంది. ఎన్ని మందులు వాడినా నయం అయినట్లు కన్పించటంలేదు. ఇందుకు మీ సలహా కోరుతున్నాను?

★ పై లక్షణాలు పెప్టిక్ అల్సర్‌ని సూచిస్తున్నాయి. బేరియం మీల్ ఎక్స్‌రే వల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది.

ఆహారం క్రమబద్ధంగా తీసుకోవటం, యాంటాసిడ్ మాత్రలు వైద్యుల సలహా ప్రకారం వాడటం అవసరం.

ఇలా కొన్నాళ్ళు వాడితే రోగ లక్షణాలు తగ్గే అవకాశం ఉన్నది. సిగరెట్లు కాల్చటం, మధుపాన సేవనం మానాలి. ఊరగాయలు, పులుపు పదార్థాలు వాడకూడదు.

వీటన్నిటివల్లా నయం కానప్పుడు శస్త్రచికిత్స చేయించుకోవలసి ఉంటుంది.

ఎమ్. సి. యస్. ఆర్. — అనంతపురం

మా అబ్బాయికి ఇప్పుడు రెండవ సంవత్సరము జరుగుచున్నది. బాబుకి 9వ నెలలో పోలియో డ్రాప్సు, ట్రిపుల్ ఏంటిజెన్ ఇంజక్షన్ ఇప్పించినాము. 10వ నెలలో రెండవ డోసు వేయించాము. మూడవ మారు పిల్లవానికి ఆరోగ్యము సరిలేనందువల్ల ఇప్పటివరకూ వేయించలేదు. ఇప్పుడు మూడవ డోసు మటుకూ వేయిస్తే చాలునా మరలా మూడు డోసులు వేయించాలా?

★ మరలా మూడుమార్లు వరుసగావేయించండి.

ప్రస్తుతం పోలియో డ్రాప్స్ అయిదుసార్లు వేయటం మంచిదని వైద్యుల అభిప్రాయం.

కె. ఆర్. ఎల్. — వైజాగ్

భార్యాభర్తలలో భర్తకంటె భార్య 2, 3 సంవత్సరములు పెద్దదిగావుంటేవాళ్ళకుపిల్లలుపుట్టే అవకాశం వుంటుందా? భర్తకంటె భార్యపెద్దదిగా వుండటము దాంపత్య జీవితానికి మంచిదా? కాదా?

★ భార్య వయస్సు, భర్త వయస్సుకన్నా ఎక్కువయినా పిల్లలు కలిగే అవకాశం తప్పకుండా ఉంటుంది. దాంపత్య జీవితం అనేది ఇరువురి మానసిక ప్రవృత్తినిబట్టి ఉంటుంది. మంచీ చెడూ అనే ప్రశక్తి వైద్యరీత్యా ఏమీ లేదనే చెప్పవలసి ఉంటుంది.

ఆర్. కె. ఆర్. — సూర్యాపేట

నాకు అప్పుడప్పుడూ ఎక్కువగా సైకిలు తొక్కేటప్పుడు మూత్రపిండాలు నెప్పిగా వుంటుంది. మళ్ళీ రెండు, మూడు రోజులు అలాగే వుంటుంది.

★ సైకిలు తొక్కే సమయంలో వృషణాలు (మూత్రపిండాలు కావు. మూత్రపిండాలు కడుపు భాగంలో ఉంటాయి.) రాపిడి చెంది వాచిపోయే అవకాశం ఉన్నది. కొందరికి ఈ రక్తనాళాలు చిట్లి వృషణాలు వాయటం కూడా జరుగుతుంది.

ఈ లక్షణం ఉన్నవారు బాగా బిగుతుగా ఉన్న అండర్‌వేర్‌లు వాడటం (వృషణాలను పైకి ఎత్తి పట్టుకొనే విధంగా ఉండేటట్లు) మంచిది. దీనివల్ల లాభం లేకపోతే సైకిల్ తొక్కటం మానవలసి ఉంటుంది.

ఆర్. కె. ఆర్. - తెనాలి

నా వయస్సు 30 సంవత్సరములు. 2,3 నెలల నుండి అంగముపైన, గజ్జలలోనూ ఎక్కువగా దురదగా వున్నది. ఎన్నో లోషనులు వాడినాను. ప్రయోజనము కన్పించలేదు?

★ మీరు వి. డి. స్పెషలిస్టులకి చూపించి చికిత్స పొందటం అవసరం.

రోగ నిర్ధారణ చేయించకుండా మీ అంతట మీరే లోషన్లు పైపూతగా వాడవందువల్ల ఫలితం ఏమీ ఉండదు.

"ఢిల్లీకి టికెట్ ఇవ్వాళ సాయంత్రం ఫ్లైట్‌కు కన్ఫరమ్ అయిందనీ, నిన్న సాయంత్రం ఎవరో ఫ్రెండుతో డిన్నర్‌కు వెళ్తున్నానని బాగా పొద్దుపోయాక వస్తాననీ చెప్పాడు. బంజారా హోటల్లో పార్టీ అట. సాయంకాలం ఆరింటికి అక్కడే ఫ్రెండ్స్ అందరం కలుస్తాం అని చెప్పాడు."

"మరి నిన్న సాయంకాలమే బట్టలు ఈ పెట్టెలో పెట్టుకొని బయలుదేరాడు?" కలలో మాట్లాడుతున్నట్టు అన్నది సుజాత.

"మీరు సరిగా చూశారా?"

"సరిగ్గానే విన్నాను. సరిగానే చూశాను" అరిచినట్టే అన్నది.

అతను తల పంకించాడు. అదోలా నవ్వాడు. తనలో తనే నవ్వుకున్నాడు. అతడి ధోరణి చూస్తున్న సుజాతకు కంపరమెత్తిపోయింది.

"ఏమిటలా తలాడిస్తారూ? సరిగా చెప్పండి."

"నేను సరిగ్గానే చెబుతున్నాను. మీరే సరిగ్గా వినడంలేదు. ఈ పెట్టె —" ఒక్క క్షణం ఆగి

మ న సు క థ

"తెల్లవారు ఝామునుంచి ఇక్కడే ఉన్నట్టు గుర్తు! నేను, నర్సమ్మ గోలగా అరవడం; ఏడవడం విని హాల్లోకి వచ్చి లైటు వేశాను. అప్పుడే చూసినట్టు గుర్తు."

"అంటే?" విస్మయంగా చూసింది.

"బహుశా రాత్రి ఎప్పుడో వచ్చి ఉంటాడు ప్రసాదు" సాలోచనగా అన్నాడు శరత్‌బాబు.

"తలుపెవరు తీశారంటారూ?"

"నర్సమ్మ తీసిందేమో?"

"తీస్తే చెప్పదా? ఇంత గొడవ జరిగాక నర్సమ్మ నాతో చెప్పకుండా ఎలా ఉంటుంది? ముందు ఆయన్నే లేపి ఉండేదిగా?"

"మీ లాజిక్ బాగానే ఉంది. యస్—యస్!" అంటూ చిటిక వేశాడు శరత్‌బాబు.

"ఏంటా ఎస్సెస్సూ?" చిరాగ్గా అన్నదామె.

"వంట గదిలోనుంచి వచ్చి ఉంటాడు. బోల్టు వెయ్యడం మీరు మర్చిపోయారుగా? యస్! సరిగ్గా అలాగే వచ్చి ఉండాలి. వచ్చీ..." ఆమె ముఖంమీదే అతని దృష్టి నిలబడిపోయింది.

"ఆఁ వచ్చి?..." ఆమె చూపులు అతని కళ్ళల్లో సూదుల్లా గుచ్చుకుంటున్నాయి.

"నర్సమ్మ బిడ్డ సుజాతని..."

"యూ మేడ్ ఫెలో! స్టూపిట్!" ఉద్రేకంతో అరిచింది.

ఆమెకు నరాలు తెగిపోతున్నట్టు అన్పించింది.

అణువణువూ దహించుకుపోతున్నట్టు అయింది.

కాళ్ళకింద భూమి పైకి లేస్తున్నట్టూ, ఇంటి కప్పు కిందికి దిగుతున్నట్టూ అన్పించసాగింది. కళ్ళ ముందు శరత్‌బాబు మసక మసగ్గా కన్పిస్తున్నాడు.

చీకటి — ఆ చీకట్లో మిణుకు మిణుకు వెలుగులూ — ఊగిపోతూ — తూలిపోతున్న సుజాతను పట్టుకున్నాడు శరత్‌బాబు.

(ఇంకా వుంది)

అనురాగ దేవత నీవు



"సింహం"

"అయితే మీరు వెళ్ళక తప్పదంటారా ?"

బయటకు వెళ్తున్న భర్తని నిలదీసి అడిగింది సుబ్బలక్ష్మి.

"ఏమిటి లక్ష్మీ! నువ్వు మరీ గొడవ చేస్తున్నావు. నేనేం చేసానని ? వారానికోసారి ఆటకి వెళితే తప్పా! వెళ్ళింతరువాత కంపెనీకోసం కొంచెం తాగితే అదేదో మహాపచారమైపోయినట్లు మాట్లాడతావేం ? ఉద్యోగం చేసే మగవాడు ఆపాటి నలుగురిలోను తిరిగి ఫ్రీగా మూవవకపోతే ఎలుగురూ ఏమనుకుంటారు ?" అన్నాడు చిరంజీవి భార్యని చిరాగ్గా చూస్తూ.

ఉద్యోగం చేసే మగవాడిననే అతని అహంకారం కోపం తెప్పించింది సుబ్బలక్ష్మికి.

"మీరొక్కరేనేంటండి ఉద్యోగం చేసే మగవాళ్ళు. ఈ లోకంలో ఎంతమంది లేరు ? మన పక్కింటి పరంధామయ్య బాబాయిగారు ఉద్యోగం చెయ్యడంలేదా! ఆయనెప్పుడైనా పేకాడ్డం చూసారా ? అంతెందుకు ఎదురింటి జగన్నాధంగారు మీకంటె పెద్ద ఉద్యోగంలో వున్నారు. అయినా ఆయనెప్పుడైనా తాగి ఇంటికి రావడం చూసారా ? కంపెనీకోసమని ప్రారంభమైన మీ అలవాట్లు రోజు రోజుకీ శృతిమించుతున్నాయి. ఈమధ్య అప్పులు కూడా చేస్తున్నారు. ఇప్పుడు అప్పు చెయ్యవలసినంత అవుసరం మనకేమిటుంది ? ఇదంతా మీ వ్యసనాలనుంచే కదూ !"

ఎదురింటి మగాడితో తనని కంపేర్ చేసినందుకు ఛర్రున కోపం వచ్చింది చిరంజీవికి.

"నోర్మూయ్. నా ఇష్టం వచ్చినట్లు చేస్తాను. నువ్వెవర్తివి అడగడానికి ?"

తలుపు ధడాల్న మూసి విసురుగా బయటికి వెళ్ళిపోయాడు చిరంజీవి.

అప్రతిభురాలయింది సుబ్బలక్ష్మి.

పెళ్ళయాక, ఈ పన్నెండు సంవత్సరాల కాలంలోను ఒక్కసారి కూడా చిరంజీవి సుబ్బలక్ష్మిని అంతలాగ తూలనాడలేదు.

ఒక్కసారిగా దుఃఖం ఉబికి వచ్చింది సుబ్బలక్ష్మికి.

* * *

సుబ్బలక్ష్మి తండ్రి ముకుందరావుగారికి సుబ్బలక్ష్మి చిరంజీవిని పెళ్ళాడ్డం ఇష్టంలేదు.

అందుకు కారణం చిరంజీవి తండ్రి బాగా వ్యసనపరుడవడమే. తండ్రి వ్యసనాలు కొడుకుకి ఏపాటైనా అంటూకోకుండా వుండి వుంటాయా అనేది ముకుందరావుగారికో అనుమానం.

నిజానికి చిరంజీవి తండ్రెంతటి వ్యసనపరుడో చిరంజీవి అంతటి బుద్ధిమంతుడు. అందుకే పరస్పైన బంధువు చిరంజీవిమీద మనసు పడింది సుబ్బలక్ష్మి.

అభ్యంతరం పెట్టేరు ముకుందరావుగారు.

సుబ్బలక్ష్మి నాల్రోజులు ఇంట్లో సత్యాగ్రహం చేసేసరికి దిగొచ్చారాయన. "తండ్రంటే వ్యసనపరుడుగాని కొడుకు కాదు గదా !" అని సమాధానపడ్డారు. మనసు మాత్రం "ఏమో !" అంటూనే వుంది.

పెళ్ళయి, ఉద్యోగం వచ్చి, స్వంత సంపాదన, వేరే సంసారం ఏర్పడ్డాక కూడా చాలా జాగ్రత్తగా వుండి సుబ్బలక్ష్మిని చాలా అపురూపంగా చూసుకునేవాడు చిరంజీవి. తండ్రి దుష్ప్రభావాలేవీ కొడుకు మీద పడకపోవడంతో అనుమానాలన్నీ పూర్తిగా

తొలగిపోయి సంతృప్తి చెందిన ముకుందరావుగారు అల్లుడికి ఒక ఇల్లు కూడా కొనిచ్చేరు.

సుబ్బలక్ష్మి, చిరంజీవి ఈ మధ్య ఓ సంవత్సరం క్రితం వరకూ చాలా అన్యోన్యంగానే వుండేవారు. అయితే ఓ సంవత్సరమై వాళ్ళ సంసారంలో శని చిరంజీవి స్నేహితుల రూపంలో ప్రవేశించింది.

చిరంజీవి ఆఫీసుకి ట్రాన్స్ఫరై వచ్చారు చిదంబరం, సదానందం. వాళ్ళిద్దరూ చిరంజీవి ఆఫీసుకి ట్రాన్స్ఫరై రావడం వలన పెద్ద ప్రమాదమేమీ లేదు. అయితే, వచ్చిన ప్రమాదమల్లా వాళ్ళిద్దరూ చదువుకునే రోజుల్లో చిరంజీవి క్లాసుమేట్స్, బెంచిమేట్స్, రూమ్మేట్స్ అవడం.

రాత్రి పడకమీద తమకంతో చిరంజీవిని ముద్దు పెట్టుకున్న సుబ్బలక్ష్మికి చిరంజీవి పెదవులు సిగరెట్లు వాసన వెయ్యడం ముందు ఆశ్చర్యాన్ని తరువాత కాస్త వికారాన్ని కలిగించింది.

దానికి చిరంజీవి చెప్పిన సంజాయిషీ ఏంవంత నమ్మదగిందిగా లేకపోయినా, అన్ని ఆలోచించే సమయం కాదది.

క్రమంగా చిరంజీవి రాత్రుళ్ళు ఇంటికి రావడం ఆలస్యం కాజొచ్చింది. అప్పుడప్పుడు రాత్రిపూట కొంచెం తూలుతూ ఇంటికి వచ్చేవాడు. అప్పుడతని దగ్గరొచ్చే వాసన వెగటు కలిగించేది సుబ్బలక్ష్మికి. మొదట్లో అదేమిటో తెలీకపోయినా లోకజ్ఞానం బాగావున్న సుబ్బలక్ష్మికి అదేమిటో తొందర్లోనే అర్థమయిపోయింది. అంతేగాదు తన భర్త పతనావస్థలో వున్నాడన్న సంగతి కూడా అర్థమయిపోయింది. ఒకొక్కప్పుడు నాలుగేసి రోజులు ఇంటికి వచ్చేవాడు కాదు చిరంజీవి. అతని కోసం ఆఫీసుకి పంపిన కేరేజి కూడా తిరిగొచ్చేసేది.

ఆ నాలుగేసి రోజులు చిరంజీవి స్నేహితులతో పేకాటలో కూర్చునేవాడు.

బాల్య స్నేహం కన్న, చదువుకునేటప్పటి స్నేహం కన్న, పేకాట స్నేహం బృహత్తరమైనది - మందు స్నేహం మహత్తరమైనది.

ఫలితం ... చిరంజీవి తరుచుగా ఆఫీసు ఎగ్గొడుతూ వుండేవాడు.

అనురాగ దేవత నీవు

ఆఫీసువాళ్ళు అప్పుడే మూడు వార్నింగులిచ్చేరు. ఇక సస్పెండు చెయ్యడమే తరువాయి.

అంతేగాదు బ్యాంకులో దాచుకున్న డబ్బంతా వాడెయ్యగా మామగారిచ్చిన ఇల్లు కూడా తాకట్టు పెట్టేసాడు చిరంజీవి.

దాంతో సుబ్బలక్ష్మికి గుండె ఒగిరంత పనయింది. ఒక పక్క భర్త పతనమయిపోతున్నాడు. రెండో ప్రక్క తమ భవిష్యత్తు రోజు రోజుకి అంధకారమయిపోతోంది.

భర్తకి చాలా విధాలుగా చెప్పి చూసింది, బ్రతిమాలుకుంది, బెదిరించింది, చివరికి ఇంట్లో సత్యాగ్రహం కూడా చేసింది. ఎన్ని చేసినా చిరంజీవి మారలేదు. తన అలవాట్లు మానలేదు. అంతేగాదు, రోజు రోజుకి సుబ్బలక్ష్మంటే నిర్లక్ష్యం ఎక్కువై పోతోంది. ఆ నిర్లక్ష్యం చూస్తూవుంటే ఎందులోనైనా పడి చావాలనిపిస్తోంది సుబ్బలక్ష్మికి. అయినా సుబ్బలక్ష్మి కార్యవాది. ఓపిగ్గా భర్తని మంచి మార్గంలో పెట్టాలని ప్రయత్నిస్తోంది.

ఆ మధ్యనోసారి అత్తగారొస్తే ఆవిడకి పరిస్థితంతా వివరించింది. ఆవిడ కూడా కొడుకు సంగతి కళ్ళారా చూసింది. అయినా దాని కావిడేమీ బాధపడినట్లు కనిపించలేదు. పైగా మగవాళ్ళన్న తరువాత ఆపాటి అలవాట్లేవో వుంటూనే వుంటాయి; వాటిని మనమేంవంతగా పట్టించుకోకూడదు అంటూ కోడలికి బోధచేసింది ఆవిడ అనుభవమది మరి.

ఆవిడతో చెప్పి లాభంలేదని పరిస్థితంతా వివరిస్తూ తండ్రికి ఉత్తరం రాసింది సుబ్బలక్ష్మి. ఆయనిప్పుడు రిటైరయి ఇంట్లోనే వుంటున్నారు. ఇక్కడికొచ్చి అల్లుడికి కాస్త బుద్ధి చెప్పమని రాసిందా వుత్తరంలో. అప్పటికయినా కాస్త సిగ్గొచ్చి మానేస్తాడేమోనని సుబ్బలక్ష్మి ఆశ.

"అమ్మా! ఆకలేస్తోందే. తింటానికేమైనా పెట్టవూ!"

పదేళ్ళ శీను చెయ్యి పట్టుకులాగేసరికి ఈ లోకంలోకి వచ్చింది సుబ్బలక్ష్మి.

* * *

సుబ్బలక్ష్మి ఉత్తరం అందుకున్న ముకుందరావుగారు కంగారుగా పరుగెత్తుకొచ్చారు. అయితే ఇంటి వాతావరణంలో పెద్ద మార్పేమీ లేకపోయినా కూతురు మొహంలోని గాంభీర్యం మాత్రం ఆయనకి చాలా విషయాలు చెప్పక చెప్పింది. మిగిలిన విషయాలు కూతురు చెప్పింది.

అన్నీ చెప్పాక ...

"ఇదీ నాన్నగారు విషయం! మీరెలాగైనా ఆయన్ని సరియైన మార్గంలో పెట్టాలి."

అంతవరకూ వున్న నిగ్రహం సడలిపోయింది. తండ్రి గుండెల్లో దూరి బావురుమంది సుబ్బలక్ష్మి. ఆత్మీయుల్ని చూడగానే కష్టాల్లో వున్నవారికి దుఃఖం అలా పెల్లుబికి వస్తుంది కాబోలు!

ముకుందరావుగారు కూతురి ఆవేదనను అర్థం చేసుకున్నారు.

"బాధపడకమ్మా! చిరంజీవి మంచివాడే. చెబితే తప్పకుండా వింటాడు. నువ్వేం తొందరపడకు నేను చక్కజేస్తాను."

కూతుర్ని ఊరడించారాయన.

* * *

ఆవేళ ఆదివారం ...


మావగారున్నారు గదా అని చిరంజీవి ఇంట్లోనే వున్నాడు.

"ఏ దేవుడు కరుణించేడో!" అనుకుంది సుబ్బలక్ష్మి. తండ్రికి భర్తకి ఏకాంతం కల్పించాలనుకుంది. తన ఎదురుగా తండ్రి భర్తని చివాట్లేస్తే తను వినలేదు. అంతేగాదు, ఆయనకూడా తరువాత తన యెదుట పడడానికి సిగ్గుపడొచ్చు. అందుకే సీతమ్మధారలో ఒక దూరపు బంధువు ఇంట్లో వున్న ఫంక్షనుకి వెళ్ళాలని నిశ్చయించుకుంది. ఆ మాటే భర్తతో చెప్పింది.

"మీ నాన్నగార్ని ఇంట్లో పెట్టి నువ్వెళ్ళిపోతే ఆయన ఏంవనుకుంటారు? పైగా ఆయనకి కావలసిన కాఫీ భోజనాలవీ ఎవరు చూస్తారు?" సందేహంగా అడిగాడు చిరంజీవి.

"అవన్నీ ఏర్పాటుచేసే వెడతాను. వంట చేసేసాను. కాఫీ ఫ్లాస్కులో పోసాను .."

వాళ్ళ సంభాషణ పేపర్లోంచి విన్న ముకుందరావుగారు బైటికొచ్చి —





తలనొప్పి కోసం ఎన్నో వాడిచూశాను, అయితే నిజంగా పనిచేసేది <u>ఒక్కటే</u>!

సారిడన్

ట్రేడ్‌మార్కు 'రోష్'

శక్తివంతమైనది. సురక్షితమైనది.
<u>ఒక్కటి</u> వేసుకుంటే చాలు.



HTB-RPL-7798

అనురాగ దేవత నీవు

"నువ్వు వెళ్ళమ్మా? నాగురించేం ఆలోచించకు. అన్నీ నేను చూసుకుంటాను" అన్నారు.

కూతురెందుకు వెళ్ళిపోతోందో ఆయనకి అర్థమయింది.

పది గంటలకి కొడుకుతో బయల్దేరిన సుబ్బలక్ష్మికి బంధువులందర్నీ ఒదిలించుకుని ఇంటికి వచ్చేసరికి రాత్రి ఎనిమిదయింది. సుబ్బలక్ష్మికి కావలసిందికూడా అదే.

"నాన్నగారు ఈసరికి ఆయనకి తల వాచేటట్లు చీవాట్లు పెట్టివుంటారు. ఈ దెబ్బతోనైనా ఆయన బాగుపడితే అంతేచాలు" — అనుకుంటూ ఇంటి గుమ్మంలోకి అడుగుపెట్టిన సుబ్బలక్ష్మికి సావిడి తలుపులు ఓరగా తీసుండడం కనిపించింది. ఆశ్చర్యంగా ఇంట్లోకి అడుగు పెట్టగానే తమ పడగ్గదిలోంచి తన భర్త పెద్దగా నవ్వడం వినిపించింది. రెట్టింపు ఆశ్చర్యంతో ఆ గదిలో అడుగు పెట్టిన సుబ్బలక్ష్మి నిర్విణ్ణురాలయింది.

లోపల మంచంమీద తండ్రి, భర్త కూర్చుని పేకాడుకుంటున్నారు. గదంతా సిగరెట్టు పొగ అలుముకొనివుంది.

"మీరు భలేవారు మావగారూ! ఇప్పుడే నా దగ్గర ఆట నేర్చుకుని అప్పుడే మూడువందలు గెల్చేసేరే!" అంటున్నాడు చిరంజీవి.

ముకుందరావుగారు సీరియస్‌గా ఇద్దరికి ముక్కలు పంచేస్తున్నారు.

బుద్ధి చెప్తాడనుకున్న తండ్రి తనే బుద్ధిహీనుడై అల్లుణ్ణి మందలించకపోగా తను కూడా అతనితో కలిసిపోయాడు.

సుబ్బలక్ష్మి కళ్ళు అగ్నిగోళాలయ్యాయి.

"నాన్నగారూ!" ఒక్క కేక పెట్టింది సుబ్బలక్ష్మి.

ఆ కేక విని మంచంమీద కూర్చున్న ఇద్దరూ ఒకేసారి ఉలిక్కిపడ్డారు.

కూతుర్ని చూడగానే ముకుందరావుగారి మొహంలో కత్తివేటుకి నెత్తురు చుక్కలేదు. కూతురు ముందు తలెత్తుకోలేకపోయారాయన.

"అబ్బే...అల్లుడేవీ తోచడం లేదంటేనూ..." నసిగేరు.

"అందుకని, ఆయనకి బుద్ధి చెప్పవలసింది పోయి, మీరుకూడా పేకాట నేర్చుకుంటున్నారా! ఈ వయసులో అమ్మని దుఃఖ పెడదామనుకుంటున్నారా! నా కర్మ ఎలాగూ కాలిపోయింది. దాన్నికూడా ఏడ్పిస్తారెందుకు? మీరిక్కడుండి లాభం లేదు. ఆయన్ని బాగుచెయ్యడం పోయి మీరు కూడా చెడిపోయేలాగున్నారు. రేపే మీరు వెళ్ళిపొండి."

తండ్రి ప్రవర్తన గుండెను గాయం చేసేసరికి అక్కడ నిలబడలేక వంటగదిలోకెళ్ళి కూలబడింది సుబ్బలక్ష్మి.

సుబ్బలక్ష్మి ఆ విసురు తనమీద చూపించనందుకు చాలా సంతోషించేడు చిరంజీవి.

తను చేసిన పనికి తనకా శిక్ష చాలదనుకున్నారు ముకుందరావుగారు. అల్లుడు, కూతురు ఎంత బ్రతిమాలినా ఆ రాత్రే బయల్దేరి వెళ్ళిపోయారాయన.

బుద్ధి చెప్తాడనుకున్న తండ్రి అలా ప్రవర్తించేసరికి బాగా కృంగిపోయింది సుబ్బలక్ష్మి.

భర్తని బాగుచేసుకునే మార్గం తోచడంలేదు ఆమెకి.

ఇంతలో దిగాడు బెంగుళూరు నుండి సుబ్బలక్ష్మి అన్న ప్రసాద్.

ప్రసాద్ సుబ్బలక్ష్మికన్న నాలుగేళ్ళు, చిరంజీవి కన్న రెండేళ్ళు పెద్ద. బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నాడు.

ప్రసాద్ రావడం సుబ్బలక్ష్మికి ఏమాత్రం ఇష్టంలేదు. కాని తల్లి ఉత్తరం రాయడంవలన వచ్చేనని చెప్పాడు ప్రసాద్.

ఆ రోజు రాత్రి ప్రసాద్ చిరంజీవికి అన్నివిధాల నచ్చజెప్పడం, చిరంజీవి దానిని సమర్థించుకోవడం విన్న సుబ్బలక్ష్మికి ఎంతమంది చెప్పినా తన భర్త మారుతాడన్న నమ్మకం పోయింది.


ఆ మర్నాడుదయం ప్రసాదు చిరంజీవి కలిసి బైటికెళ్ళేరు. ఎక్కడికెళుతున్నారో చెప్పలేదు సుబ్బలక్ష్మికి. సుబ్బలక్ష్మి కూడా అడగలేదు.


ఆ రోజు రాత్రి వాళ్ళిద్దరూ ఇంటికొచ్చేసరికి పదకొండయింది.

తలుపులు తియ్యగానే గుప్పున వాసనకొట్టింది. వాళ్ళ పరిస్థితి అర్థమయిపోయింది సుబ్బలక్ష్మికి.

సుబ్బలక్ష్మిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రసాద్ చొక్కా పట్టుకుని ఎడాపెడా చెంపలు వాయించేసింది.

అంత మైకంలోను చిరంజీవి ప్రసాదుని సుబ్బలక్ష్మి నుండి వేరుచేసాడు.





"పెద్దా చిన్నా తారతమ్యం లేదా ? మీ అన్నయ్య మీద చెయ్యి చేసుకుంటావా ! మొన్నో రోజు ఇలాగే మీ నాన్నగారిని కూడా పట్టుకుని తిట్టేవు నీకీమధ్య బొత్తిగా కంట్రోల్ లేకుండాపోతోంది అతను చేసిన తప్పేమిటి ? రేసుల కెళ్ళాం అక్కడ డబ్బు పోయింది ఎనిమిషి బాగా అప్‌సెట్ అయిపోయాడు నేనే మూర్ఖక బారుకి లాక్కుపోయాను"

చిరంజీవి మాట బాగా ముద్దయిపోయింది ప్రసాదు అప్పటికే పూర్తిగా అవుటయిపోయాడు

సుబ్బలక్ష్మి రెండు చేతులతో నెత్తి బాదుకుంది

ప్రసాద్ మరునాడే వెళ్ళిపోయాడని వేరే చెప్పక్కరలేదు

* * *

చిరంజీవి తన ధోరణి అలాగే కొనసాగిస్తున్నాడు

అప్పుడప్పుడు చిరంజీవి, అతని మిత్ర బృందం చిరంజీవి ఇంట్లోనే దుకాణం పెడుతున్నారు వాళ్ళ దుకాణంలో పేకాట, మందులాంటి అయిటమ్స్ చాలా వుంటాయి

సుబ్బలక్ష్మి మొదట్లో ప్రతిఘటించినా వాళ్ళు ఖాతరు చెయ్యలేదు సుబ్బలక్ష్మి నిస్సహాయురాలు అయింది

ఒకసారి దుకాణం పెట్టేరంటే మూడు నాలుగు రోజులవుతుంది లేచేసరికి

ఆవేళ కూడా చిరంజీవి, సదానందం, చిదానందం, మరో ఆనందం, మరో విచారం — అంతా అయిదారుగురు కలిసి చిరంజీవి గదిలోనే దుకాణం తెరిచారు.

ఇదంతా చూస్తున్న సుబ్బలక్ష్మి ఏమీ చెయ్యలేక ఎదురుగా వున్న వెంకటేశ్వరస్వామి పటానికి ఒక నమస్కారం పెట్టింది నిజంగా దేవుడనేవాడే వుంటే అతనికి తప్పకుండా అలనాడు మకరిపాలైన కరిరాజు జ్ఞాపకం వచ్చి వుండేవాడేమో !

ఈసారి చిరంజీవి ఇంట్లో దుకాణం నాలుగు రోజులు కొనసాగింది చిరంజీవి సుమారు నాలుగు వేలు ఓడిపోయాడు సుబ్బలక్ష్మి మెడలో నెక్లెసు మార్వాడి కొట్టుకి వెళ్ళిపోయింది అందుకు చిరంజీవి ఏమాత్రం విచారించినట్లు కనబడలేదు. ఈసారి ఓడిపోయినా వచ్చే ఆటలో గెలుపు ఖాయం అన్నట్లుగా వుందాతని ముఖం వచ్చిన మిత్ర బృందాన్ని వీధివరకు సాగనంపి తిరిగి తన గదిలోకి వచ్చిన చిరంజీవి ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి స్థాణువైపోయాడు

గదిలో

తన కొడుకు శీను అటు ఇటు చూసి అక్కడ వున్న గ్లాసుల్లో మిగిలిన ద్రవాన్ని నోట్లో పోసుకుంటున్నాడు

ఓ చేతిలో సగం కాలి ఇంకా కాల్తున్న సిగరెట్టు పీకవుంది

అతని దృష్టి చాపమీద చిందరవందరగా పడివున్న చిల్లరమీద వుంది

చిరంజీవి తన స్థితి మరచిపోయాడు

గబగబా వెళ్ళి శీను వీపుమీద ఒక పిడి గుద్దు గుద్దాడు

'అమ్మా !" గావుకేక పెట్టాడు శీను

ఏం నేస్తం .... !

అన్యాయాల వేదికపై
అక్రమాల నాటకంలో
క్షుభిత నాయక విలాపం
కర్కశ విలన్ల వికటాట్టం
విబ్రాసి హాసకుని హాస్యం
వంత పాటల సంగీతం

నిలో
'సం'గీతాన్ని — 'సం'క్షోభాన్ని
వెళ్ళగక్కుతున్నాయా ?

లేచి వెళిపోబోకు
ఆ నాటకం అలా కొనసాగొచ్చు

వెయ్యి గావుకేక
విప్లవ కేకలా
కురిపించు రాళ్ళవర్షం
తెరని దించేవరకు.

క్రా సోమేశ్వరశర్మ

వంటగదిలో వున్న సుబ్బలక్ష్మి ఆ కేక విని అదిరిపడింది హడావుడిగా పరుగెట్టుకుని చిరంజీవి గదిలోకి వచ్చింది

గదిలో చిరంజీవి శీనుని కష్టమొచ్చినట్లు బాదేస్తున్నాడు

"రాస్కెల్! ఎవ్వరా నిన్ని గదిలోకి రానిచ్చింది? ఇవన్నీ నిన్నెవరు తియ్యమన్నారు ?"

అంతకుమించి ఏం తిట్టాలో బోధపడలేదు చిరంజీవికి దెబ్బలు మాత్రం కొడుతూనేవున్నాడు

శీను ఆ దెబ్బలు తట్టుకోలేక గోలు గోలుమని ఏడుస్తున్నాడు

సుబ్బలక్ష్మి వచ్చి శీనుని చిరంజీవి చేతుల్లోంచి లాక్కుంది భయపడిపోయిన శీను తల్లిని గట్టిగా కావిలించుకుని ఏడుస్తున్నాడు.

"ఊరుకో నాన్నా! ఊరుకో అమ్మా ! వివేకం లేనివాళ్ళు ఇలాగే ప్రవర్తిస్తారు ఊర్కో."

కొడుకుని సముదాయిస్తూనే చిరంజీవి తిరస్కారంగా చూసింది సుబ్బలక్ష్మి

ఆ చూపుకే కుంచించుకుపోయాడు చిరంజీవి తనంటే సుబ్బలక్ష్మికి ఎంత హీనమైన భావం ఏర్పడిందో ఆ చూపులోనే అర్థమయిందాతనికి

"వాడినెందుకు కొడుతున్నారు ?"

సుబ్బలక్ష్మి ప్రశ్న చాలా వాడిగావుంది

దానికేమని సమాధానం చెప్పగలడతను ?

సమాధానం చెప్పలేడని కూడా సుబ్బలక్ష్మికి తెలుసు

"మీ తండ్రి అడుగుజాడల్లో మీరు నడుస్తూ వుంటే మీ అడుగుజాడల్లో మీ కొడుకు నడవడానికి ప్రయత్నిస్తున్నాడు. అందులో తప్పేముంది ? అయినా పసివాడు వాడిని కొడితే మాత్రం వాడికేం తెలుస్తుంది ? ఇంత వయసొచ్చి మీకే తెలిసిరాలేదు మీరు ముందనుకున్నట్లు వాడినిప్పుడు మీరెలాగూ ఐయ్యేయస్ చదివించలేరు కనీసం మీ తరువాత పెద్ద ఆటగాడిగానో లేకపోతే పెద్ద దేవదాసుగానో వాడినీ తయారవనివ్వండి "

ఆ మాటల్లో వ్యంగ్యం చిరంజీవి గుండెల్ని తాకింది అతని తల క్రిందికి వాలిపోయింది

తను చేసిన పనేమిటి ? నిజంగా శీనుని దండించే అధికారం తనకుందా ? అందుకవసరమైన నైతి

మైన అర్హత తనకేది ? తనేమిటనుకున్నాడు ? తనకెలాగూ మరి పిల్లలు పుట్టే యోగంలేదని డాక్టర్లు చెప్పేసారు. ఉన్న ఒక్క కొడుకుని బుద్ధిమంతుడిగా తయారుచేసి, బాగా చదివించి గొప్పవాణ్ణి చెయ్యాలనుకున్నాడు. తననుకున్నదేమిటి ? చేస్తున్నదేమిటి ? తను ఇలాగే వుంటే తన కొడుకెలా వుంటాడు ? తను తన తండ్రిని అసహ్యించుకున్నట్లే తన కొడుకు తనని అసహ్యించుకుంటే ... ఒహ్ ... తను భరించగలడా !

చిరంజీవిలో పశ్చాత్తాపం "ఇంతై ... వటుడింతై" అన్నట్లుగా వృద్ధిపొందిపోతోంది.

"సిగ్గులేకపోతేసరి. తను వెధవ పనులుచేస్తు పసివాడిని గొడ్డుని బాదినట్లు బాదేస్తున్నారు. వాడు చిన్నవాడు కాబట్టి వాణ్ని కొట్టేస్తున్నారు. మరి ఇతను చేసే వెధవ పన్లకి ఇతన్ని ఎవరు కొడతారో ... "

వంటగదిలోంచి సుబ్బలక్ష్మి సణుగుడు వినబడుతోంది.

శీను వెక్కిళ్ళు కూడా వినబడుతున్నాయి.

మరక్కడ నిలబడలేకపోయాడు చిరంజీవి.

* * *

మరునాటి నుండి చిరంజీవి దినచర్య మారిపోయింది.

ఉదయం లేవడం, కొడుకుని కూర్చోబెట్టి చదివించడం, పది గంటలకి భోంచేసి ఆఫీసుకి వెళ్ళడం. సాయంత్రం ఆఫీసు నుండి వచ్చాక ఏదో పుస్తకం పట్టుకు కూర్చోవడం, ఆటలు పూర్తి చేసుకుని ఇంటికి తిరిగివచ్చిన కొడుకుని మళ్ళీ కూర్చోబెట్టి చదివించడం, రాత్రి తొమ్మిదయాక భోంచేసి పక్కమీదికి చేరడం.

అతని ప్రవర్తనలో సుబ్బలక్ష్మి దగ్గర తను కోల్పోయిన అభిమానాన్ని తిరిగి పొందాలనే తపన కూడా వుంది.

ఇదంతా సుబ్బలక్ష్మికి ఆనందదాయకంగానే వున్నా ఈ బుద్ధి శాశ్వతంగా నిలబడుతుందా ! అనే అనుమానం కూడా లేకపోలేదు. ఎందుకంటే ఆ అలవాట్లు అటువంటివి. అందుకే ఆ ఆనంద పడడాన్ని వాయిదా వేసుకుంది సుబ్బలక్ష్మి.

ఆ రోజు శనివారం...

'చిరంజీవిలో వచ్చిన పరివర్తన ఎంతవరకు నిజమో తెలిసిపోతుంది ఇవాళ' అనుకుంది సుబ్బలక్ష్మి. మర్నాడు ఆదివారం కాబట్టి తప్పకుండా దుకాణానికి వెడతాడు చిరంజీవి అనుకుంది. అలా వెళ్ళకూడదని వెయ్యి దేముళ్ళకు మొక్కుకుంది.

మధ్యాహ్నం ఆఫీసు నుండి ఇంటికి వచ్చిన చిరంజీవి సాయంత్రమైనా ఎక్కడికీ కదలలేదు. అంతేగాదు ఆ రాత్రి చిరంజీవి ఇంట్లోనే పడుకున్నాడు.

మర్నాడు ఆదివారం —

ఉదయాన్నే చిరంజీవి మిత్ర బృందం ఇంటి మీదికి తయారయ్యారు.

సుబ్బలక్ష్మి గుండె గతుక్కుమంది. ఆమెలో ఇప్పుడిప్పుడే ఊపిరి పోసుకుంటున్న నమ్మకం కాస్త ఊపిరి వదిలేసింది.

అయితే...

"రాలేనురా బ్రదర్... ఏమనుకోకండి .. ఇప్పుడే కాదు మరెప్పుడూ రాలేను... మీరు మరోలా అనుకోకండి... గుడ్‌బై" అంటూ వాళ్ళని పంపించేసి తలుపేసాడు చిరంజీవి.

తలుపుకి అడ్డ గడియ వేస్తున్న భర్తని చూడగానే సుబ్బలక్ష్మిలో అణగారిపోయిన ఆనందం ఒక్కసారి పొంగి ఉప్పెనలా ఆమెని ముంచేసింది.

"తన భర్త నిజంగా మారిపోయాడు" — ఈ భావన సుబ్బలక్ష్మిని నిలవనీయడంలేదు.

ఎదురుగా నిలబడిన చిరంజీవి ఆమె హావభావాలని వింతగా గమనిస్తున్నాడు.

అంత ఆనందంలోను తన కర్తవ్యం గుర్తుకొచ్చింది సుబ్బలక్ష్మికి.

పెరట్లో ఆడుకుంటున్న శీను దగ్గరకు వెళ్ళింది.

"ఒరేయి శీను ! ఆవేళ మీ నాన్నగారికి బుద్ధి చెప్పడంకోసం నిన్నా గ్లాసుల్లో వున్నది కొంచెం తాగి సిగరెట్టు పీకలు చేత్తో పట్టుకోమన్నాను. అంతేగాని చనువిచ్చానుగదా అని మళ్ళీ ఎప్పుడైనా అటువంటి పనులు చేసేవో చర్మం ఒలిచేస్తాను జాగ్రత్త !"

తర్జని చూపించి బెదిరించింది వాడిని.


సుబ్బలక్ష్మి చెప్పింది వాడికి సరిగా అర్థం గాకపోయినా "చెయ్యను" అన్నట్లుగా అడ్డంగా తలూపుతూ తల్లి కాళ్ళకి చుట్టుకున్నాడు.


సుబ్బలక్ష్మి తృప్తిగా నిశ్వసించింది.

ఇదంతా కిటికీలోంచి చూస్తున్న చిరంజీవి చకితుడయ్యాడు.


అతని కళ్ళకి సుబ్బలక్ష్మి ఒక దేవతలాగ కనబడసాగింది. ★

అధిక ప్రజానీకం,
ఈ ప్రకటన చూచిన తరువాత
అదా చేస్తున్నదేమిటి ?





✶నాణ్యమైన చెక్ యొక్క ధర



సూపర్ పవర్ చెక్ డిటర్జెంట్ పౌడర్ ప్రతి కిలోకు రూ. 6/- పైగా అదా నిస్తుంది. అధికమైన నురుగుతో మీ బట్టలకు మరింత తెలుపును మరియు తళతళ మెరుపునిస్తుంది. నేడే కొనండి సూపర్ పవర్ చెక్ డిటర్జెంట్ పౌడర్. చెక్‌తో ఉతకండి, తేడా చెక్ చేయండి.

సూపర్ పవర్
చెక్✶
డిటర్జెంట్ పౌడర్

తక్కువ ధర లో ఎక్కువ నాణ్యత

* ఉప్పునీటితో కూడ అధిక నురుగునిస్తుంది.


AB & M/M/DIL/CP/1082/TEL

కొత్త సీరియల్ ప్రారంభం



కాలం కరిబోక

వలివేటి నాగచంద్రావతి



నాజూకైన నిత్యమల్లెలు, బొద్దుగా విరిసిన ముద్దమందారాలూ, సువాసనలు విరజిమ్మే పారిజాతాలతో పూలసజ్జ నిండుతోంది.

నందివర్ధనం కొమ్మ జాగ్రత్తగా వంచి పువ్వులు కోస్తోంది మీనాక్షి.

దువ్వుకున్నా అణగని ముంగురులు వచ్చని నుదుటిపై అల్లరిగా గెంతులేస్తున్నాయి. నున్నటి బుగ్గలమీద వుండుండి ఓ మంచుబొట్టుపడి కిందికి జారుతున్నప్పుడల్లా, ఒళ్లు తమాషాగా జిల్లుమంటుంటే సన్నగా నవ్వుకున్నది లోలోపల.

సన్నని ఈల!

గిరుక్కున వెనక్కి తిరిగింది. పావడా జరీ అంచుమీద లేత నీరెండపడి తళతళా మెరిసింది. ఆదాటుగా వెనుతిరగడంతో జార్జెట్ వోణీ కొంగు జారబోయి ఆగి, వస్తాయిస్తూ భుజాన్ని అంటిపెట్టుకు అట్టే వుండిపోయింది.

మురళి! ఒక చేయి సైకిల్‌మీదా, ఒక చేయి గేటు కొక్కెంమీదా వేసి చూపుల్లో కొంటెతనం మిళాయించి తనవంకే చూస్తున్నాడు.

బుగ్గలమీద గులాబి ఛాయ ఎరుపుకు తిరిగింది. ఒద్దనుకున్నా ఆగని చిరునవ్వుతో పెదాలు పూరేకులల్లే విచ్చుకున్నాయి.

తానభిలషించే మార్పు ఆమె ముఖ బింబింలో కనబడగానే విజయగర్వంతో కూడుకొన్న ఒకానొక చిరునవ్వు తళుక్కున మెరిసింది మురళి వదనంమీద.

గేటు తీసుకుని వెళ్లబోతూ, 'టాటా' అంటున్నట్టు చెయ్యివూపి సైకిల్ రివ్వున పరిగెత్తించాడు మురళి.

అంతవరకూ మైమరచి అటే చూస్తున్న మీనాక్షి అతను కనుమరుగు కాగానే చటుక్కున తన ఉనికి తను తెలుసుకుని తమనెవరూ గమనించ లేదు కదా! అని తత్తరపడుతూ నలువైపులా చూపులు సారించి హడావిడిగా పూలసజ్జతో ఇంట్లోకి నడిచింది.

*   *   *

హైస్కూలు మాస్టారు రంగనాధంగారి ఆఖరి సంతానం మీనాక్షి.

ఒకనాడు సొంత ఇల్లూ, ఇంత కొంప్రా కలవాడేను. ఏటావచ్చే ఫలసాయానికి తన జీతం తోడుచేసి నిశ్చింతగా, దర్జాగా బ్రతికినవాడే ఆయన.

కానీ రోజులు మారాయి. పిత్రార్జితాన్ని తెగనమ్మి సొమ్ముచేసి ముగ్గురు కూతుళ్లకూ పెళ్లి చేసి చేతులు దులుపుకున్నాడు. ఎలాగయితేనేం రెక్కల కష్టంమీద కొడుకులిద్దరికీ రెక్కలు మాత్రం అమర్చి, మీకింతే ప్రాప్తమని కూడా అనేశాడు. మిగిలిందల్లా మీనాక్షి.

ఆ పిల్లని కూడా ఒక అయ్య చేతిలో పెట్ట వలసిన బరువు భారాలింకా ఆయన నెత్తిమీద అలానే వున్నాయి. 'నీ శక్తి సన్నగిల్లింది. నీ సేవ మాకిక అవసరంలే'దంటూ ప్రభుత్వం ఆయనకు పూర్తి విశ్రాంతి ప్రసాదించింది బలవంతంగా.

ఆస్తి పాస్తులు హారతి కర్పూరంలా హరించుకు పోయినై. ఒంట్లో సత్తువా వుడిగింది. ఈ దుర్దశలో మీనాక్షి ఓణీలు వెయ్యటం ప్రారంభించే సరికి, ఆ పిల్ల చకచకా ఎదిగిపోతున్నట్టూ, ఆపత్తేదో ముంచుకొస్తున్నట్టూ ఆయనకనిపించసాగింది.

దానికి తోడు ఉద్యోగ విరమణ అయితే తేలిగ్గానే చేయగలిగేరు కానీ, సంసార మహాసాగరం నించీ ఒడ్డు కెక్కటం అనేది అంత సులువుగా లభ్యమయ్యేది కాదన్న సత్యాన్ని ఆయన అర్ధాంగి రాజ్యలక్ష్మమ్మ తరచూ గుర్తు చేస్తూనే వుందాయనకి.

నిశ్చింతగా కృష్ణా-రామా అనుకోవాలిసిన వయసులో ఆ వృద్ధ దంపతులకి పెళ్లి ఈడు పుంజుకుంటున్న మీనాక్షి కంటిలో నలుసు; చెప్పులో రాయి.

పెళ్లిళ్ల మార్కెట్లో తారాపధాన్నంటుతున్న ఈ రోజుల్లో రంగనాధంగారి తాలూకు ఆఖరి రక్తపు బొట్లు అనతగిన, జి. పి. ఫండు మూడు వేలూ పెళ్లి పెద్దల ఆకలి చూపులకి ధూపాని గ్గూడా చాలేలాలేదు.

మీనాక్షి మాత్రం ఎదుగుతోంది అందాల భరిణలా, వాలని కొంటెతుమ్మెదల కోసం తేనెలు సమకూర్చుకుంటున్న తామర పువ్వులా.

సాంప్రదాయకమైన కుటుంబంలో పూర్వాచార పరాయణులైన తల్లిదండ్రుల చాటున ఒద్దికగా పెరుగుతున్న పిల్ల మీనాక్షి. ఆ సంగతి ఆ అమ్మాయిని చూస్తూనే పోల్చుకోవచ్చు.

చూపుల గుర్రాలైన ఎంతమంది యువకుల కళ్లను ఆకర్షించినా ఆ ప్రబుద్ధులు దూరంనించే చక్కగా వుందని చప్పరించేరే తప్ప, ఆమె జోలికి పోవటానికి సాహసించలేదూ అంటే ఆ పిల్ల

ప్రవర్తన అట్లాంటిది. అందులో కుర్రకారుని రెచ్చగొట్టే నవనాగరిక వాసనలు లేవు.

ఒంటరిగా బయటకు వెళ్లరాదు; నలుగురిలో నవ్వరాదు. అవసరానికి మించి మాట్లాడరాదు. ఇలాంటి నిబంధనలన్నీ ఆమె తల్లి విధించి, ఆచరింప చేస్తున్న ఆంక్షలలో మచ్చుతునకలు.

ఈ గిరులన్నిటినీ అధిగమించి మీనాక్షి మురళి ఆకర్షణకు లోబడిందంటే అదంతా పరిస్థితుల ప్రభావం; అంతకుమించి మురళి చలాకీతనం.

*   *   *

మురళి కలప వ్యాపారం మీద రెండుచేతులా సంపాదిస్తున్న కేశవరావుగారి ఏకైక పుత్రుడు. తల్లి కామేశ్వరమ్మ గారాబంతో తొమ్మిదేళ్లు వచ్చే దాకా స్కూలు మొహం ఎరక్క పోయినా ఆ తరువాత అల్లరితోపాటు చదువులో కూడా ఫస్టు మార్కులు తెచ్చుకుంటూ ప్రస్తుతం ఇంటర్ వెలగ బెడుతున్నాడతను.

తండ్రి కేశవరావుగారికి క్షణం తీరిక లేని వ్యాపారం. మురళి కూడా ఎప్పుడూ ఇంటి పట్టున వుండేవాడు కాదు. కాలేజీ వేళల్లో కాలేజీ, మిగతా సమయాల్లో వూరి మీద పడి స్నేహితులతో బలాదూరూ తిరిగి రాత్రి ఏ పది గంటల వేళప్పుడో ఇంటికి జేరుకునేవాడు.

కామేశ్వరమ్మకు పొద్దుపోయేదికాదు. పుస్తక పఠనంమీద ఆసక్తిలేదు. పోనీ ఆ వయసుకు తగ్గట్టు ఏ పూజలుగానీ, పునస్కారాలుగానీ — అట్లాంటి సత్కాలక్షేపాలతో పొద్దుపుచ్చేటంత మేరకి మనస్సెదగలేదామెకు. ఇరుగు పొరుగు ఇళ్లకు వెళ్లటానికీ, వాళ్లనాహ్వానించటానికీ, వాళ్లందరికంటే తాము ఓ అంతస్తెక్కువన్న అహంకారం మొకటి అడ్డువచ్చేది. తమకంటే తగ్గుస్థితిలో వున్నవాళ్లకు తమ ఇంట్లో ఓ భాగం అద్దెకిస్తే, ఇంట్లోంచి కదలకుండానే సాయానికి సాయం, కాలక్షేపానికి కాలక్షేపం అవుతుందనుకున్నది. తన గొప్పతనానికి లోపం రాకుండానూ, తనకి కాలక్షేపం అయ్యేందుకూ, చివరకు ఆమెకు తట్టిన ఉపాయం ఇది.

పైగా ఇన్నేళ్లకు మళ్లీ ఆమెకు కడుపు పండబోతున్నది. పుట్టింటివాళ్లు ఎప్పుడో గతించి పోయారు. ఈ సమయంలో కేకనేస్తే ఓ మాట సాయానికో, ఓ చెయ్యి సాయానికో ఎవరో ఒకరు దగ్గరగా వుండటం మంచిది కూడాను.

ఆవిడ అనుకోవటమేమిటి — ఆచరణలో పెట్టడమేమిటి — కామేశ్వరమ్మగారి ఆజ్ఞ ఆ ఇంట్లో సుగ్రీవాజ్ఞ.

కేశవరావుగారి ఇంటి వెనక పెరట్లో వంటకని ప్రత్యేకంగా రెండు గదుల పెంకుటిల్లు వేశారు. ఇంట్లోనే కట్టెల పొయ్యి పెడితే గోడలన్నీ పొగ చూరుతాయని మొదట్లో చేసిన ఏర్పాటది. గ్యాస్ స్టవ్ వచ్చింతరవాత ఎడంగావున్న అవుట్ హౌస్ లోంచి అటూ ఇటూ తిరగటం కాళ్ల తిప్పట అనిపించి దానికి తాళం వేశారు.

సొంత ఇల్లు కాస్తా అప్పులవాళ్లకు జమకట్టి, తక్కువ అద్దెలో అమిరే ఇళ్లకోసం వెతుక్కుంటున్న రంగనాధంగారికి—ఆ అవుట్‌హౌస్‌కే మన్నం వేయించి ఓ స్నానాలగదీ, ఓ మరుగుదొడ్డీ, అప్పటికప్పుడు కట్టించి అద్దెకిచ్చేరు.

మురళి కళ్లకు విందులు చేస్తూ అలా దగ్గిరయింది మీనాక్షి.

*   *   *

ఆడపిల్లల్లేని కామేశ్వరమ్మకు మీనాక్షి అంటే కొంచెం అభిమానంగా వుండేది. చేరదీసి ఏ జడో వేసి పూలు పెట్టడం, దగ్గర కూర్చోబెట్టుకుని కబుర్లు చెప్పడం సాగిస్తూ వచ్చింది.

మీనాక్షి కూడా బెరుకులేకుండా కామేశ్వరమ్మతో చనువుగా వుండేది. కానీ తల్లి సూచన ప్రకారం మగవాళ్లు ఇంట్లో లేనప్పుడు మాత్రమే వాళ్లింటికి వెళ్లి వస్తూ వుండేది.

ఇంట్లో ఉన్నప్పుడు తనకెన్నడూ తటస్థపడక పోయినా, పెరట్లోకి ఏ పనిమీద వెళ్లినా వనలక్ష్మిలా తిరుగుతూండే మీనాక్షి తరచూ మురళి కళ్లపడి గిలిగింతలు పెడుతూనే వుండేది.

పెద్దవాళ్లెవరూ చుట్టుప్రక్కల లేరని నిర్ధారణ చేసుకుని అప్పుడప్పుడూ సన్న సన్నగా ఈలలూ, పెద్దగా సినిమా పాటలూ పాడి ఆమె దృష్టిని ఆకర్షించాలని ప్రయత్నించి విఫలుడయ్యాడు మురళి. తలెత్తయినా చూడని ఆ పిల్ల బుద్ధిమంతనానికీ, బి.సి. నాటి వాలకానికీ విసుగుపుట్టి ఈ వేట విరమించుకుందామా అనుకున్నాడు కూడా. పైగా పెద్దవాళ్లు పసిగడితే ప్రమాదమన్న బెదురు వుండనే వుందయ్యె. అయినా అప్పుడప్పుడూ పట్టు వదలకుండా కవ్విస్తూనే వున్నాడు.

రోజులు గడుస్తున్నయి. కామేశ్వరమ్మకు ఆమె ఆపేక్షించినట్టు ఆడపిల్లే పుట్టింది. కాన్పు సమయంలోనూ, ఆ తరవాత కూడా వాళ్లకెంతో ఆసరా అయ్యేరు రంగనాధం దంపతులు. కామేశ్వరమ్మకు వాళ్లంటె మొదట్నించీవున్న తేలిక భావం చాలావరకూ తగ్గింది. పసిపిల్లని క్రిందకి దింపకుండా మోస్తూ ముచ్చటలాడే మీనాక్షి అంటే ఆప్యాయత పెరిగిందామెకి.

దాన్ని మరో విధంగా అర్థం చేసుకున్నారు రంగనాధంగారూ, రాజ్యలక్ష్మమ్మాను.

'ఏమో! వయసొచ్చిన కొడుకున్నాడు. అమ్మాయంటే ఇష్టం చూపిస్తోందావిడ. అంతస్తు కేముచ్చెలెమ్మని వియ్యమందుకుంటుందేమో! మనకు మాత్రమేమిటి తక్కువ! సాంప్రదాయానికి తక్కువా — గౌరవానికి లోటా? పిల్లచూస్తే బంగారుబొమ్మ! సుగుణాల ముద్ద! పోనీ దాని అదృష్టమెలా వుందో? మనమే బయటపడి చేసుకొమ్మని అడుగుదామా — వద్దా — ?' అని గుంజాటన పడ్డారు.

తల్లితండ్రులు చేస్తున్న వూహాగానాలు అంతకుకొంత పసిగట్టింతరవాత ఎన్నడూలేని కదలిక ప్రారంభమయింది మీనాక్షిలో.

అందరాని అదృష్టం అందుతుందా — ? అన్న ప్రశ్నకు అందుతుందనే జవాబిచ్చింది ఆమె వెర్రిబాగుల మనసు.

తత్ఫలితంగా ముసుపు వెకిలి తనమనుకున్న మురళి చేష్టలు తనమీది అనురాగపు చిహ్నాలనీ, చిలిపి చూపులు ఆరాధనా భావ వీచికలనీ భాష్యం చెప్పుకుని మురిసింది. ఓరగా మలిచిన తన కటాక్ష

వీక్షణాలతో అప్పుడప్పుడూ ధన్యుణ్ణి చెయ్యటం మొదలుపెట్టింది అమాయకంగా.

* * *

శ్రావణ మాసం వచ్చింది. ఆడంగుల హడావిడి హెచ్చింది. మంగళవారం, శుక్రవారం వీధుల్లో తెరిపి వుండటంలేదు. పట్టుచీరల గరగరలూ, గంధపు పూతల ఘుమ ఘుమలూ, పచ్చిశెనగల కమ్మని సువాసనలతో ప్రతి ఇల్లూ కళకళ లాడిపోతూంది.

నవ వధూమణులకు చేతినిండా పని. కళ్ల నిండా పెట్టుకుని, చేతినిండా తోరం కట్టుకుని, వచ్చీపోయే ముత్తయిదువులకు వాయినాలందించనూ, వారి ఆశీర్వాదాలందుకోనూ — మునగానాం తేలానాం అయి అలిసిపోతున్నారు.

కామేశ్వరమ్మా, రాజ్యలక్ష్మమ్మా పేరంటాలకు వెళ్లటానికి సిద్ధమయ్యారు. పాపనెత్తుకుని వెడితే కట్టుకున్న వెయ్యిరూపాయల పట్టుచీరా నలిగి పోతుందని తటపటాయిస్తోంది కామేశ్వరమ్మ. ఏ మామూలు చీరో కట్టుకుందామంటే నలుగుర్లోనూ తను హోదా ప్రత్యేకంగా ప్రదర్శించుకునే సమయ మయ్యె ... ఉహూ తాపత్రయ పడిపోతూంది సమస్య ఎంతకీ తెగక.

ఆవిడ గుంజాటనకి లోలోపలే నవ్వుకున్నది రాజ్యలక్ష్మమ్మ. "చంటిదాన్ని మా అమ్మాయి చూస్తూ వుంటుంది లెండి. మనం వెళ్లి వచ్చాక వెడుతుందది" అని ఆవిడకొచ్చిన ఆపదకడ్డం పడింది.

తేలిక పడ్డట్టు 'అమ్మయ్య' అనుకుని, "నిద్ర పోతే ఉయ్యాలలో పడుకోపెట్టమ్మా. లేస్తే సీసాలో వున్నపాలు పట్టించేం" అంటూ అన్ని జాగ్రత్తలతో మీనాక్షికి కూతుర్నప్పగించి, పలకసర్లూ, రవ్వల ముక్కుపుడకా సవరించుకుంటూ వెళ్లింది కామేశ్వరమ్మ.

పాపాయి నాడిస్తూ కామేశ్వరమ్మగారి సావిట్లో వుండిపోయింది మీనాక్షి.

పాపాయి కాస్సేపు ఆడుకుని, మరి కాస్సేపు ఏడ్చేసి, ఆ పైని నిద్రపోయింది మీనాక్షి భుజంమీద.

"అమ్మా" అని పిలుస్తూ లోనికొచ్చిన మురళికి ఉయ్యాల వూపుతూ శ్రావణ లక్ష్మిలా సాక్షాత్కరించింది మీనాక్షి.

అనుకోని ఆ సన్నివేశానికి ఇద్దరూ తబ్బిబ్బయ్యారు.

"పేరంటానికి వెళ్లేరు. పాపాయిని చూస్తూండమంటే వుండిపోయేను" తను ఒక్కర్తీ ఇక్కడ ఎందుకున్నదో అతనికి సంజాయిషీ చెబుతున్నట్టు తలవంచి మెల్లిగా నసిగింది మీనాక్షి.

మురళి మాట్లాడలేదు. ఆమెను చూస్తూ అలాగే నిలబడిపోయాడు.

ముదురాకుపచ్చ పట్టుపావడామీద కనకాంబరం రంగు ఓణీ వేసుకుని ఆకుబొంపాల మధ్య తొంగి చూసే ముద్దమందారంలా వున్నది మీనాక్షి.

పొడుగాటి ముక్కుకి ఎర్రరాయి ముక్కుపుడకా, ఆమె ఏ మాత్రం కదిలినా ఏపరీతంగా చలించే బుట్ట లోలక్కులూ, పచ్చని మెడని కౌగలించు కుంటున్న పిల్లకాసులపేరూ, ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి.

చెంపలు కెంపెక్కగా గులాబీ పెదవుల్ని మెల్లగా కదుపుతూ, రెప్పలు వాల్చి వాలుచూపులు చూస్తున్న మీనాక్షి కణ్వాశ్రమంలో సిగ్గుల మొగ్గయి దుష్యంతుడి కళ్లబడిన శకుంతలలా అనిపిస్తోంది.

ఆట్టే సేపు అలా వుంటం అసహజమనిపించి, వెళ్లిపోడానికి ఉద్యమిస్తూ గుమ్మం వైపుగా కదల బోయింది.

తలవని తలంపుగా కలిసొచ్చిన ఈ సమయాన్ని ఎలా ఉపయోగించుకోవాలో, ఎంతవరకూ ఉపయో గించుకోవచ్చో అంచనాలు వేసుకొంటూ ఊహాలలో ఉక్కిరిబిక్కిరయిపోతున్నాడు మురళి.

"మీనా!"

ఒళ్లు 'ఝల్లు' మన్నది మీనాక్షికి. గడప దాటడానికి ఎత్తిన పాదం దానంతట అదే దిగిపోయింది. ఏదో భయం, అంతకుమించిన ఆనందం కొట్టుమిట్టాడుతున్నాయి మనస్సులో.

"ఊ" అన్నది పెదాలు తడుపుకుంటూ. బుగ్గలు రెండూ కుంకం జల్లేసినట్టు ఎరుపెక్కాయి క్షణంలో.

"వెళ్లిపోతావేం మీనా? చెల్లాయి మళ్లీ లేస్తుందేమో వుండరాదూ." అన్నాడు మురళి.

ఆ అమ్మాయి నెలాగయినా కాస్సేపు ఆపి ఆ పిల్లతోటి తన సాన్నిహిత్యాన్ని పెంచుకోవాలని అతని ఉబలాటం.

మీనాక్షికి వెళ్లాలనిలేదు. అతని సన్నిధానం ఆమెకో వింత మత్తు కలిగిస్తున్నది. దాన్ని ఒదులుకో బుద్ధి కావటంలేదు.

పేరంటానికి వెళ్లిన వాళ్లిద్దరూ అప్పుడే తిరిగి వచ్చేసే ప్రమాదం అంతగాలేదు. ఎందుకంటే నలుగురాడవాళ్లు ఒకచోట చేరితే బాహ్య ప్రపంచాన్ని మరిచి, సంభాషణలోపడి గంటలు నిముషాలుగా దొర్లించేస్తుంటారు.

ఇక కామేశ్వరమ్మ వుందంటే తను స్థాయీ, స్టేటస్సూ చాటుకోటానికి ఇంతకంటే మంచి సందర్భం మళ్లీ మళ్లీ దొరకటం దుర్లభం కాబట్టి అంత తొందరగా లేవదావిడ.

ఆ సంగతి మీనాక్షికి బాగా తెలుసును.

మురళి ఉండమన్నాడు, మీనాక్షికి వుండాలని వున్నది. 'రోగి పాలు కోరింది — వైద్యుడూ పాలే చెప్పాడు.' ఇద్దరి కోరికా ఒకటయినప్పుడు ఇక అడ్డేమున్నదీ! ?

పేము కుర్చీలో ముగ్ధలా ఒదిగి కూర్చున్న మీనాక్షిని తన్మయంగా చూశాడు మురళి.

ఎంతలేసి మూగనోము పట్టినవాళ్లనీ మాటల్లోకి దించడం మురళికి ఉగ్గుపాలతో నేర్చుకున్న విద్యే.

అయినా ఎవరి నేవిధంగా బుట్టలో పెట్టాలా అన్నది కాస్త జాగ్రత్తగా పరిశీలించాలిసిన విషయం. అందులోనూ మురళి సిద్ధహస్తుడే.


'తన ఎదురుగుండా కూర్చున్న ఈ లేడికూన లాంటి పిల్లని మచ్చిక చేసుకోవాలంటే మామూలు చౌకబారు ప్రేమ పాఠాలు చదివితే లాభంలేదు. తనమీద పూర్తి విశ్వాసాన్ని కలిగించే టంకసాడి లాంటి మాటల్నే ఏరివాడాలి.'


ఆమె ఎదురుగా మరో పేముకుర్చీ జరుపు క్కూర్చుని మధ్యనున్న టీపాయ్‌మీది ఫ్లవర్‌వాజ్‌లోని గన్నేరుపూలు వేళ్లతో సవరిస్తూ ఉపక్రమించాడు.

"విన్నాక విషయం అడగాలని ఆపాను. నీ అభిప్రాయం సూటిగా చెప్పాలి మరి" ఒక్క క్షణం ఆమె జవాబు కోసం ఆగాడు.

మీనాక్షి మనస్సు మనస్సులో లేదు. ఆలోచనా ధోరణి తెగిపోయింది.

తిరిగి ఆరంభించేడు మురళి. "మావాళ్లకి నిన్ను కోడల్ని చేసుకోవాలని ఉన్నట్టుంది. మొన






వారెవ్వా! వహ్వా!
ఇదేమరి గోల్డ్‌స్పాటింగ్ రోజు!
I am
Don't think...
just
గోల్డ్‌స్పాటింగ్‌తో వహ్వా...
మజాయే మజా!
TRIKAYA GS 2 82 TEL

నన్నడిగారు — "నీ కిష్టమేనా ?" అని. చందమామ ఒరిగి ఒడిలోకి వస్తానంటే ఒద్దనే మూర్ఖు డుంటాడా? ఇష్టమే అన్నాను. మరి నీ సంగతో...? నేనంటే ఇష్టమేనా నీకు ? రేపు — ఆఫ్‌కోర్స్... రేపంటే రేపు కాదనుకో... మావాళ్లు మీవాళ్లతో సంప్రదింపులకి రావచ్చు. వాళ్ల చాటుదానివి కాబట్టి నీ కిష్టమైనా కాకపోయినా ఊకొట్టి తలూపేస్తా వేమోనని నా భయం. నీకు మనస్ఫూర్తిగా నేనంటే ఇష్టమేనని నీ ముఖతా వింటే నాకు సంతృప్తి" అన్నాడు వత్తిపలుకుతూ.

తిరుగులేని అస్త్రం ప్రయోగించాడు మురళి; అమోఘంగా పనిచేసిందది.

'తన ఊహలు గాలిమేడలు కావు. తను కనే కలలు కల్లలు కావు.' మీనాక్షి వదనంలో దరహాసం విరిసింది.

ఆ పిల్ల వణికే పెదవులమీది మాటల కందని భాషని స్పష్టంగా చదువుకున్నాడు మురళి. 'ఆమె మనస్సిప్పుడు పూర్తిగా తన కనుకూలంగా వుందను కోడంలో పొరపాటు లేదు.'

ఆ అదను చూసుకుని తన చమత్కారపు సంభాషణతో విజృంభించాడు మురళి.

కాస్సేపటిలో కావలిసినన్ని కబుర్లు చెప్పాడు; నవ్వాడు; నవ్వించాడు.

"సిగ్గుపడుతూ నువ్వు నవ్వినప్పుడు నీ బుగ్గ మీది చొట్ట మహా అందంగా వున్నదన్నాడు; నీ గడ్డం కింది నొక్కుమీద కవిత్వం చెప్పొచ్చు నన్నాడు; నీ పెదవి విరుపులో మతులు పోగొట్టే మంత్రమున్నదన్నాడు; నున్నటి నీ బుగ్గల అద్దాలలో నీడలు చూసుకునే భాగ్యం కోసం ఏవైనాసరే తృణం కింద వదిలెయ్యవచ్చునన్నాడు; స్వర్ణప్రతిమలాంటి నువ్వు దొరకటం నా అదృష్టమన్నాడు."

తన సౌందర్య ప్రశంసకి ఏ తరుణి మనసు పులకించదు ? పరువపు ఉరవడిలో వున్న ఏ కన్నెపిల్ల వశం కాదు — ఆ తియ్యటి వాక్యాలకి ?

అందునా తన కలల్లోని రాకుమారుడిగా ఊహిస్తున్నవాడి నోటంట వినిపిస్తూంటే — మీనాక్షి శరీరం వివశమై తేలిపోయింది.

కానీ ఎంతోసేపు ఆ మాధుర్యాన్ని అనుభవించే వీలులేదప్పుడు. ఎవరికీ ఏ అనుమానం రాకుండా వుండేందుకు, పెద్దవాళ్లిద్దరూ ఇంటికి రాకుండానే మళ్లీ బైటకు వెళ్లిపోడానికి లేచేడు మురళి.

వెళ్లేముందు వీలుచూసుకుని అప్పుడప్పుడూ కలుసుకుందామని నిర్ణయించుకున్నారు ఇద్దరూ.

అల్లా కలిసిన స్నేహాన్ని మరి తెగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త పడుతుండేవాడు మురళి.

రాజ్యలక్ష్మమ్మా, కామేశ్వరమ్మా కలిసి ఏ కోవెలకో, ఏ సత్సాంగానికో వెడదామనుకుంటు న్నట్టు ముందుగా ఏ కాస్త ఉప్పు అందినా, వాళ్లు వెళ్లే సమయానికి ఇంట్లో వుండేవాడు కాదు.

రాజ్యలక్ష్మమ్మ మీనాక్షిని ఇంటిక్కావలాగా వుంచి వెడతారని తెలుసు; తను ఇంట్లో వున్నట్టు తెలిస్తే ఆ పిల్లని వుంచరని తెలుసు; అందుకనే ఎత్తుకు పైఎత్తు వేసేవాడు.

వాళ్లటు వెళ్లనిచ్చి తను ఇంట్లో ప్రత్యక్ష మయ్యేవాడు. పెరట్లో జేరి, ఆకు సంపెంగచెట్టు

కా లం క రి చా క

కిందనో, నూతిగట్టుమీదో మీనాక్షితో భేటీ వేస్తుండేవాడు.

అమృతపు సోనల్లాంటి అతని పలుకుల ఎరలు చవిచూచిన మీనాక్షికి, అతడు పరాయివాడనిగానీ, తమ ఈ చెలిమి తప్పు పననిగానీ అనిపించేదేకాదు.

సాలెగూడులాంటి మురళి పథకంలో అమాయి కంగా చిక్కుకుంటూ, 'జీవితాలని పెనవేసుకోబోయే మేము ముందుగా మనసులు కలబోసుకోడంలో తప్పు లేద'ని గాఢంగా నమ్మేది

ఆ విధంగా వృద్ధి అయిన వాళ్ల పరిచయం, పరస్పరం చిరునవ్వులూ, ప్రియోక్తులూ దాటి మరో అడుగు ముందుకు వేసింది.

* * *

ఆవాడు 'వెంకటేశ్వర వైభవం' సినిమాకు బయలుదేరారు కామేశ్వరమ్మా, రాజ్యలక్ష్మమ్మాను.

చాలా పాతది ఆ సినిమా. తండ్రితో కలిసి అప్పటికే ఆ చిత్రాన్ని చూసివుండటంవల్ల తను రానన్నది మీనాక్షి.

పెందలాడే వంట ముగించుకుని ఆరు గంటలకే ఇల్లు వదిలారు ఆ ఇద్దరూ.

రంగనాథంగారు అలా గీతా భవనందాకా వెళ్లొస్తానని చెప్పి వెళ్లిపోయారు.

ఆయన వెళ్లిన పది నిమిషాలకల్లా ఎక్కణ్ణించో ఊడిపడ్డాడు మురళి.

చల్లని వెన్నెట్లో నూతి చప్టామీద చాప వేసుక్కూర్చుని వెన్నెల వెలుగులో సన్నజాజులు మాల కట్టుకుంటున్నది మీనాక్షి.

మురళిని చూసి సన్నగా నవ్వింది ఆ వెన్నెల్లాగే. ఆమెకు పువ్వులందిస్తూ తనూ చాపమీద కూర్చున్నాడు మురళి.

మబ్బుతునక లేని ఆకాశంలో శుక్లపక్ష చంద్రుని సోయగాలూ, విరబూసిన వైట్ క్వీన్ వెదజల్లే పరిమళాలూ మైకాన్ని కలిగిస్తున్నాయి. ఆ వాతావరణ ప్రభావానికి లొంగిపోయి మాటలు కరువయినట్టు మౌనంగా వున్నారిద్దరూ.

పువ్వులందిస్తున్నప్పుడు అప్రయత్నంగా మీనాక్షి వేళ్ల కొనలు తగిలి మురళిలో విద్యుత్ పుట్టిస్తూ, ఇంత కాలమూ జోకొడుతున్న కోరికల్ని రెచ్చ గొట్టింది. అతనిలో చిత్రమైన సంచలనం రేగింది. కళ్లలో వుద్విగ్నత పాకింది.

మాల కట్టడం ముగించి జడలో తురుముకో బోతున్న మీనాక్షి భుజాలమీద రెండు చేతులూ వేసి దగ్గరకు లాక్కున్నాడు మురళి "మీనా" అంటూ.

అతని స్పర్శతో మీనాక్షి శరీరం అనిర్వచనీయ మైన ఆనందంతో వివశమైపోయింది. ఏదో వల్లమాలిన సుఖమనుభవిస్తున్నట్టు కళ్లు అరమూతలు పడ్డాయి.

తానేమవుతున్నదో తెలియని స్థితిలో, "ఊ" అన్నది పరవశంగా.

మురళికి పూర్తిగా తెగింపు వచ్చేసింది.

ఆమె నడుముచుట్టూ చేతులు బిగించి దగ్గరగా అదుముకున్నాడు. పెదాలు పదే పదే ముద్దాడాడు. ఆమెను వివశత్వంతో ముంచి పూర్తిగా ఆక్రమించుకోబోయాడు

అంతటి తన్మయత్వంలోనూ అజ్ఞాతంగా వున్న శక్తి ఏదో ప్రేరేపించినట్టయి, ఎలాగో "ఇప్పుడు కాదు... ముందు మన పెళ్లి... తరవాత మీ ఇష్టం..." అన్నది. అనడమేగానీ ఆమె మాటలలో వ్యతిరేకత అంతగా లేదయ్యో. అప్పటికే మురళి ఆమె మాటలు వినిపించుకునే స్థితిని దాటిపోయాడు కూడా.

కలిసొచ్చిన అవకాశాన్ని కాలదన్నుకునేంత మూర్ఖుడు కాదు మురళి.

"నువ్వు నా సుందర స్వప్నానివి; నా కలల్లోని అందాల రాకుమారివి; నువ్వు...నువ్వు...నా..." ఏవేవో పొగడ్తలు; ఇంకేవేవో వాగ్దానాలు; కన్నెపిల్లను ముగ్గులోకి దింపేముందు, అలాటి రసపట్టులో అందరు మగమహారాజులూ సర్వసాధారణంగా ప్రయోగించే నయగారపు పలుకులకే మరింత తేనే చక్కెరా కలబోసి తియ్యగా ఆమె చెవుల్లో ఊదుతూ ఉపాయంగా తనదాన్ని చేసుకున్నాడు.

అడపాతడపా వంటరి సమయం చిక్కినప్పుడల్లా మాయమాటలతో మీనాక్షిని లొంగదీసుకుంటూ వస్తున్నాడు మురళి.

మురళి వాక్చాతుర్యానికి లోబడిపోయిన ఆమెకు అతని సమక్షంలో తన భవిష్యత్ గురించి ఏవిధమైన సందేహమూ కలిగేది కాదు.

పెళ్లి మాటెత్తినప్పుడల్లా "ఇదిగో మా నాన్న గార్కి పని రద్దీ రోజులు ఆయనికి కాస్త వెసులుబాటు కాంగానే మీ దగ్గరకు తాంబూలాలు పుచ్చుకుందుకు వస్తారట. ఇక మనకు ఇష్టా రాజ్యమే." అంటూనో, "మూఢమిట కదా — ఈ నాలుగు రోజులూ గడిచేదాకా మనకీ చాటు మాటు తప్పదు." అంటూనో అతికినట్టు సమాధానం చెబుతూ ఆమె ధ్యాసను మరో విషయం మీదికి మళ్లించేవాడు తెలివిగా.

(ఇంకా వుంది)

'జీవనస్మృతులు'

శూన్యంలో నిల్చొని
'ఆశయాల వలల్ని' విసురుతున్నాను
'కలల కాసారం'లోకి
కోకొల్లలుగా వచ్చిపడుతున్నాయి 'ఆశల గండెలు'
చిక్కినట్టేచిక్కి చేజారిపోయే 'నిరాశాదొందులు'
చుట్టూ కలదిరుగుతున్నాయి 'పెనుకోర్కెల తిమింగలాలు'
కాలుజారితే చుట్టిముంచేసే 'తిమిర గుండాలు'—
చివరికి నా వలలో కాలీగుల్లలు, చిల్లరపెంకులు—
బ్రతుకు పరిధిలో నాకు మిగులుతున్న జీవనస్మృతులు.

—— సుహాసిని

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



జి. ఆర్. ఎస్* కలిగిన
క్రొత్త ప్రెస్టీజ్ ఒక్కటే అత్యంత
భద్రమైన ప్రెషర్ కుక్కర్
క్రొత్త
ప్రెస్టీజ్
జి ఆర్ ఎస్ అంటే ఏమిటి?
గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఒక విశిష్టమైన నమూనాలో రూపొందించబడింది నీరు మరగబెట్టడం ఎంతో నిరపాయకరమో, ఈ సాధనంతో కూడిన ప్రెషర్ కుక్కర్‌తో వంటచేయడం కూడా అంత నిరపాయకరం ప్రెషర్ కుక్కర్ మూతలో ప్రత్యేకంగా అమర్చబడిన రంధ్రంద్వారా, గేస్కెట్ అపాయకరమైన స్థితిని చేరిన ఆవిరి ఒత్తడిని అత్యంత భద్రంగా వదలివేస్తుంది జి ఆర్ ఎస్ అమర్చడంవల్ల 'క్రొత్త ప్రెస్టీజ్' పూర్తి భద్రతగల ఏకైక ప్రెషర్ కుక్కర్‌గా తీర్చి దిద్దబడింది
Patent pending
గేస్కెట్ రిలీజ్ సిస్టమ్
Prestige
PRESSURE COOKER
Cook a whole meal in minutes
100% భద్రత
అది ఎలా పనిచేస్తుంది?
వంట త్వరగా పూర్తవడానికి ప్రెషర్ కుక్కర్లన్నీ ఆవిరినే ఉపయోగించుకుంటాయి కొన్ని సమయాలలో కుక్కర్ లోపల ఆవిరి ఒత్తడి అవసరానికి మించి ఉంటుంది సాధారణ పరిస్థితులలో ఈ ఆవిరి ఒత్తడి కుక్కర్ మీది వెయిట్‌వాల్వ్ రంధ్రం ద్వారా బయటకు పోతుంది అయితే, ఆహార పదార్థాలచే ఈ రంధ్రం కప్పివేయబడినప్పుడు కుక్కర్ ప్రేలిపోయే ప్రమాదం ఉంటుంది
'క్రొత్త ప్రెస్టీజ్'లో ఎప్పుడైనా ఆవిరి ఒత్తడి అధికమైనప్పుడు ప్రెషర్ కుక్కర్-మూతలో అమర్చబడిన జి ఆర్ ఎస్ రబ్బర్ గేస్కెట్‌ను సాగేలా చేసి అధిక ఒత్తడిని అంతర్ముఖంగా, భద్రంగా వదలివేస్తుంది.
జి ఆర్ ఎస్ ఎందుకు అవసరం?
మీరు సేఫ్టీ ప్లగ్‌ను మార్చవలసి వచ్చినప్పుడు మీకు నకిలీది లభించవచ్చు అవి అత్యవసర సమయాలలో సరిగా పనిచేయదు దురదృష్టవశాత్తు, సేఫ్టీ ప్లగ్ నకిలీదో, అసలైనదో మీరు గుర్తించలేరు. ప్రమాదాన్ని ఎందుకు కొనితెచ్చుకోవాలి? జి ఆర్ ఎస్ ఎన్నడూ విఫలంకాదు.
మామూలుగా వంటచేసే పద్ధతిలో జి ఆర్ ఎస్ జోక్యం ఉండదు.
ఉండనే ఉండదు. అందులో మార్చడానికి ఏమీలేదు. రబ్బర్ గేస్కెట్ ఆవిరిని వదలి పెట్టగానే మీరు చేయవలసిందల్లా శుభ్రంచేసి ఒక స్పూన్ సహాయంతో యథాస్థానానికి త్రోయడం మాత్రమే. తరువాత వెయిట్‌వాల్వ్ రంధ్రాన్ని శుభ్రంచేసి కుక్కర్ వాడండి
చిన్నపిల్లలు సైతం నిర్భయంగా వాడగలిగే భద్రమైన కుక్కర్ — అదే గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన "క్రొత్త ప్రెస్టీజ్".
* గేస్కెట్ రిలీజ్ సిస్టమ్
ttk తయారి.
Prestige
ప్రెస్టీజ్ . . . భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు
maa(s) TTP 3 Tel b 82



సినిమా విశేషాలు

-జి. వి. జి.

నివురు గప్పిన నిప్పులో పులిరాజు – వెంకటనర్సు

పులిరాజు (నాగేష్) పంగల కర్రతో పిట్టలను తోలుతూ, చింతచెట్టు కాపలా కాస్తున్న వాడల్లా చెట్టుమీద వాలిన ఓ పిట్టను చూసి, ''ఏయ్, నిన్నే! చింతపండు కిలో పదిరూపాయలు అమ్ముతూంది, అక్కుపక్షుల్లారా! మీరిలా తింటూ ఉంటే నా లాభం గూబకంటి, వేలం పాటలు మాని – ముష్టి పాటలు పాడాలి. లెయ్, లెయ్ అక్కడ్నుంచి!'' అంటూ అరిచాడు.

అప్పుడే అక్కడికి వచ్చి, బండమీద కూర్చున్న వెంకటనర్సు (శ్రీలక్ష్మి) భయంతో లేచింది. ఆమెను అప్రయత్నంగా చూసి, ''లేవమన్నది మిమ్మల్ని కాదు; చెట్టుమీద ఉన్న పిట్టల్ని...ఆహా! దేవకన్యలా ఉన్నారు. మీది ఏ లోకం?'' అంటూ పులిరాజు లొట్టలు వేశాడు.

''మద్రాసులో మీనంబాకం. మా అక్కగారి ఇల్లు వెతుక్కుంటూ వచ్చాను,'' అంది వెంకటనర్సు.

''ఎవరు మీ అక్క?''

''తిక్క తాయారంటారు.''

''ఎవరు మీ బావగారు?''

''కుందేళ్ళ కోటయ్యగారు.''

''ఓహో! కె.కె. టయ్యా...ఎస్ఎస్.ఎల్.సి.''

''ఆఁ! వారు మీకు తెలుసా? ఇల్లెక్కడ?''

''అదుగో – అదే. ఆఁ ... మాటలోపడి అసలు విషయం అడగడానికి మర్చిపోయాను. మీ భర్తగారు ఏం చేస్తూంటారు?''

''అసలు ఉంటేగా ఏమైనా చెయ్యటానికి?''

''అరే! అంత చిన్న వయసులోనే పోయారా?''

''అసలు వస్తేగా పోవటానికి? నాకింకా కల్యాణ గడియ తోసుకురాలేదు. ఆ పనిమీదే వచ్చాను. ఎవడో ఒకడితో తాళి కట్టించుకోందే ఈ ఊరు వదలి పోదలచుకోలేదు.''

''పది రోజులుంటారుగా? మీ పని నేను పూర్తిచేసి పెడతాను. ముందు మీ సామాను మోసుకొస్తాను,'' అంటూ ఆమె పెట్టె, మరచెంబు తీసుకున్నాడు పులిరాజు.

''ఎంత మంచివారూ! మీ పేరు?'' అంది వెంకటనర్సు. అతను ''పులి'' అని చెప్పగానే ఆమె కిలకిలా నవ్వింది.

''ఏంటండీ ఇది! నా పేరు వినంగానే అందరూ భయపడతారు. మీరేంటి నవ్వుతున్నారు?''

''మా మద్రాసులో పులి అంటే, చింతపండని అర్థం.''

''ఓహో! మీ పేరు?''

''నర్సు.''

''ఏ ఆసుపత్రిలో?''

''ఆ నర్సు కాదండీ ... వెంకటనర్సు.''

''చాలా బాగుంది.''

''ఏమిటి? నా పేరా?'' అంటూ పులిరాజుకు చెయ్యి అందించింది వెంకటనర్సు.

''కాదు; మీ చెంబు. రండి – పోదాం. అరే! పరిచయమైన పది నిమిషాలకే చెయ్యిస్తున్నారే!''

''ఏమీలేదు: ఇదివరకు ఒకడిలాగే సామాను మోసుకొస్తానని పారిపోయాడు. ఎందుకైనా మంచిదని ముందు జాగ్రత్త కోసం చెయ్యి పట్టుకున్నాను.''

''అబ్బా! ఎంత ముందు జాగ్రత్త! ఎంత ముందు జాగ్రత్త!'' అని మురిసిపోతూ నడక సాగించాడు పులిరాజు.

'ఇల్లాలి కోరికలు'లో శోభన్‌బాబు, జయసుధ





'జస్టిస్ చౌదరి'లో ఎన్. టి. రామారావు,అరుణ

కృష్ణ, జయప్రద, శివాజీగణేశన్ ముఖ్యపాత్రలు ధరించిన విశ్వశాంత్ మూవీస్ ''నివురు గప్పిన నిప్పు'' చిత్రాన్ని కె. బాపయ్య దర్శకత్వంలో ఎ.ఎల్. కుమార్ నిర్మించారు. భమిడిపాటి మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, వెంకట్ ఛాయ, కె. ఎల్. ధర్ శిల్పం, కోటగిరి వెంకటేశ్వర రావు కూర్పు నిర్వహించారు.

కదిలింది మహిళా లోకం

''మురళీమోహన్, శ్రీధర్, నూతన్‌ప్రసాద్, గోకిన రామారావు, మాడా, సంగీత, రాజ్యలక్ష్మి, కవిత, అత్తిలి పాప నటిస్తారు,'' అన్నారు డాక్టర్ రంగారావు. ఈయన లోగడ ''మినిష్టర్ మాలక్ష్మి'' చిత్రానికి దర్శకత్వం నెఱపారు. ఇప్పుడీయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జి. రవీంద్రకుమార్ నిర్మించే రవికిరణ్ ఫిలిమ్స్ ''కదిలింది మహిళా లోకం'' చిత్రం షూటింగ్ మే మాసాంతంలో రాజమండ్రిలో ప్రారంభమవుతుంది. బొర్లపూడి కథ, దాసం గోపాలకృష్ణ మాటలు రాశారు. రమేష్ నాయుడు సంగీతం, జి. కె. రాము ఛాయ, రవి కూర్పు, శాయికుమార్ శిల్పం నిర్వహిస్తారు.

చలాకీ చెల్లెమ్మ

''అక్కాచెల్లెళ్ళుగా ద్విపాత్రలు నిర్వహించే గీత చేసే కరాటే ఫైట్స్ అదనపు ఆకర్షణ... చెల్లెల్ని ఓ అన్న ప్రేమిస్తే, అక్కను తమ్ముడు ప్రేమిస్తాడు. దాంతో కథలో ఎన్నో మలుపులు,'' అన్నారు దర్శక నిర్మాత, ఛాయాగ్రాహకుడు జానకిరాం. ఈయన రూపొందించే శ్రీరాం ఫిలిమ్స్ ''చలాకీ చెల్లెమ్మ''లో మురళీమోహన్, ప్రభాకర రెడ్డి, మోహన్, సారధి, పుష్పలత, హలం వగైరా తారాగణం. మాటలు, పాటలు గోపీ రాశారు. రమేష్ నాయుడు, బి. ఎస్. కృష్ణ సంగీత శిల్పదర్శకులు.

డి. రామానాయుడు నిర్మించే చిత్రాలు

“దేవత” : “ఏప్రిల్ 25 నుంచి మే 5వరకు మద్రాసులో జరిగిన రెండవ షెడ్యూల్‌లో ఒకపాట, కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించాం,” అన్నారు సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి. రామానాయుడు. కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించే “దేవత” చిత్రంలో శోభన్‌బాబు, శ్రీదేవి, జయప్రద, మోహన్‌బాబు, రావు గోపాలరావు, వాగేష్, సారథి, నిర్మల, రమాప్రభ, పుష్పలత, మమత పాత్రధారులు. సత్యానంద్, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, ఎస్. కృష్ణారావు, బి. గోపాల్ మొహియుద్దీన్ తెరవెనుక కృషి చేస్తున్నారు.

ఆగస్టు 15న ప్రారంభమై, జనవరి 14న విడుదలయ్యే మరో చిత్రంలో కృష్ణ, శోభన్‌బాబు, శ్రీదేవి, జయప్రద ప్రధాన పాత్రధారులు. పరుచూరి సోదరులు సంభాషణలు సమకూరుస్తారు. కె. బాపయ్య దర్శకుడు.

డి. రామానాయుడు తమిళంలో నిర్మించిన “తని కాట్టు రాజా” చిత్రాన్ని డి. సురేష్‌బాబు తెలుగులో “గ్రామ కక్షలు” పేరున సురేష్ కంబైన్స్ పతాకంలో రూపొందిస్తున్నారు. రజనీకాంత్, శ్రీదేవి, శ్రీప్రియలతో గుహనాథన్ దర్శకుడు. ఇళయరాజా సంగీత దర్శకుడు.



“మా తదుపరి చిత్రంలో నువ్వే హీరోయిన్ అన్నాడా ? తన దగ్గరకొచ్చే ప్రతి ఆడపిల్లతోనూ అట్లాగే అంటాడు !”

“కలలు కనే కళ్ళు”


“మద్రాసులోనే ఒకే షెడ్యూల్లో పూర్తి చేస్తాం,” అన్నారు ఎం. బాలు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ముప్పాళ సాంబశివరావు నిర్మించే శ్రీ అన్నపూర్ణ మూవీస్‌వారి ఈ చిత్రం షూటింగ్ ఏప్రిల్ 19న మొదలైంది. మద్రాసులో ఒకే షెడ్యూల్లో పూర్తయ్యే ఈ చిత్రంలో చంద్రమోహన్, ప్రతాప్‌పోతన్, నూతన్‌ప్రసాద్, ప్రసాద్‌బాబు, హరిబాబు, సాక్షి రంగారావు, ముచ్చెర్ల అరుణ, మేనక, రమాప్రభ, నిర్మల నటిస్తున్నారు. కాశీ విశ్వనాథ్ సంభాషణలకర్త. వేటూరి, ఆరుద్ర, గోపి గీతాలకు శ్యామ్ స్వరకల్పన చేశారు. హరిబాబు ఛాయ, శ్రీహరి శిల్పం, రాజా కూర్పు, ఎం. వెంకటేశ్ ప్రొడక్షన్, రామకృష్ణ — సుబ్రహ్మణ్యం సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

శ్రీకర్ ప్రొడక్షన్స్ రెండవ చిత్రం

“చిరంజీవి, రాధిక నాయకా నాయికలు. మా మొదటి చిత్రం ‘చట్టానికి కళ్ళు లేవు’లో పనిచేసిన డైరెక్టర్ ఎస్. ఎ. చంద్రశేఖర్, ఇతర సాంకేతిక నిపుణులే మేము అక్టోబర్‌లో ప్రారంభించే రెండవ చిత్రానికి కూడా పని చేస్తారు,” అన్నారు నిర్మాత వంకినేని సత్యనారాయణ, అట్లూరి పూర్ణచంద్రరావు సమర్పించే మరో చిత్రమిది.

‘నివురుగప్పిన నిప్పు’లో శివాజీగణేశన్, కృష్ణ, జయప్రద





'విశ్వజ్యోతి'లో కమలహాసన్



'టింగు రంగడు'లో జయమాలిని

సినిమా

టింగు రంగడులో శకుని లాంటి మామయ్య

రంగడు (చిరంజీవి) వంక భూపతి (నాగభూషణం) ఎగాదిగా చూసి, "సిగరెట్టు తాగుతావా ?" అడిగాడు.

"నో—థాంక్యూ", అన్నాడు రంగడు.

"వెరీగుడ్! ఏమిటి వెతుకుతున్నావ్ ?"

"అబ్బే – ఏం లేదు, సార్... ఇక్కడ పెద్దమనుషులు ఎవరున్నారా అని."

"వేళాకోళం మానేసి నిజం చెప్పు. నువ్వెవరు? ఎక్కడ్నుంచొచ్చావు ?"

"నువ్వు ఎక్కడ్నుంచొచ్చావో నేనూ అక్కడ్నుంచే వచ్చాను. కాకపోతే – మనుషుల తేడా."

"అతి తెలివి కట్టిపెట్టి – నువ్వు ఎక్కడ పుట్టావో చెప్పు."

"నేను ఎక్కడ పుట్టావంటే – ఆ నులక మంచంమీద పుట్టాను... నీమీదొట్టు. మా అమ్మ నీ గురించి ఎప్పుడూ చెప్తుండేది, మామయ్యా!"

"రేయ్ – రేయ్! వరసలు కలిపి మస్కా కొట్టాలని చూస్తున్నావా ?"

"మస్కా కాదు, మామయ్యా! నీ చెల్లెలు లాంటి మా అమ్మ నాకు ఏం చెప్పిందో తెల్సా ? 'ఒరేయ్, రంగా! నీకు శకుని లాంటి మామయ్య ఒకడు ఉన్నాడు' అని."

"షటప్! ముక్కుమీద గుద్దుతాను."

"ఆ... ఫర్వాలేదు. ఎంతైనా మేనమామవి కదా ? ఇప్పుడు ముక్కుమీద గుద్దినా – రేపు పెళ్ళి సమయంలో నా కాళ్ళు కడిగి, నీ కూతుర్నిచ్చి పెళ్ళి చేస్తావు కదూ ?"

"అరేయ్! నీ కాళ్ళు కడిగి నా పిల్లనివ్వడం కాదు; నీ జీవితానికి శ్రీకారం చుట్టి శుభం పలికిస్తాను జాగ్రత్త!"

"అహా! గుడ్, మై డియర్ డూప్లికేట్ అంకుల్! నీకు ఎ టు జడ్ – ఒన్ టు ఆల్ – అన్నీ తెలుసని, నాచేత ఏదేదో వాగిద్దామనుకున్నావు కదూ ? నేనిక్కడికొచ్చింది మా నాన్నగార్ని కలుసుకోడానికే కాదు; మా ఇంటికి పట్టిన శనిగ్రహాలను తరిమివేయడానికి కూడా వచ్చాను. గుర్తుంచుకో!" అంటూ రంగడు విసురుగా వెళ్ళిపోయాడు.

"వీడెవడురా వీడు ? నా పీకలమీదికి మంగలి కత్తిలాగ తయారయ్యాడు ? వీడ్ని గురించి మామూలుగా ఆలోచిస్తే లాభంలేదు. మందు కొట్టి ఆలోచిద్దాం," అంటూ భూపతి టీపాయ్ మీదున్న మందుసీసా, గ్లాసు అందుకున్నాడు.

'పెళ్ళీడు పిల్లలు'లో సుమలత, సంగీత




తాతినేని ప్రకాశరావు నిర్మించే అనిల్ ప్రొడక్షన్స్ "టింగు రంగడు" చిత్రానికి తాతినేని ప్రసాద్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.

బాబూ ఆర్ట్స్ "ఇల్లాలి కోరికలు"

"మే 4 నుంచి 15 వరకు జరిగిన రెండవ షెడ్యూల్‌లో ఇంటీరియర్ వర్క్ చాలా భాగం పూర్తయింది," అన్నారు అట్లూరి పూర్ణచంద్రరావు. ఈయన సమర్పణలో "ఇల్లాలు" అనంతరం జి. బాబు నిర్మించే "ఇల్లాలి కోరికలు" చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, నిర్మల, బేబి వంశీకృష్ణ ఆదిగాగల వారున్నారు. ఉషశ్రీ కథకు పరుచూరి సోదరులు సంభాషణలు రాశారు. చక్రవర్తి సంగీతం, గోపాల్‌రెడ్డి ఛాయ, సాయికుమార్ శిల్పం, కృష్ణస్వామి – బాలు కూర్పు, ఎస్. సురేష్‌కుమార్ సహకార దర్శకత్వంతో జి. రామమోహనరావు దర్శకుడు.

"చూపులు కలిసిన శుభవేళ"

"వినోదాత్మకమైన ప్రేమ కథ," అన్నారు ఎం. రోసిరాజా. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహించే శ్రీ సజని చిత్రవారి పై చిత్రంలో చంద్రమోహన్, శరత్‌బాబు, అరుణ, కవిత ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. పైడిపల్లి రవీంద్రబాబు రచన, రాజన్–నాగేంద్ర సంగీతం, హరి అనుమోలు ఛాయ, సత్యం కొల్లి కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే రాజా కొసరాజు "మే 30 న మొదటి పాట రికార్డ్ చేస్తాం. జూన్ 1 నుంచి 14, జూలై 10 నుంచి వెలాఖరువరకు జరిగే రెండు షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తవుతుంది," అని తెలియజేశారు.


THE MOST CONTROVERSIAL FILM OF THE YEAR
తాళిబొట్టూ, కాలిమట్టే
కళ్యాణ గుర్తు!
కన్నీటిబొట్టూ, గుండె మంటా
మరిదేనికి గుర్తు?
శ్రీ క్రాంతి చిత్ర
ఇది పెళ్ళంటారా!
నిర్మాత క్రాంతికుమార్ దర్శకత్వం: విజయ భాస్కర్
మాటలు సత్యానంద్ సంగీతం చక్రవర్తి కెమెరా వెంకట్
THARAKHA PRABHU ADS.
S.N.A.P.- వి.యం.సి

సినిమా

మొండి ఘటం

''ఏప్రిల్ 9 నుంచి నెలాఖరు వరకు గుంటూరు పరిసర ప్రాంతాలలో షూటింగ్ ముగించాం,'' అన్నారు దగ్గుపాటి భాస్కరరావు. ఈయన రాజాచంద్ర స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో నిర్మించే అనంతలక్ష్మి ఇంటర్నేషనల్‌వారి పై చిత్రంలో చిరంజీవి, రాధిక, సత్యనారాయణ, గుమ్మడి, ఈశ్వరరావు, ప్రసాద్‌బాబు, రావి కొండలరావు, రాళ్ళపల్లి, అన్నపూర్ణ, సుశీల, చందన పాత్రధారులు. చెంగయ్య ఛాయ, సత్యం సంగీతం, రంగారావు శిల్పం, మార్తాండ్ కూర్పు, తార నృత్య దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

రాశీ మూవీస్ చిత్రాలు


''పన్నీరు పుష్పాలు'' చిత్రాన్ని నిర్మించిన ఎం. నరసింహారావు తెలుగులో మరో చిత్రాన్ని ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో త్వరలో ప్రారంభిస్తారు.



రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి దగ్గరనుంచి నర్గీస్‌దత్ అవార్డుని అందుకుంటున్న 'సప్తపది' నిర్మాత శ్రీ భీమవరపు బుచ్చిరెడ్డి.

''నాకు సైరాబాను తల్లిలాంటిది''
దిలీప్‌కుమార్ ద్వితీయ కళత్రం - ఆస్మా వివరణ

బొంబాయి 48, పాలిహిల్స్‌లోని లంకంత భవంతిలో దిలీప్‌కుమార్ సోదర సోదరీమణులతో భారంగా కాలం గడుపుతోంది ఆస్మా. ''నీ చంద్రబింబంలాంటి వదనంచేత ఆకర్షితుడ్నయ్యాను,'' అని దిలీప్‌కుమార్ వర్ణించిన ఆమె వదనం ఇప్పుడు వాడిపోయి ఉంది. గద్గద స్వరంతో ఆమె అందిలా: ''నేను గొప్ప కుటుంబానికి చెందినదాన్ని. గ్లామర్‌కు లొంగిపోయానని ఒప్పుకోక తప్పదు. 1974 జనవరి 25 న తొలిసారిగా దిలీప్‌సాబ్‌ను హైదరాబాద్‌లోని మా ఇంట్లో చూశాను. ఆ తర్వాత కూడా అడపాదడపా వచ్చేవారు. క్రమక్రమంగా ఆయన నా పిల్లల పట్ల అభిమానాన్ని పెంచుకున్నారు. నా పిల్లలకు కూడా ఆయనపట్ల వల్లమాలిన ప్రేమ అంకురించింది. ఆయన తరచు హైద్రాబాద్‌కు ఏదో నెపంమీద రావడం కేవలం నా కోసమేనేమో అని నాకు అనిపించకపోలేదు. ఒక రోజు హాలులో మేమిద్దరమే ఉన్నప్పుడాయన ''కామినీకౌశల్ తర్వాత నా హృదయాన్ని చూరగొన్నది మీరే,'' అన్నారు. మురిసిపోయాను. నా హృదయాన్ని ఆయన అలా చూరగొన్నారు. బెంగళూరు వెస్ట్ ఎండ్ హోటల్లో మేమిద్దరం గదిలో ఉండగా ఆయన ''హమ్ తుమ్... ఏక్ కమ్రే మైం బంద్ హో... ఔర్ ఛాబీ కోజాయే'' పాట పాడారు. దాంతో విధివశురాలినయ్యాను. తొందరబాటులో జరిగిన పొరబాటుకు ఆ తర్వాత విచారించాను. నిజమే. నా భర్తకు తీరని ద్రోహం చేశాను. ఆ అన్యాయాన్ని వెళ్ళగక్కితేగాని నా గుండె కుదటపడదని నా భర్త సాదిక్ గారికి జరిగిందంతా చెప్పేశాను. ఆయన మారు మాటాడకుండా విడాకులకు ఏర్పాటు చేశారు. ఆయన తీసుకున్న చర్య సబబైనదే. ఈ విషయాన్ని వెంటనే దిలీప్‌సాబ్‌కు ట్రంక్‌కాల్ చేసి చెప్పాను. ఆయన కంగారు పడొద్దన్నారు. త్వరలోనే నన్ను వివాహం చేసుకుంటానన్నారు. మాట నిలబెట్టుకున్నారు కూడా. కాని, మా వివాహం విషయం రహస్యంగా ఉండాలని నాచేత వాగ్దానం చేయించుకున్నారు. ఎందుకలా అని నేనడగకపోలేదు. సైరాతో తెగతెంపులు చేసుకోడానికి కొంత వ్యవధి కావాలన్నారు. ఆయన నా యజమాని. భర్త. కనుక, ఆ విషయాన్ని రహస్యంగా ఉంచడానికి సమ్మతించాను. ''సైరా కేవలం షో కేస్‌లోని బొమ్మ. దాదాపు



అయిదేళ్ళుగా మేం కేవలం పేరుకు మాత్రమే భార్యాభర్తలుగా వ్యవహరిస్తున్నాం. ఆమెతో బయట తిరగడం తప్ప – వేరే సంబంధాలేవీ లేవు. ఆమెవల్ల పొందలేని సుఖాన్ని నీవల్ల పొందగలుగుతున్నాను,'' అనేవారు దిలీప్‌సాబ్. ఇప్పుడు నా మూలంగా ఆయన ఎన్నో ఇక్కట్లకు గురి అయ్యారు – పాపం! ఈ గొడవ బయటపడడానికి ముందు ఒకసారి దిలీప్‌సాబ్ చెల్లెలు నన్ను సైరాబాను ఇంటికి తీసుకెళ్ళింది. సైరా ఎంతో ఆప్యాయంతో మాట్లాడేసరికి నేను అంతర్గతంగా బాధపడకపోలేదు. ఇప్పుడామె అసలు విషయం తెలిసి ఎంతగా బాధపడుతూంటుందో ఆడదానిగా నేను అర్థం చేసుకోగలను. కాని, ఇద్దరం విధివంచితురాళ్ళమే. దిలీప్‌సాబ్ సోదర సోదరీమణులు ఎంతో మంచివారు. నన్నెంతో ఆప్యాయంగా చూసుకుంటున్నారు. కాని, ఆయన నాకు విడాకులిస్తానని అన్నారన్న వార్త నన్ను మరింత క్రుంగదీసింది. ఆయనకు ఇష్టంలేకపోతే నేను తప్పుకోడానికి సిద్ధమే. కాని, సైరా మునుపటిలా ఆయన్ని గౌరవంగా చూస్తుందన్న నమ్మకం ఏమిటి? సైరా ఇంట్లో పనిమనిషిగా ఉండడానికైనా నేను సిద్ధపడతాను. ఆమెను తల్లిలా గౌరవించగలను. నన్ను నేను క్షమించుకోలేని స్థితిలో నా మనసులో ఉన్నదంతా ఇలా బయట పెట్టేస్తున్నాను. చివరికి ఏమౌతుందో!'' అంటూ బావురుమంది ఆస్మా. ●

సినిమా

శుభలేఖలో అశుభ ఘటన

మూర్తి (చిరంజీవి) హాస్పిటల్‌లో బెడ్‌మీద ఒంటినిండా బేండేజ్‌లతో ఉన్నాడు. పరామర్శించ డానికి సుజాత (సుమలత) రాగానే తలమీది కట్టును చూపిస్తూ, "ఎలా ఉందండీ టోపీ? అలీ అక్బర్‌ఖాన్ బాబేనండీ," అన్నాడు.

అతని జోక్ సుజాతకు నవ్వు తెప్పించలేదు. ఆమె బాధతో "మీకలాగే అనిపిస్తుంది. చూడగానే నాకెంత భయం వేసిందో తెలుసా? ఆ అదిశేషయ్య మనుషులే చేసుంటారీ పని," అంది.

"అదే తెలియలేదండి. చీకట్లో వాళ్ళను సరిగ్గా పోల్చుకోలేకపోయాను."

"ఏమిటో... అనవసరంగా నా గురించి బాధను కొని తెచ్చుకున్నారు."

"మీ పాపం ముందు ఇదెంతండీ? అఫ్టరాల్? ఏమండీ, నాలుగైదు వారాల్లో తగ్గిపోతుందన్నారు డాక్టరుగారు. కాకపోతే మీకో ఉద్యోగం వెతికి పెట్టాలనుకున్నాను. అదే కొంచెం లేటైపోతోంది."

"దానికేం తొందరలెండి."

"అమ్మా...!"

"బాధగా ఉందా?"

"కాస్త గట్టిగానే తగిలించారు కదండీ మరి? ముగ్గుర్నయితే ఉతికేసేవాణ్ణనుకోండి. నాలుగోవాడే వెనకనుంచి — అబ్బా! అసలీ దెబ్బలు నాకొక్కడికే తగిలాయనుకోకండి. మొత్తంమీద మా మగజాతికే నెత్తిమీద కొట్టినట్టు —"

"అదేమిటండీ?"

"అవునండీ. మీ ఆడపిల్లలకు జరిగే అన్యాయానికి మా మగవాళ్ళే కదండీ కారణం? ఒక్క విషయం చెప్పమంటారా? 'అయ్యో! ఆడదానిగా పుట్టానే' అని ఈ దేశంలో ఏ ఆడపిల్లయినా సరే — అనుకున్నంతవరకూ ఈ సమాజానికి గర్వంగా తలెత్తుకు తిరిగే హక్కు లేదండి!" అని మూర్తి అనేసరికి సుజాతకు నవ్వాలో ఏడవాలో తోచలేదు.

ప్రశాంతి క్రియేషన్స్ "శుభలేఖ" చిత్రాన్ని అల్లు రామలింగయ్య సమర్పణలో వి. వి. శాస్త్రి నిర్మించారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కె. విశ్వనాథ్.



'ప్రేమ నక్షత్రం'లో కృష్ణ, శ్రీదేవి



'కలహాల కాపురం'లో చంద్రమోహన్, సరిత

అన్నపూర్ణ పిక్చర్స్ "పెళ్ళీడు పిల్లలు" మే విడుదల

"ఈ నెలలోనే విడుదలవుతుంది," అన్నారు ప్రముఖ నిర్మాత, ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు. అన్ని తరగతుల ప్రేక్షకులనూ ఆకర్షించే చక్కని కథ, దానికి తగ్గ పాత్రలు, ఆ పాత్రలకు తగ్గ నటీ నటులు, ఇతర హంగులు సమకూర్చుకొని ఒక విశిష్టమైన పద్ధతిలో 27 ఏళ్ళుగా 21 మహోన్నతమైన చిత్రాలు నిర్మించిన ఈయన ఇప్పుడు బాపు దర్శకత్వంలో అందించే "పెళ్ళీడు పిల్లలు"లో దర్శక నిర్మాత గోపీనాథ్ పుత్రుడు సురేష్‌ను హీరోగా తెలుగులో పరిచయం చేస్తున్నారు. అతని సరసన విజయశాంతి, మరో జంటగా సాయిచంద్ - సుమలత పాల్గొన్నారు. ఈ నలుగురూ పెళ్ళీడు పిల్లలు. విజయశాంతి అక్కగా సంగీత, బావగా శరత్‌బాబు, సుమలత తల్లిదండ్రులుగా రమాప్రభ, భానుప్రకాశ్; సురేష్ తండ్రిగా జె. వి. సోమయాజులు; సాయిచంద్ తల్లిదండ్రులుగా సూర్యకాంతం, శేషగిరిరావు; వార్డెన్‌గా సాక్షి రంగారావు, ఇంకా అల్లు రామలింగయ్య, మాడా నటించారు. ముళ్ళపూడి కథ, మాటలు రాశారు. ఎం. ఎస్. విశ్వనాథన్ స్వరకల్పనలో శ్రీ.శ్రీ., ఆత్రేయ గీతాలు రాశారు. బాబా ఆజ్మీ ఛాయ, భాస్కరరాజు శిల్పం, కె. సూర్యనారాయణ నిర్మాణ నిర్వహణతో పి. గంగాధరరావు సహనిర్మాత.

"మన వూరి మల్లి"

"స్త్రీకి మాతృత్వం మరో జన్మలాంటిది అనే అంశంమీద అల్లబడిన నవరసభరితమైన ఇతివృత్తం," అన్నారు డైరెక్టర్ పి. శేఖర్. ఈయన గతంలో "గీత, నోముల పంట" చిత్రాలను అందించారు. ఇప్పుడీయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే శ్రీ లక్ష్మీ శ్రీనివాసా ఫిలింస్ "మన వూరి మల్లి"లో చంద్రమోహన్, మాతన్‌ప్రసాద్, ప్రసాద్‌బాబు, సాక్షి రంగారావు, రాళ్ళపల్లి, భవానీప్రసాద్, నాగిన్‌బాబు, సతీష్ మంచాల, చేతన, సువర్ణ, గీత, స్మిత, రమాప్రభ, ఝాన్సీ వగైరా నటవర్గం. యడవల్లి సంభాషణలు, వేటూరి గీతాలు, సత్యం సంగీతం, సామా ఛాయ, దిలీప్‌సింగ్ శిల్పం, మోహన్ కూర్పు, రాము నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు. "తొలి షెడ్యూల్ పుత్తూరులో జరిగింది. మలి షెడ్యూల్ ఏప్రిల్ 26 నుంచి ఇరవై రోజులపాటు విజయవాడ పరిసరాలలో జరుగుతుంది," అన్నారు నిర్మాత ఎస్. రాజా. ★

స్కూలులో ఆరు గంటలు కష్టపడి చదవటం తరువాత ఆటలు, ఆ తరువాత ఇంటికి వచ్చాకా మళ్ళీ 2 గంటలు హోంవర్కు.



ఈరోజుల్లో పిల్లల జీవితాలు కూడా కఠినంగా తయారయ్యాయి.

అందుచేత మీ పిల్లలకు ఉత్తమ మైనవి లభించాలి.
దీనికోసమే వారికోసం తయారైంది బూస్ట్.
మీ పిల్లలకు ఉదయమే ఒక కప్పు రుచికర మైన బూస్ట్ ఇవ్వండి. రోజంతా అత్యంత ఉత్సాహంగా, చురుగ్గా పని చేసేందుకు కావలసిన శక్తి ఇంధనం వారికి లభిస్తుంది. ఎందుచేత నంటే, బూస్ట్ అతి నాణ్యమైన పదార్థాల మేలిమితో నిండి ఉంది- మీగడ పాలు, గోధుమ, బార్లీమాల్ట్, కోకో.
ఉత్తమ మైనవి ఎన్నడూ చవకగా దొరకవు. బూస్ట్ కూడా అంతే.
కాని మీరు ఖర్చు తక్కువని నాని



చురుకైన జీవనానికి శక్తినిచ్చే ఇంధనం

ఊహల ఉయ్యాల - 10

రంగుల బొమ్మల కథ బాపు



(ఇంకా వుంది)

ఫాలాక్షుని డైరీ

అచ్చోసిన గాడిదలు !

గాడిదల వంశం నాశనమైపోతోందని, గాడిదలు అవస్యం వుండాల్సిందేననీ, అందుగ్గాను ఎంత ఖర్చయినాసరేనని నిశ్చయించుకున్న పంజాబురాష్ట్ర ప్రభుత్వం అచ్చోసిన గాడిదలను దిగుమతి చేసుకునే ఏర్పాటు చేసుకున్నదట. దీనిగ్గాను సుమారు ఎనభైవేలు ఖర్చవుతుందట. ఇదే విధంగా గుర్రాల విషయంలోనూ వో యిరవైవేలు ఖర్చుకు ఆ ప్రభుత్వం సిద్ధపడ్డదట.

పుట్టకముందే రిజర్వేషనా ?

పిల్లాడికిగానీ, పిల్లకుగానీ స్కూలులో సీటు గావాలంటే యిహనుంచీ వారు పుట్టేముందే రిజిస్టరు చేసుకుంటే మంచిది. చండీఘర్‌లోని వో స్కూలులో పిల్లలుపుట్టగానే వారిపేరును నమోదు చేసుకుంటున్నారట. 1982జనవరి వరకు పుట్టిన పిల్లల చదువుల నిమిత్తము 1985 వరకూ నమోదయి పోయిందటక్కడ. 1982 ఫిబ్రవరిలో పుట్టిన వారికి 1985 తరువాతేనట ఛాన్సు — కొన్నాళ్ళుపోతే పెళ్ళి చేసుకోకముందే పిల్లలకు స్కూళ్ళల్లో సీట్లకు రిజర్వు చేసుకునే కాలంకూడా వచ్చేలా వుంది.

పుస్తకాల దొంగగా పట్టుబడ్డ సి. బి. ఐ. అధికారి !

ఢిల్లీలో జరిగిన వరల్డ్‌బుక్ ఫైర్‌లో ప్రదర్శించిన అత్యద్భుత, అమూల్య పుస్తకాలను చూడవచ్చిన సి. బి. ఐ. సూపరింటెండెంట్ ఒహాయన సుమారు వెయ్యిరూపాయిల కిమ్మత్తుగల పుస్తకాలుతో స్టాల్లోంచి తస్కరించి పట్టుబడ్డారట. పుస్తకాలతో స్టాలుదాటి వెళ్లపోయాక ఆయన్ని పట్టుకున్నారట. నేనుకొనుక్కోడానికి పుస్తకాలను ఎన్నుకున్నాను. ఎటొచ్చిడబ్బివ్వడం మరచానంతే అన్నారటాయన సింపుల్‌గా.

వ్యభిచారగృహం పాలుగాకుండా తప్పించుకున్న బాలిక !

బొంబాయి బాంద్రా పోలీసు స్టేషనుకు చెందిన సర్కిలినస్పెక్టరు ఇంట్లో పనిచేసే షరీబ్ బీబీ ఆ సర్కిలుగారి అన్నకూతురు 15 ఏళ్ల నర్సన్ సుల్తానాకు హైదరాబాద్ చూపుతానని ఆశపెట్టి, ఒప్పించి, హైదరాబాద్ తీసుకువెళ్లి అక్కడి వో వ్యభిచార గృహానికి అమ్మజూపిందట. ఆశా సినిమా హాలు ప్రాంతంలో వో ముగ్గురు మగవారికామెను ఆశచూపి, బేరమాడుతూండగా ఆ సుల్తానా తాను అలాటి పనికి ఒప్పనని చెప్పిందట. కానీ షరీబ్ బీబీ బేరంపైసలు చేయనారంభించిందట. ఈలోగా ఆశా సినిమా హాలు సినిమా వదిలేసరికి, బయటికి వచ్చిన జనాన్నిచూసి, అయిడియా వచ్చిన సుల్తానా నేర్పుగా ఆ జనంలో కలసిపోయి, వో ఆటోరిక్షా అతన్ని శరణుకోరితే అతను ఆమెను హమీదుద్దీన్ హైదర్ అనే వో ముస్లిమ్‌లీగ్ నాయకుని వద్దకు తీసుకువెళ్లి వప్పగించాడట. ఆహా !

మృతునికి ఎక్సామినర్ షిప్ !

అలహాబాదులో 1982 బుక్‌క్రాఫ్ట్ పరీక్షలకు ఉమాశంకర్‌గుప్తా అనే ఆయనను హెడ్ ఎగ్జామినరుగా బోర్డ్ఆవ్ హైస్కూల్ అండ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషనువారు నియమించారట. ఇంతకూ వింతేమిటయ్యాలంటే ఆ ఉమాశంకర్‌గుప్తాగారు 1980లోనే చనిపోయారట. డూనాట్ లాఫ్.

మూడు ప్రాణాల్ని బలిగొన్న తీగ !

హైదరాబాదులో వో అయిదుగురు ఆడవాళ్ళు గుర్రబ్బండిలో పోతూండగా ఆ బండి గుర్రం మార్గ మధ్యంలో తెగిపడున్న వో కరెంటు తీగమీద కాలేసి, ఆషాకుకు ఎగిరిపడిందట. దాంతోగుర్రబ్బండి తలక్రిందులై బండిలోని వారిలో ఒహామె వెళ్లి ఆ తీగమీద పడిందట. దారిపోయే వో గాడిదకు యిదేమీ అర్థంగాక, చూడొచ్చి అదీ ఆ తీగె మీద పడ్డదట. మొత్తం మూడు ప్రాణాలు పోయాయంతే !

తల్లి కామానికి పిల్ల బలి !


సేలంకు చెందిన పల్లెపట్టి అనే ప్రాంతానికి చెందిన 35 ఏళ్ల గనేశమ్మ అనే ఆవిడ తన భర్త పోయాక, శరీరవాంఛ చావక గుణశేఖర్ అనేఅతన్ని మరిగి, అతన్నేచివరికింట్లో తెచ్చుకు పెట్టుకున్నదట. తనతల్లి ప్రవర్తనవచ్చని 17 ఏళ్ల లక్ష్మి ఈరోడ్డువెళ్లి బంధువుల ఇంట్లోవుంటే అక్కడ ప్రతిదినమూ యీపారాయణమే జరిగేదట. తన తల్లికథలు వినలేక, తిరిగి తల్లివద్దకేవచ్చి, ఆమె ప్రవర్తన మార్చలేక, కూడా వుండలేక, గచ్చపప్పు తిని, ప్రాణాలు తీసేసుకున్నదట.


కాపీ కొట్టనివ్వకపోతే స్కూలుకు నిప్పు !

కలకత్తాలో బానీబోన్ జాదూర్ బేరియ విద్యా పీటంలో పరీక్షలలో ఉపాధ్యాయులు చాలా కచ్చితంగా తమకార్యం నిర్వహిస్తూ, చూసి కాపీల వంటివి పడనీయక పోడంవల్ల విద్యార్థులకు కోపం వచ్చి అక్కడిస్కూలు పాకలను తగులపెట్టేశారట. ఇదేం పరీక్షలు బాబూ కాస్తయినా కాపీకొట్ట నివ్వకపోతే ఎలా ! అన్నారట. విద్యార్థులు చిరచిరలాడుతూ—అసలు పరీక్షలెందుకు ! ఎవరికిష్టం వచ్చిన క్లాసులోవారు కూర్చుంటే పోలా ! ఇహంతే జరిగేది.

కొంతలో కొంత మేలు !

సేలంలో జాన్‌భాషా అనే వో జేబు దొంగ ముత్తుపిళ్లై అనే ఒకాయనపెట్టె ఏప్రిల్ నాలుగోతేదీ దొంగతనంచేసి పట్టుకు బోయి, తెరిచి చూస్తే అందులో విలువైన ఆస్తి డాక్యుమెంట్సులూ వగైరాలు, వో డైరీ, నాలుగొందలు డబ్బూ ఉన్నాయట.భాషా ఆ నాలుగొందలుమాత్రమే తీసుకుని, డైరీలో ఎడ్రసుచూసి, ఆ ముత్తుపిళ్లైకో వుత్తరం రాశాడట. అందులో తానా పెట్టెను వో పోలీసుస్టేషనులో వప్పగిస్తున్నాననీ, వెళ్లి తీసుకోమనీ, ఉన్నదట. ఆ జాన్‌భాషా సహృదయానికి ముత్తుపిళ్లై సంబరపడుతూ వెళ్లి పెట్టె తెచ్చుకున్నాడట.





విధి విపరీతం

భమిడి. వెంకటేశ్వర్లు

రాఘవరావు సిటీబస్‌కోసం బస్టాపులో నిలబడ్డాడు. పావుగంటనుంచీ కావలసిన బస్సు ఒక్కటీ రాలేదు. వచ్చిన ఒకటీ ఆగా ఆగకుండానే పోతున్నాయి. ఈ సిటీబస్సుల కోసం ఎదురు చూడటం పెద్ద నేరమేమో! మరోసారి అనిపించింది అతనికి.

ఆయిదింటికి బయలుదేరే 'రాజోలు' [illegible] చాలి.

చావదు. డాక్టరొచ్చి ఏమీ చేయలేకపోయినా పదో పాతికో నొల్లుకుపోతాడు..." అని

బస్టాపులో రాఘవరావు ప్రక్కన నిలబడ్డాయనతో ఓ స్కూటరువాలా మాట్లాడుతున్నాడు.

అతను వార్కాట్‌పలి వెళ్ళి, తమ్ముడ్ని మరునాడు యింటర్వ్యూకు తీసుకు వచ్చేందుకు వెడుతున్నాడని తెలుసుకున్నాడు.

విలా పోగలదు? ఎంత టైము పడుతుందో? బస్సు దొరుకుతుందా?

రాఘవరావు ఊహించినట్టుగానే స్కూటరు వెనక్కు తిరిగి రామకృష్ణా థియేటరు రోడ్డుపై పోతోంది

"ఇతను 'డిపో' దగ్గర దింపుతే బావుణ్ను లేకపోతే కోటీ నుంచి 'డిపో'దాకా నడవాలి. మరింత ఆలస్యమవుతుంది.

గోపాలం రాఘవయ్యగారి రెండో కొడుకు మరోలా అర్థం చేసుకొని, గోపాలం తండ్రి 'పోయినట్టుగానే' టెలిగ్రాము యిచ్చేశాడు అలా యిచ్చేందుకు గోపాలం వుద్దేశం ఒక్కటే — "తండ్రి ఏ టైములోనైనా పోవచ్చు, డాక్టరు కూడా చెప్పేశాడు. టెలిగ్రాం యిచ్చి, చేరి, అన్నయ్య వాళ్ళు వచ్చేందుకు వ్యవధి వుండాలి. అన్నయ్య

నాలుగు-పది అయింది. సిటీ [illegible]మీద, బస్ డిపో చేరాలంటే కనీసం అరగంటయినా పడుతుంది. ఆటోలు కూడా ఎక్కడా కనపడ లేదు. ఎలా వెళ్ళాలి? ఆలోచనలో పడ్డాడు రాఘవరావు.

రాఘవరావు తాతగారు, రాఘవయ్యగారు పోయారని ఒల్లిగ్రాం వస్తే అతను వెడుతున్నాడు. ఆయన వయస్సు ఎనభై ఎనిమిదేళ్ళు. వార్ధక్యం కారణంగా, అప్పుడప్పుడు ఏదో నలతగానే వుంటోంది. ఆయన్ని యిప్పటికి నాలుగుసార్లు అయినా బయటినుంచి లోపలకు తెచ్చి వుంటారు, చనిపోయాడన్న కారణంగా!

ఆ రోజు రాఘవయ్యగారి ఆరోగ్యపరిస్థితి హఠాత్తుగా క్షీణించింది. ఉదయం డాక్టరు చలపతిరావు కొడుకు, డాక్టరు సుబ్బారావు వచ్చి పరీక్షచేసి ఏదో ఇంజక్షనుచేసి మందులు రాసిచ్చాడు. వెంటనే మందులు తేవటం, వేయటం జరిగింది.

డాక్టరు చలపతిరావు ఆ వూళ్ళో మకుటంలేని డాక్టరు. నలభై యేళ్ళుగా ఆ వూళ్ళో ప్రాక్టీసు చేసే ఆయన, రాఘవయ్యగారి ప్రియ శిష్యుడు. గత పదేళ్ళుగా వైద్యం చేయడం తగ్గించుకున్నాడాయన. కొడుకే ప్రాక్టీసు చేస్తున్నాడు. మొహమాటస్థులకు, సీరియస్ కేసులు అనిపిస్తేనే చలపతిరావు గారు వెడతారు.

రాఘవయ్యగారు మామూలుగానే లేచారు పుదయం. కాఫీ, టిఫిను తీసుకొని, పేపరు చదివారు. మరో పది నిముషాల తర్వాతే గుండెల్లో నొప్పి రావటం, మంచంపై వాలి పోవటం, వెంటనే డాక్టరుకోసం వెళ్ళడం జరిగిపోయాయి.

ఎప్పటికప్పుడు కొడుకులతో చెప్తూనే వుంటారు రాఘవయ్యగారు— "నా కోసం అనవసరంగా డాక్టర్ని పిలవద్దు. నే వచ్చేదే

... రాఘవరావు అడిగాడు.

"వార్కాట్‌పల్లి" అన్నాడు స్కూటరు వాలా.

"ఇఫ్ యు డోంట్ మైండ్, నాకు కోరీవాకా లిఫ్టు యిస్తారా? బస్సులేమీ రావటం లేదు... ఆటోలు కూడా లేవు... లేటయిపోతోంది" అర్థించేడు రాఘవరావు.

"సరే" అన్నాడు స్కూటరు వాలా.

యూసఫ్‌టాంక్ పాలిటెక్నిక్ దగ్గర, స్కూటర్లో పెట్రోలుపోయించి స్కూటరు వాలా వందరూపాయల నోటు యిచ్చాడు. శెట్ చిల్లర లేదన్నాడు. చిల్లర మార్చేందుకు ఆలశ్యం అవుతుందని, రాఘవరావు జేబు లోంచి ఇరవై రూపాయల నోటు యిచ్చాడు.


స్కూటర్ ముందుకు కదిలింది.

అబిడ్సు సాగర్ టాకీసు దగ్గర యేదో యాక్సిడెంటు జరగటంతో ట్రాఫిక్ నిలిచి పోయింది. రాఘవరావు మెదడులో ఏవో ఆలోచనలు, భయం, నిరాశ ఆవరించాయి. ఈ ట్రాఫిక్ తప్పించుకొంటూ స్కూటరు అతను వెళ్ళి వాలి చూశాడు— అయిదుకు అయిదు నిముషాలు తక్కువ వుంది. రాఘవరావు అభ్యర్ధనపై స్కూటరుపై డిపోకు చేరుకున్నారు వారిద్దరు.

ఏమరుగా రాజోలు బస్సు కనబడింది. గట్టిగా వూపిరి పీల్చాడు రాఘవరావు. బుకింగ్ కౌంటరు వైపు టికెట్ కోసం పరిగెత్తాడు. టికెట్ తీసుకొని, బస్సులో కూర్చొనేసరికి ఆయాసంతోపాటు, వళ్ళంతా చెమటలు పట్టి వుంది. మరో అయిదు నిముషాలకి బస్సు బయలుదేరింది. మనసులోనే స్కూటరువాలాని అభినందించాడు.

బస్సులో కూర్చోగానే, రాఘవరావు ఆలోచనలన్నీ తాతగారి వైపు మళ్ళాయి.

రాఘవయ్యగారిని అపస్మారక స్థితిలో పరీక్ష చేసిన తరువాత డాక్టరు సుబ్బారావు "చూడు గోపాలం, ఈ యింజక్షన్ పని చేస్తే సరి. లేకపోతే మరి అంతే! ఇది పని చేయడానికి కనీసం ఏడెనిమిది గంటలు పట్టొచ్చు. ఏందుకైనా మంచిది, మీ అన్నయ్యకు ఒల్లిగ్రాం యిచ్చేయ్!" అన్నాడు.



వచ్చేవరకు కర్మ చేసేందుకు వీలులేదు" అని.

గోపాలం అందరికీ టెలిగ్రాములు యిచ్చేసాడు.

రాత్రి రెండు గంటల ప్రాంతంలోనే రాఘవయ్యగారు మరణించడం జరిగింది.

అంతకుముందే, కర్మకాండకు ఏర్పాట్లు జరిపించేందుకు మనుషులు వెళ్ళారు. గోపాలం తను చేసిన పని బాగానేవుందని లోలోపలే సంతోషించాడు.

రాఘవయ్యగార్కి చిన్నప్పుడే జాతకం చూపించబడి వుంది. ఆయన జాతకం వ్రాసినవారు మహా పండితుడు, అప్పట్లో ప్రముఖ జ్యోతిష శాస్త్రవేత్త. ఆయన చక్రంవేసి, జాతకం వ్రాస్తే జరిగి తీరవలసిందే! ఆయన లెక్కప్రకారం, రాఘవయ్యగారి ఆయుర్దాయం ఎనభై ఎనిమిదేళ్ళ మూడు నెలల రెండు రోజులు కాని ఆ లెక్కప్రకారం రాఘవయ్యగార్కి మరో మూడు నెలల రెండు రోజులు శేషం వుంది. ఇలా ఎందుకు జరిగింది? అని అక్కడి వాళ్ళు అందరూ అనుకొంటున్నారు.

రాఘవయ్యగారికి అంత వయస్సు వచ్చినా ఒక్క వెంట్రుకా తెల్లపడలేదు. ఎనభై యేళ్ళు వచ్చేవరకు ఆయన రోడ్డుమీద కెళ్ళేవారు. ఆ తరువాత యింట్లోంచి బయటకెళ్ళే ఓపికలేక, మాపు పరిగా ఆనక, అరుగుమీద పడకకుర్చీలోనే కాలక్షేపం చేసేవారు. ఆయనంటే ఆ వూళ్ళో అందరికీ భయమే! కారణం గొంతులో స్వరం తగ్గక పోవడమే!

రాజోలు బస్సు, ప్రయాణీకుల కోసం, హైద్రాబాదు దాటిన ముప్పై మైళ్ళ తరువాత కాఫీలకోసం ఆగింది.

రాఘవరావు నాలుగు నెలల క్రితమే తాతగారిని చూసేందుకు వెళాడు. అప్పటి సంఘటనలు కళ్ళముందు నిలిచాయి.

ఆ రోజు రాఘవయ్యగారిని మరోసారి

క్రింద పడుకోబెట్టేరు - అంతకు గంటముందు వరకు ఆయన అందరితో నవ్వుతూ మాట్లాడేరు. పిల్లలకు యెప్పుడు చెప్పే అప్పగింతలు కూడ చెప్పేరు. చివరికి ఆ యింటి పురోహితుణ్ణి కూడ పిలిచి యిలా అన్నారు —

"ఒరేయ్, జగన్నాథం! మా వాళ్ళచేత నా కోసం యీ శరీరాన్ని కాల్చేందుకు, ఆ తరవాత అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టించకు. ఏదో మామూలుగా జరిపించు. ఇది మటుకి మనస్సులో పెట్టుకో" అని.

రాఘవయ్యగారు అయిదేళ్ళ క్రితమే, తన తరువాత తన పిల్లల మంచి చెడ్డలు, జాగ్రత్తల కోసం అన్ని విషయాలు ఓ పుస్తకంలో రాసి వుంచారు ఆ పుస్తకం యెప్పుడూ ఆయన తలగడ క్రిందే వుంటుంది. ఆ వేళ కూడా మామూలుగానే ఆయన పుస్తకం తీసి చదువుకున్నారు.

ఆయనలోని జాగ్రత్త, ముందుచూపు వింత మందికి వుంటుంది? చిన్నప్పట్నుంచి డైరీలు రాసేవారు. రాసేందుకు ఓపిక లేక పోయినా మనవలచేత చెప్పి డైరీలో రాయించేవారాయన! ఆయనకు ఏ బాధ్యతలూ లేవు. అప్పులు లేవు. పిల్లలు, మనవలు, మనవరాళ్ళు, అల్లుళ్ళూ, కోడళ్ళూ, భార్య ఆయన అడుగులకి మడుగులొత్తే ఆస్థిపాస్తులు. ఇక యిల్లు స్థిరాస్థి ఆయన ఏ వేళప్పుడు కళ్ళు మూసినా అదృష్టవంతుడే! ఆయన కొడుకులు యీ వయస్సులో కూడా, యీ రోజుల్లో ఆయన మాటకు ఎదురు తిరగలేరు?

మరి యీనాటి కొడుకులు?! పెళ్ళయి, భార్యలురాగానే, ఆమె పైట చాటునే నడిచే వాళ్ళు. తల్లిదండ్రులు అవసరంలేదు వారికి. నిన్న మొన్న వచ్చిన భార్యకు యిచ్చిన గౌరవం కన్నవాళ్ళకు యివ్వరేమో! అనిపించక మానదు.

రాఘవరావు ఆ రోజు తాతగారిని చూసి యిలా పలకరించాడు—

"తాతగారూ బాగున్నారా?" అని.

"నువ్వు టూ రాఘవా! ఏదో తాత మీద అభిమానంతో, నీ తమ్ముడు పెళ్ళాన్ని చూసేందుకు వచ్చి, యిక్కడకు రాకపోయినా నువ్వుమాత్రం వస్తున్నావు చాలా సంతోషం. ఆరోగ్యం అంటే... యిదే ఆరోగ్యం... ఇదే స్వర్గం... ఈ వేళో రేపోగాని... యిక విన్నా వుంటాను?... అయినా నా కోసం బాధ పడకండి..." అంటూ ఏదో చెప్పబోయారు రాఘవయ్యగారు.

ఆ సంభాషణని అలా వదిలిపెస్తే, ఎంత వరకూ నడుస్తుందో ఆయనకే తెలియదు. అందుకే రాఘవరావు ఆయన్ని పలకరించి లోపలికెళ్ళిపోయాడు.

తన పిల్లలకు తన దహనకాండలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వుండేందుకు వీలుగా, రాఘవయ్యగారు పర్సులో ఎప్పుడూ డబ్బు సిద్ధంగా ఉంచుకొంటారు. ఆ విషయం ఆయన కొడుకులకు యిదివరకే తెలుసు.

జాతకం, జ్యోతిషం మీద ఆయనకుబాగా నమ్మకం వుంది. తనంత తానుగా డాక్టరుని పిలవమని ఎప్పుడూ చెప్పలేదు. ఆయన పరిస్థితి చూసి, గోపాలం డాక్టర్ని తీసు కొచ్చేవాడు డాక్టరుతో యిలా అనేవారు రాఘవయ్యగారు—

"డాక్టర్ మీరు నమ్మినా నమ్మక పోయినా మీ వృత్తికీ, జాతకానికి పొత్తు కుదరదు. మనిషికి ఆయుర్దాయం వున్నంత వరకూ ఏ రోగం వచ్చినా, ఏమీకాదు. అది కాస్తా పోయే సమయంలో మీరు ఎంత విశ్వ ప్రయత్నం చేసినా, అమెరికా పంపించినా లాభం వుండదు. ఆ మనిషి అలా చావ వలసిందే ఇది నా చాలెంజి" అంటారాయన.

> **ఎవరి రక్తం వారికే!**
>
> కొన్ని పెద్ద ఆపరేషన్లు చేసే టప్పుడు రక్తం ఎక్కువగా నష్ట పోవడం వలన వేరే రక్తం ఎక్కించ వలసిన అవసరం ఏర్పడుతుంది. ముఖ్యంగా గుండె ఆపరేషన్లలో యిది చాలా అవసరం, అయితే యితరుల రక్తం ఎక్కించడం వలన కొన్ని క్రొత్త వ్యాధులు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. అందువలన పశ్చిమ జర్మనీలోని డాక్టర్లు ఒక క్రొత్త విధానాన్ని చేపట్టారు. ఆపరేషన్ చేయడానికి తగినంత వ్యవధి వున్నట్లయితే, రోగి శరీరంలోని రక్తాన్ని తీసి భద్ర పరుస్తారు. ఆ తరువాత ఆపరేషన్ సమయంలో ఆ రక్తాన్ని మరల రోగి శరీరంలోకి ఎక్కిస్తారు. ఆపరేషన్ను కొన్నినెలల ముందుగా నిర్ణయించినట్ల యితే యిది సాధ్యమౌతుంది.

రాఘవయ్యగారికి ఆ వూరంటే ప్రాణం. అమెరికాల్లో ఉండని సౌకర్యాలు కూడ, ఆ వూళ్ళోనే వుంటాయంటారు అయితే పదేళ్ళనుంచి, ఆ వూరు రాజకీయాలతో కుళ్ళిపోయి కంపుకొడుతున్నందుకు బాధ పడుతున్నారు.

చివరిసారిగా, తన వూరిని ఆ వూరి ప్రజల్ని పలకరించి, వారి అభిమానాన్నికూడ పొంది తృప్తి పడ్డారు

వేగంగా పోతున్న రాజోలు బస్సు, రాఘవరావు ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ భయంకరమైన శబ్దంతో, నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూ ఆగిపోయింది.

రోడ్డుకు అడ్డంగా నడుస్తున్న పసువుల్ని తప్పించేందుకు బస్సుని ప్రక్కకు కోసాడు డ్రైవరు సరిగ్గా అదే సమయంలో ఓ స్కూటరు కూడా వేగంగా వస్తూ, అదే పద్ధతిలో స్కూటర్ని పక్కకు కోసేడు స్కూటరు నడుపుతున్న వ్యక్తి.

పండు వెన్నెల్లో, హెడ్‌లైట్లు వెలుగులో డ్రైవరు, స్కూటరు నడిపేవ్యక్తి వేగాన్ని ఆపలేకపోయారు. ఫలితంగా స్కూటరు బస్సు చక్రాలక్రిందికి వెళ్ళిపోయి, స్కూటరు మీదున్న యిద్దరు వ్యక్తులు ప్రక్కకు విసిరి వేయబడ్డారు.

టైము ఎనిమిదిన్నర అవుతోంది.


బస్సులోంచి ఒక్కొక్కరే క్రిందికిదిగారు. రాఘవరావు కూడా క్రిందకు దిగాడు. ఎదురుగా పడివున్న వ్యక్తుల్ని రక్తపు మడుగులో చూసి అదిరిపడ్డాడు.

అతనే! సరిగ్గా నాలుగు గంటల క్రితం తనకు లిఫ్టు యిచ్చిన స్కూటరువాలా! వెనుక వున్నది బహుశా అతని తమ్ముడై వుంటాడు. అతనికోసమే నార్కాట్‌పల్లి వెళ్తున్నట్లు చెప్పాడు. కేవలం అరగంట మాత్రమే పరిచయం వున్న ఆ వక్తి యిలా చనిపోవడం, చాలా దారుణం!— రాఘవరావు ఏమాత్రం ఆలోచించలేక పోయాడు.


మరో అరగంటలో వెనుక వచ్చినబస్సులో దూర ప్రయాణీకుల్ని పంపే యేర్పాట్లు జరుపబడ్డాయి.

రాఘవరావు ఎక్కిన బస్సు కదిలింది.

తాను తాతగారిని చూసేందుకు చివరి సారిగా వెళుతుండడం, తనకి లిఫ్టుయిచ్చిన







Horlicks

విధి విపరీతం

వ్యక్తి తన బస్సుకిందే చనిపోవడం...! ఏమిటిదంతా ?

భారంగా తెల్లారింది. రాఘవరావు బస్సు దిగాడు

తాను వెళవలసినవాళ్లు పిలుచుకొచ్చిచూస్తే, ఆ వీధి చివర జరిగేవన్నీ కనపడుతాయి. కాని అందుకు భిన్నంగా రాఘవరావు చూసేడు. [illegible] పదవుతోంది. ఇంత త్వరలోనే అన్నీ జరిపేసేరా? తనకు కనీసం తాతగారిని చూసే అదృష్టం కూడా లేకపోయింది. ఎంత కష్టపడి వచ్చాడు?

రాఘవరావు తాతగారింటిదగ్గర ఏ సంచారం, ఏర్పాట్లు చూడలేకపోయాడు. కనీసం ఆ వీధిలోవున్న అరడజను యిళ్ల వాళ్లు కూడా బయట కనబడలేదు. ఆశ్చర్యంగా వుందే? కనీసం ఆ యింటికి పలకరించేవాళ్లు, పరామర్శించే వాళ్లు వెళటం లేదా?

"ఇంత తొందరగానే శవాన్ని తీసుకు పోయారా ?"

"టెలిగ్రాం సమయానికి అంది, రాఘవరావు తండ్రి బయలుదేరితే, ఇల్లు చేరేసరికి ఎనిమిదవుతుంది. కాని ఎవరూ రాలేదు. బహుశా టెలిగ్రాం అందలేదేమో ! బయలు దేరలేదో? ఓ మూల ఆకాశంలో మబ్బులు, రాత్రి నుంచి సన్నగా తుప్పర పడుతోంది. వర్షం పడితే దహనం కష్టమవుతుంది. పైగా..." మరేదో అనుమానంతో అందరూ గోపాలాన్నే కర్మ చేయమన్నారు.

శవాన్ని బయట కూర్చోపెట్టారు. కార్యక్రమం, ఏర్పాట్లు ఏవో చేస్తున్నారు. బంధువులు, కూతుళ్లు మొదలైన వారి ఇళ్లల్లోంచి పిలుపు వస్తున్నాయి. కొందరు ఉబికి వచ్చే ఏడుపుని ఆపుకొంటున్నారు. రాఘవయ్యగారు మాత్రం ప్రశాంతంగా కళ్ళు మూసుకొని గోడకు జారబడి కూర్చున్నారు. ఆయన్ని ఆ విధంగా చూడలేనివారు ప్రక్కకు తప్పుకొంటున్నారు.

శవానికి స్నానం చేయిస్తున్నారు. మరో రెండు నిముషాల తర్వాత శవం కాలు కొద్దిగా కదిలింది. చేతిలో వుబికిన నరాలు చలిస్తున్నట్లుగా దగ్గర కూర్చున్నవారు గమనించారు. అమాంతంగా కూర్చున్న శవం నేల మీద వొరిగింది. శవం కాళ్లు కొట్టుకొంటున్నట్లు, గుండెలు ఎగిరెగిరి పడుతున్నట్లు అందరూ చూసి ఆశ్చర్యపోతూ, భయపడ్డారు ఎవరో డాక్టరు కోసం కబురు పంపారు అయిదు నిముషాల్లో డాక్టరు చలపతిరావు వచ్చి పరీక్ష చేశాడు. ఈసారి డాక్టరు సుబ్బారావు బదులు, తండ్రి వచ్చాడు.

రాఘవయ్యగారి గుండె, నాడి, మామూలుగా పని చేస్తున్నాయి డాక్టరు చలపతిరావుకి చాలా ఆశ్చర్యం వేసింది మామూలుగా ఇలా చనిపోయిన వాళ్లు తిరిగి బ్రతకటం అనేది ఎక్కడో జరుగుతుంటాయి.

సైకిళ్ళకు ప్రత్యేకరోడ్డు

సైకిళ్ళపై ప్రయాణం చేసేవారికి వారికి రోడ్డు ప్రమాదాల నుండి, కార్ల పొగలనుండి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక రహదార్లను పశ్చిమ జర్మనీలో నిర్మించనున్నారు సైకిలు వాడకం వలన చమురు వాడకం తగ్గటమేకాక ఆరోగ్యం కూడా అభివృద్ధి చెందగలదు అందువలన సైకిలు ప్రయాణాలను ప్రోత్సహించడానికి ఈ నూతన పథకాలను చేపడుతున్నారు ఈ పథకం క్రింద పశ్చిమ జర్మనీలో పదకొండు వేల కిలోమీటర్ల పొడవుగల రోడ్లను నిర్మిస్తారు. ఈ రోడ్డు వెడల్పు రెండు మీటర్లు వుంటుంది. దీనికోసం సుమారు 30 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని భావిస్తున్నారు. పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం సుమారునాలుగు కోట్ల సైకిళ్ళున్నాయి.

అదేనా పత్రికల్లో చదవటమే ! తన వలభై ఏళ్ల అనుభవంలో, చలపతిరావు యిటువంటి కేసు చూడలేదు.

అయిదు నిముషాల తర్వాత రాఘవయ్యగారు దృష్టి సారించి, అక్కడున్న అందర్నీ పరికించి చూసారు.

ఎదురుగా డాక్టరు చలపతిరావుని చూసారు రాఘవయ్యగారు.

"ఏవిట్రోయ్ చలపతీ ! యిలా వచ్చేవేమిటి ?" అంటూ ఆశ్చర్యపోయారు రాఘవయ్యగారు.

అందరూ కలిసి రాఘవయ్యగారిని లోపలికి తీసికెళ్లారు

ఎదురుగా వున్న గోపాలాన్ని చూసి ఆయన "ఏరా వెధవా ! యీ ముసలాడు చచ్చాడు, పీడ విరగడైందని అప్పుడే యింట్లోంచి పంపేస్తున్నావా ? పెదాడు రాలేదనే ... మళ్లీ బ్రతికేనురా ? . అవును ... యింతకీ యివాళ ఇడ్లీలవాడు రాలేదా ?" అని మాట్లాడుతుంటే అందరూ ఆశ్చర్యంతో ఒకరి ముఖంకేసి ఒకరు చూసుకొన్నారు

రాఘవయ్యగారికి పొద్దున్నే యిడ్లీ తినే అలవాటుంది. వెంకయ్య ప్రతి యింటికి యిడ్లీలు యిచ్చి పోతుంటాడు.

రాఘవయ్యగారి ఆయురాయంలో మిగిలిన జీవితాన్ని జీవించమని యమ ధర్మరాజుకు జ్ఞాపకం రాగా, వెంటనే ఈ విధంగా బ్రతికించాడు అనుకోవాలా ?

ఆ తర్వాత డాక్టరు సుబ్బారావు వచ్చేడు. "ఏం మాస్టారూ ! నేను చెప్పలేదా ! మీకేం ఫరువాలేదని ? కాని నన్ను తిట్టేరు డిగ్రీ వచ్చినా, వైద్యం చేయలేను, పనికిరానివని అన్నారు మరి యిప్పుడేమయింది !" అన్నాడు సుబ్బారావు.

"సరేలే ! మీ నాన్న వచ్చేడు కాబట్టి, బతికాను. నువ్వయితే యీ పాటికి యీ శవం స్మశానంలో కాలుతూండేది."

ఏది యేమైనా రాఘవయ్యగారు మళ్లీ బ్రతికారు.

పదిగంటలకి రాఘవరావు, మరో అరగంట తర్వాత అతని బంధువులు వచ్చి జరిగింది తెలుసుకొన్నారు

ఆ వూరి మూడు వందల సంవత్సరాల చరిత్రలో రాఘవయ్యగారి విషయం సంచలనం కలిగించింది ఆ గొప్పతనం డాక్టరు చలపతి రావుకు, రాఘవయ్యగారికి దక్కింది.

రాఘవరావు తనకు జరిగిన అనుభవం, సంఘటన వివరించాడు.

బహుశా ప్రమాదంలో మరణించిన వారి ప్రాణాలు తెచ్చి, రాఘవయ్యగారిలో వేసి మరో మూడు నెలలు బ్రతకమని తాకీదులు వచ్చి వుంటాయి.

పెట్రోలు కోసం యిచ్చిన యిరవై రూపాయలు రాఘవరావుకు యివ్వాలి ? అతనికోసం ఓ నిట్టూర్పు విడిచాడు.

తర్వాత తాతగారే మనవడికి బహుమా ? యిచ్చి వుంటారని అనుకొందాం !

జోహారు

ఈ వ్యాస రచనకు నన్ను ప్రేరేపించింది చిన్నకోట సుశీలగారి "సహగమనంకన్నా క్రూరమైన ఆచారం జౌహారు" (ఆంధ్ర సచిత్ర వారపత్రిక 16-4 82) అనే వ్యాసం.

యుద్ధానికి వెళ్ళే రసపుత్ర వీరులు ముందుగా తమ స్త్రీలను అగ్నిలో దూకించి కడతేర్చడాన్ని 'జోహారు' అంటారు. దీన్నే గోహారనీ, జహర వతమని కూడా అంటారు. తమకు ఓటమి తప్పదన్న యధార్థం గోచరించినప్పుడు తమ పత్నుల అవమానమైనా తప్పించాలన్న రాజపుత్రుల తీవ్రమైన తపన కారణంగా ఏర్పడిన ఆచారమిది. బలగర్వితులై మహమ్మదీయులు భారతదేశంపై దండెత్తినప్పుడు రాజస్థానంలో పుట్టిన ఆచారమిది "పురుషుల క్రూరమైన స్వార్థం కారణంగా ఏర్పడ్డ ఈ ఆచారం వల్ల ఆ రాణుల సౌందర్యం అగ్నికాహుతిఅయింద"ని సుశీలగారు ఆరోపించారు. వారు జోహారు చేయనట్లయితే ఏంజరిగి ఉండేదో ఉదాహరణకు- అలా యుద్దీను మేవాడపై దండెత్తివచ్చినప్పుడు వేలాది వనితలతో బాటు 'జోహారు' చేసిన మేవాడ రాణి పద్మిని చరిత్రను చూచినట్లయితే మనకు స్పష్టమౌతుంది. ఆమె సౌందర్యం అగ్నికాహుతి కానట్లయితే అల్లాయుద్దీను కామాగ్నికి ఆహుతి అయ్యుండేది. అంతేగదా! పౌరుషవంతులైన రాజపుత్రులకు, మానవతులైన ఆ రాజపుత్ర కాంతలకు ఇందులో కోరుకో దగిందేది? ఈ ఆచారంలో ఉన్నదా పరమార్థమే గాని 'ఆమె' ఊహించిన స్వార్థం మాత్రం కాదు. ఆవశ్యకతే ఆచారం ఉద్భవించడానికి ఆధారమని భారతదేశ చరిత్ర అడుగడుగునా ఋజువు చేస్తున్నది

స్త్రీలందరూ అగ్నిలోకి దూకి మరణించిన తర్వాత యుద్ధానికి వెళ్ళే పురుషులలో 'ఒకవేళ కొందరు బ్రతికితే' అనే ఆమెకున్న ఆశ ఆశలన్నీ అడియాసలై వీరస్వర్గాన్ని అలంకరించడమే ఆశయంగా మిగిలిఉన్న ఆ స్థితిలో ఆ వీరుల కుండడానికి అవకాశమే లేదు ఆ వీరులు వేలాది ముగువల మారణహోమాన్ని చూచి యుద్ధానికి వెళ్ళడం 'రాచపీనుగు తోడు లేకుండా ఒంటరిగా పోద'న్న నానుడిని సార్థకం జేసి శత్రువులను చంపి తాము అంతమొందడానికే గాని తిరిగి వచ్చి 'మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చ'న్న ఆశతో మాత్రం కాదు.

ఆ రాజపుత్రులు ప్రజలను సుఖపెట్టడమే కర్తవ్యంగా భావించిన ఉదారులు. ఎదురుపడ్డ శత్రువీరులను యమపురి కంపిన పరాక్రమవంతులు. అధర్మం చెయ్యడం కంటె రాజ్యాన్నే త్యజించడమే మేలని యెంచిన ధర్మమూర్తులు. ఆమె చిత్రించినట్లు 'క్రూరులు, దుర్బలులు, అవివేకులు' గారు అంతే కాదు స్వాతంత్ర్య సమర హోమాన్నికి తమ తనువులనే సమిధలుగా సమర్పించిన త్యాగమూర్తులే కాని, వారు శత్రువుల రక్తం తాగి దానితో దాహం తీర్చుకునే క్రూరులు గారు.

ఇక ఆ రాజపుత్ర వనితలు 'అమాయకులనీ, పురుషుల దృష్టిలో భోగ్యవస్తువులనీ' ఆమె భావించారు. కానీ ఆ స్త్రీలు యుద్ధంలో వైరులను హతమార్చడమే గాకుండ యుద్ధంలో ఓడి వచ్చిన తమ మగవారిని కోట లోపలికి రానీయక ద్వారాలు మూయించి పలుకులతోనే వారిని ప్రోత్సాహించి యుద్ధభూమికి పంపిన వివేకవతులు. ఉపాయంతో పురుషులను సింహాసనస్థుల గావించిన చతురలు. అట్టి రసపుత్ర రాణులు అమాయకులా? హద్దుమీరి హాస్యమాడిన పతులనైనను క్షమించక తమ ఖడ్గంతో వారిని భయకంపితులను గావించిన ఆ అభిమానవతులు భోగ్యవస్తువులగుదురా? భోగ్యవస్తువుగా చూడబడిన స్త్రీ కంతటి సాహసముండునా?

"విదేశీయులైన రాజపుత్రులు క్రమంగా భారతీయులైనారన్న" మరి అందులో?

ఆ ధ్రులు కూడా తక్కిన ఆర్యుల వలెనే భారతదేశానికి వలసలు వచ్చిన వారేనన్న అభిప్రాయం చరిత్రకారుల కున్నది.

ఆమె రాజపుత్రులను నిందించడం చూడగా 'నింద నిందకోసమే' అని అనిపిస్తున్నది.

ఈ 'జోహారు' దారుణమైన ఆచారమే! కాదనలేము. కాల ప్రభావమట్టి కాఠిన్యాని కొడిగట్టింది అంతే ఆ రసపుత్ర రాణులు వ్యర్థంగ తమ దేహాల నగ్నిపాలు చెయ్యడం కంటె యుద్ధానికి వెళ్ళి విజయాన్నో, వీరమరణాన్నో, పొంది ఉంటే వింత ఉదాత్తంగా ఉండి ఉండేది!

విదేశీయుడైన టాడ్ దొర రాజపుత్రుల సాహస పరాకమాల కబ్బురపడి, తన్మయుడై తన రాజస్థాన చరిత్ర "రాజస్థాన్ ఏనాల్స్ అండ్ ఏంటిక్వటీ"స్‌లో వారిని కీర్తించినాడు. ఆ గ్రంథం చదివిన వారు స్వాతంత్ర్య వీరావేశంతో పులకిత గాత్రులగుదురనడం అతిశయోక్తి గాదు.

— గూడలి సుబ్రరత్నమ్మ ★





సాయంత్రం పూట మల్లె పందిరి ప్రక్కన శరత్ "దేవదాసు" చదువుతున్న నేను, ఎవరో వచ్చినట్లు అలికిడైతే వులికిపడి గేటువైపు చూశాను. ఆ వచ్చింది నా స్నేహితురాలు పార్వతి. "అబ్బ! ఎన్నాళ్ళయిందే నిన్ను చూసి. రారా! చాలా మారిపోయావు సుమా! అమ్మ, తమ్ముడు, చెల్లాయి, ప్లస్ నీ వుద్యోగం అంతా క్షేమమేనా? అన్నట్లు నీకు పెళ్ళి నిశ్చయమైనదట కదూ!" అని యిలా ఏదో అడగబోతూ, విసుగుతో కూడిన నవ్వుతో నా వైపు అలాగే చూస్తూ నిలబడిపోయిన పార్వతిని చూసి, అతిగా వాగేస్తున్నానన్న విషయం గుర్తుకు రాగా చిన్నగా నవ్వేశాను.

పార్వతి మాత్రం నావైపు యిలా సూటిగా చూసి "నీకు బుద్ధిలేదు" అని స్టేటుమెంటు నా ముఖాన పడేసి, నాకులేని తనకు వున్న బుద్ధేమిటో కనుక్కుందా మనుకునే లోపలే ఇంట్లోకి మాయమైంది. పార్వతి అలా లోపలికి వెళ్ళిందంటే కొంప మునిగిందన్నమాటే! బామ్మని కాకాపట్టి ఏ జంతికలో, అరిసెలో టిఫిన్ కొట్టి, అమ్మతో కాసేపు బాతాఖానీ కొట్టి, మంచి టీ తాగి తీరిగ్గా అరగంట తర్వాతగ్గానీ నా ముఖం చూడదు ఇలా పరిస్థితి విషమించకుండా వుండాలంటే, చెవిపట్టుకుని దాన్ని బయటకు లాక్కొచ్చేయటం ఒక్కటే సుదూరంలో కనిపించే మార్గాంతరం. ఇది తక్షణం అమలు పెట్టాలని లోపలికి అడుగు పెట్టానో లేదో రివ్వున పార్వతి దూసుకువచ్చి, ఒక చేత్తో టిఫిన్ ప్లేటు, మరో చేత్తో నాచేయి పట్టుకుని బరబరా మేడమీదకు లాక్కుపోయి "రప్"మని కింద కూలేసి, బలవంతంగా నా నోట్లో ఓ చిన్న లడ్డూముక్క పెట్టి, సీరియస్‌గా నావంక చూసి "అమ్మడూ! నేనో బుల్లి కథ చెబుతాను. అడ్డు ప్రశ్న లేయకుండా విను!" అని నా అంగీకారంతో పని లేకుండా చెప్పుకు పోసాగింది.

"అనగనగా ఓ అబ్బాయి! కోటేరులాంటి ముక్కు కొనమీద సీమ వచ్చిమిరపకాయంత కోపం మాత్రం వున్న చిన్నవాడు, ఆధునిక యుగంలో ఆదర్శ భావాలే ఆస్తిపాస్తులుగా, అయిదు వందల రూప్యముల ఉద్యోగమే పురుష లక్షణముగా, యువతీ జన సంరక్షణమే అణువణువునా రంగరించుకున్న చక్కని అందగాడు రమేష్ నామధేయుండు ఒకడు గలడు."

"ఎచట?"

"ఇచట మాత్రం కాదు రాజమండ్రి యందు."

"వున్నా మనకేమి?"


"అతగాడిని నీ చెలికత్తె అయిన ఈ పార్వతికి జతగానిగా మన పెద్దలు... సారీ!... మా పెద్దలు నిశ్చయించినారు గాన బంధుమిత్ర సమేతంగా, నువు మాత్రం వారం రోజుల ముందుగా విచ్చేయవలె. రాకున్న కఠిన శిక్ష విధింపబడును. చెవి మెలిపెట్టి, బుగ్గ గిల్లి, యింకా..."

"స్టాప్! నీకు పెళ్ళి — నాకు శిక్షా! ఇదెక్కడి మిత్ర ద్రోహమోయ్! అయినా నేను రాకుండా నీ మెడలో తాళి కట్టడానికి ఆ రమేష్ గార్కి ఎన్ని గుండెలు?"

"కేవలం రెండు. అంతే!"

"అదేమిటి? నీ గుండెగానీ ము ం దే ట్రాన్స్‌ఫర్ చేశావా?"

"కరెక్ట్! నిజం చెప్పొద్దూ! పెళ్ళి చూపులకు వచ్చినప్పుడు యువతులు– పెళ్ళిళ్ళ సమస్యలు, కట్నాలు, ఆడపిల్లతల్లిదండ్రుల


పాపం! బొమ్మ వానలో తడిసి ముద్దయింది.
నా గొడుగు యిచ్చేశాను!!
టింకూ లాంటి బాబు మీకు
వున్నప్పుడు
కావలసిందే మరి రీగల్
Regal
DETERGENT CAKE
ACIL/0366/82
ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టలసబ్బు

అగచాట్లు వగైరాలను గురించి పెద్ద స్పీచ్ దంచేసి, పైసా కట్నం తీసుకోకుండా, నిరాడంబరంగా పెళ్ళి చేసుకుంటానని ఆ పెద్ద మనిషి అనేసరికి, నన్ను నేను మరచిపోయి, "కట్నం యివ్వలేకపోయినా పిడికిలంత నా గుండెను కానుకగా యిస్తానులే!" అని కళ్ళతో చెప్పాను. ఆ తర్వాత అది నా దగ్గర కనిపించక ఖంగారు పడుతుంటే "నీ హృదయం నా దగ్గరకు పదిలంగా చేరింది" అని అతని దగ్గర నుంచీ లెటరు వచ్చింది. అదీ సంగతి!"

రమేష్... రాజమండ్రి... ఆదర్శం... కట్నం తీసుకోకపోవటం... ఏదో సంఘటన లీలగా గుర్తుకు రాసాగింది.

"ఏయ్ నాటీ! పలకవేం!"

దోసిలిలోకి పార్వతి ముఖం తీసుకొని "నా పార్వతీ! నువ్వు నిజంగా అదృష్టవంతురాలివే!" ఎందుకో నా స్వరంలో నాకు తెలియకుండానే ఏదో మార్దవం తొణికింది.

"అందరూ అలాగే అంటున్నారు కానీ... నాకే ఒకోసారి ఇది కలేమో, చేయిజారిపోతుందేమో అనిపిస్తోంది. ఈ అదృష్టం చాటున ఏవైనా విషాదపు నీడలు దాగున్నాయేమోనని తడబాటు కలుగుతోంది. చాటుగా అమ్మలక్కలు 'అందగాడు, ఉద్యోగం చేస్తూ కూడా కానీ కట్నం తీసుకోవటం లేదంటే

నీకు పెళ్ళి—నాకు శిక్షా?

అతనిలో ఏదైనా లోపమున్నదేమో' అనుకుంటున్నారట! అమ్మ చెప్పింది. నేను మాత్రం తెగించాను. నాన్నలేని నాకు, మా తాహతులో యింత మంచి సంబంధం ఎలా వస్తుంది? అతనిలో ఏదన్నా లోపం వుంటే అది నా దురదృష్టం అనుకుంటాను. అంతే కానీ, ఒక సహృదయుడు, మంచి మనసుతో నాలాంటి పేద పిల్లను పెళ్ళాడతానంటే పిచ్చి పిచ్చి ఆలోచనలతో కాదనటం నాకు చేతకాలేదు! నువ్వు చెప్పు! నా నిర్ణయంలో పొరపాటేమైనా వుందంటావా?"

"పార్వతీ! నీ జీవిత సమస్యను గురించి యింత చక్కగా ఆలోచించి చేసిన నిర్ణయంలో పొరపాటు ఎందుకుంటుంది? జీవితంలో ఒకే ఒక్కసారి యెదురయ్యే అదృష్టాన్ని యింత చక్కగా ఉపయోగించుకోగలిగిన నిన్ను తప్పక కంగ్రాచ్యులేట్ చెయ్యాలి! వేరే ఆలోచనలతో నీ మనస్సు పాడుచేసుకోకు విష్ యు ఆల్ ది బెస్ట్! మరి, నీ వుద్యోగంఎలా? రాజీనామా ఇస్తున్నావా?"


"ఊహూ! తమ్ముడు, చెల్లెలు యింకా చిన్నవాళ్ళు. అమ్మ కూడా ఒంటరిదే! వాళ్ళను ఎలా వదిలేయను చెప్పు? నేను వుద్యోగం చేయటం వారికిష్టమే! నేను రాజమండ్రికి ట్రాన్స్‌ఫర్ చేయించుకోవటానికి ప్రయత్నిస్తున్నాను. బహుశ రెండు నెలల్లో వీలు కావచ్చు! ఈలోపల ఆషాఢమాసం గట్రా వున్నాయిగా! ఆ తర్వాత అమ్మా వాళ్ళని నాతో తీసికెళ్ళిపోతాను" అన్నది పార్వతి నవ్వుతూ అంతలోనే టైం చూసుకొని, "మై డియర్ రోగ్! నేనిలా కబుర్లు చెబుతుంటే నా మీద మత్తుమందు జల్లుతావా టైం తెలియకుండా! ఈ పాటికి అమ్మ ఆరడుగుల ఎత్తున ఎగురుతూ పేరిణి నృత్యం చేస్తుంటుంది నే నింకా రాలేదని. మళ్ళీ మళ్ళీ బ్రతిమాలించుకోక మంచి పిల్లలా వారం రోజులు ముందు వచ్చేయ్! షాపింగ్ అంతా మనదే! రాకపోతే నీ జత పచ్చి!" అంటూ వెడింగ్ కార్డు నా ముందుంచి వెళ్ళబోతూ, "అరె!" అని చటుక్కున ముందుకు వంగి నా బుగ్గమీద ముద్దు పెట్టుకొని, ఎంత హడావుడిగా వచ్చిందో, అంత త్వరగా వెళ్ళిపోయింది పార్వతి.

అనాలోచితంగా వెడ్డింగ్ కార్డు చూస్తున్న దృక్కులు "రమేష్" అన్నచోట ఆగిపోయాయి. సాప్రమేయం లేకుండానే మూడు నెలల క్రిందట మా యింట్లో జరిగిన సంఘటన నా కళ్ళముందు కదిలింది.

"ఒరే రావుడూ! నువ్వు లక్ష చెప్పు కోటి చెప్పు! నాకీ సంబంధం ససేమిరా నచ్చలేదు! అబ్బాయి బియ్యే చదివాడుట! లక్షణంగా ఉద్యోగం చేసుకుంటున్నాడుట! కట్నంమాత్రం అక్కరలేదుట! పిచ్చివాడివి నువ్వు వుబలాట పడుతున్నావుగానీ, ధనం ఎవరికైనా చేదుటా! ఆ అబ్బాయిలోనో, ఆ వంశంలోనో ఏదో లొసుగు వుంది. అది కప్పిపుచ్చటానికి ఆదర్శమని పెట్టి, మసి పూసిన మారేడు కాయను మనకంటగడదామని వాళ్ళ ఎత్తురా అబ్బీ!"


"అయ్యో! అది కాదే అమ్మా! ఈనాటి కుర్రవాళ్ళకు అదో మోజు. అదో ఉత్సాహం! అంతేగానీ, నిక్షేపం లాంటి అబ్బాయికి లోపం అంటగడితే ఎలా?"

"ఆహా! అలాగేం! నేను పెద్దదాన్ని. నాకు తోచిన మంచేదో నేను చెప్పాను. నీ కూతురు కిష్టమైందని దాని మాటకే విలువిచ్చి, ఈ సంబంధమే ఖాయం చేసేట్టయితే నేం దేనికి? మా పెద్దరికాలు దేనికి? సాయంత్రమే కాశీకి పోతాను! చస్తే



గృహిణులకోసం!

ఇదిగో శుభ్రం చేయడంలో మీ కెదురయ్యే అన్ని సమస్యలకూ పరిష్కారం



టీపాల్

అనేక పనులకు ఉపయోగపడే లిక్విడ్ డిటర్జెంట్


టీపాల్ — ప్రపంచమందంతటా స్త్రీలు వాడుతూన్న, ప్రపంచ స్థాయికి చెందిన ఉత్పాదన

టీపాల్ ప్రపంచ ఖ్యాతిచెందిన షెల్ సంస్థ యొక్క ప్రఖ్యాతమైన డిటర్జెంట్ సూత్రీకరణ, దీన్ని ఇప్పుడు నోసిల్ వారు (మఫత్‌లాల్-షెల్ కంపెనీ) భారతీయ గృహిణులకోసం అందజేస్తున్నారు.




టీపాల్ — మురికిని అతి త్వరగా తొలగించేస్తుంది


టీపాల్ లిక్విడ్ డిటర్జెంట్ గనక నీటిలో ఇట్టే కరుగుతుంది. అందువల్ల ఆగే పనిలేకుండా మీరు శుభ్రం చేయాల్సింది శుభ్రం చేసెయ్యవచ్చు.



టీపాల్ — జిడ్డును ఇట్టే వదిలించేస్తుంది

దీని శక్తివంతమైన డిటర్జెంట్ కర్మవలన టీపాల్ ఏమాత్రం జిడ్డు మరకలు లేకుండా శుభ్రం చేస్తుంది. కేవలం సగం శ్రమతోనే రెండింతలు బాగా శుభ్రపరుస్తుంది.





టీపాల్ — మీ డబ్బును పొదుపు చేస్తుంది

టీపాల్‌లో సారం ఎక్కువ గనక శుభ్రపరచాల్సింది ఎంత ఎక్కువైనా మీరు వాడాల్సిన టీపాల్ తక్కువే అవుతుంది.

టీపాల్ — ఎన్నెన్నిటినో శుభ్రపరచగలది

ఎన్నెన్నెటి వాటి పనులను చేయగల ఒకే ఒక డిటర్జెంట్ గిన్నెలు, గ్లాసులు, సీసాలు, జాడీలు, కిటికీలు, అద్దాలు, కట్లరీ సామాను, తివాసీలు, ఫర్నిషింగ్స్, ఎల్మెనుములు, కార్లు, పొయ్యిలు, శానిటరీవేర్, ఇళ్ళలో నేలనూ పరిశుభ్రం చేయగలదిది.

**టీపాల్ —
మఫత్‌లాల్ - షెల్ వారి
విశిష్ట ఉత్పాదన**

CHAITRA-NOC-168 R TEL

నీకు పెళ్ళి—నాకు శిక్షా?

మీ గడప తొక్కను!'' అంటూ ధరాలువ బొమ్మ లోపలికి వెళ్ళిపోయింది.

వెంటనే అమ్మ అందుకుని ''చూడండి! మనకు పెద్ద ఆస్తులేమీ లేకపోయినా, అది చివరిపిల్ల మనకు. అచ్చట ముచ్చట తీర్చుకోను యింకా ఎవరున్నారు గనుక. అనక మనం కల్లో, గంజో తాగినా పిల్ల మంచికంటె కావాల్సిందేముంది? లక్షణంగా వున్నంతలో కట్నం యిచ్చి వైభవంగా పెళ్ళి చేయక, నిరాడంబరంగా చెయ్యాల్సిన ఖర్మం మనకేం పట్టిందండి? చిన్నపిల్ల! అది చెప్పినట్లు విని అత్తగారి మనసు నొప్పించ కండి!''

''నువ్వో అలా అంటావేం రాజ్యం? ఇరవై యేళ్ళు నిండిన నీ కూతురు యింకా చిన్నపిల్లా! దాని భవిష్యత్తు గురించి అది ఆలోచించుకోలేదూ?''

''అయితే యిదే మీ చివరి నిశ్చయమన్న మాట! ముగ్గురాడపిల్లలకీ ఘనంగా పెళ్ళిళ్ళు చేసి, దీని బ్రతుకిలా చేస్తారా? పెద్దవారో తున్నకొద్దీ మీకు బొత్తిగా మతిపోతున్నది! మీరిలాగే చేస్తానంటే నేనే నుయ్యో గొయ్యో చూసుకోవటం ఖాయం!'' అంటూ నిష్క్రమించింది అమ్మ.

''ఏదో పేదవాళ్ళింట్లో పెళ్ళిలాగా నిరాడంబరంగా జరిగితే చూస్తూ ఊరుకో గలిగిన ఓర్పు ''మీ బావకు కట్నం ఎంతిరా'' అని మా ఫ్రెండ్సు అడిగితే, ''మా బావ ఆదర్శ పురుషుడోయ్! అందుకని కట్నం తీసుకోలేదు!'' అని చెప్పుకోగలిగే ఉదారత నాలో లేదు! నాకి పెళ్ళి అవలిష్టం లేదు'' అని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేసి బయటకు వెళ్ళిపోయాడు అన్నయ్య.

విస్మయంగా నా వంక చూసే నాన్నకు ఏ బదులూ యివ్వలేక వుబికివచ్చే కన్నీటిని ఆపుకుంటూ నిశ్శబ్దంగా నా గదిలోకి వెళ్ళి పోయాను.

మూఢనమ్మకాల బొమ్మ...

మూర్ఖపు పట్టుదల గల్గిన అమ్మ...

వేష భాషలలో మాత్రమే ఆధునికత కల్గిన అన్నయ్య...

వీళ్ళని ఎదిరించి నేను పొందలేని వ్యక్తిని పార్వతి పొందుతున్నదని తెలిసినప్పుడు, ఆ వ్యక్తి విలువ మరెన్నో రెట్లు పెరిగినట్లని పించింది నాకు. నిశ్చయంగా యిది అసూయ కాదు... ఆదర్శాన్ని అర్థం చేసుకోలేని పెద్దల నిర్ణయాన్ని ఎదిరించలేని నా అశక్తత...!

''అమ్మాయ్! ఇంకా మేడమీద ఏం చేస్తున్నావ్? చీకటి పడినా లైటు వేసుకో లేదూ? త్వరగా భోజనానికి రారాదూ, మీ అన్నయ్య, నాన్నగారు వచ్చేసరికి పొద్దు పోవచ్చు...'' అమ్మ పిలుపుతో ఆలోచనలను అవతలకు నెట్టివేస్తుంటే, నాకళ్ళల్లోంచి జారి పడ్డాయి పార్వతి వెడ్డింగ్ కార్డు, శరత్ ''దేవదాసు'' ఎన్నిసార్లు చదివినా ఆ పుస్తకంలో చైతన్యవంతంగా అనిపించే ఒకే ఒక వాక్యం ''నీ పాదాల వద్ద నా కింత చోటియ్యి దేవదా!'' అన్న పార్వతి మాటలు గుర్తుకువచ్చాయి. కానీ, ధైర్యంగా ఆ చేయి అందుకోలేని దేవదాసు తన జీవితం అంతా పరితపించినా తిరిగి ఆ అవకాశాన్ని పొందలేక పోయాడు. పతనమైనాడు. జీవితంలో ఒక్క సారి మాత్రమే అదృష్టం వెతుక్కుంటూ వచ్చే అవకాశాన్ని చేజారవిడుచుకుంటే అదే మరొకరి చేతజిక్కి, మరింత విలువను సంతరించుకుని, మనం పోగొట్టుకున్నదాని విలువ ఎంతో కొట్టొచ్చినట్లు వ్యక్త పరుస్తుంది. ఈ ఆలోచనే ముందుంటే... కళ్ళలో నిలిచిన చీకటి తెరలు చూపుకు అడ్డం నిలిచి, నా చుట్టూ చీకటిని మరింత దట్టంగా చేశాయి.

టెలిఫోన్ల పెరుగుదల

టెలిఫోన్లు ప్రపంచమంతటా విస్తారంగా వ్యాపించి రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నాయి. పశ్చిమ జర్మనీలోని సీమెన్స్ సంస్థ అందచేసిన వివరాల ప్రకారం ప్రపంచంలో టెలిఫోన్ల సంఖ్య ప్రతి సంవత్సరం ఆరు శాతం చొప్పున పెరుగు చున్నాయి. ప్రపంచంలో ప్రతి వంద మందిలో పదకొండుమందికి టెలిఫోన్లు వున్నాయి. ప్రపంచమంతటా సుమారు 50 కోట్ల టెలిఫోన్లు వున్నాయి. అందులో సుమారు సగానికి పైగా అమెరికాలో వున్నాయి. పశ్చిమజర్మనీలో టెలిఫోన్లకి విపరీతమైన గిరాకీ, రద్దీ వుంది.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. వి ఆర్. – తణుకు

నేనా అమ్మాయి మీద ప్రేమ ఎక్కువగా పెంచుకున్నాను. ఎప్పుడూ నా కోరిక నెరవేరాలనే ప్రార్థిస్తాను. దేవుడనే వాడుంటే నా ప్రేమ సక్సెస్ అవచ్చుగాని నేను ప్రేమించ లేదంటే దేవుడు లేడని ఖచ్చితంగా చెప్పగలను....

ప్లీజు అదేదో తేల్చి పారేసే అవకాశం వచ్చింది కదా తమ్ముడూ వొపిక పట్టి- దేవుడున్నాడో లేడో తేల్చిపారెసెయ్! లేకపోతే ఏమిటయ్యా పిచ్చి? సినిమాలూ ప్రేమకథలూ చదివి చదివి ఆంధ్ర యువతీ యువకులు జీవితంలో ప్రేమ తప్ప ఏం లేదనుకుంటున్నారా ? జీవితంలో చాలా ముఖ్యమయినది, విలువైనవి చాలా ఉన్నాయి. అందులో యీ ప్రేమ వ్యవహారం చాలా చిన్న విషయం. అది గుర్తించుకొంటూ ఆలోచనలు సాగనివ్వండి.... కాస్త ముందుకి సాగుతారు. నీ ఒక్క ప్రేమతో దేవునిడనికితేలిపోతే నీకుముందు, నీ వెనుక ఎన్ని కోట్ల జీవులీ విషయాన్ని తేల్చి పారేసి ఉండాలి? ఈ మహా ప్రపంచంలో ఒక వ్యక్తి విలువ ఏపాటిది? ఇక అతని ప్రేమకి విలువ ఎంతుంటుందన్న ధోరణిలో ఆలోచించి చూడు. వెనుకటికి నీలాంటి వాడే అన్నట్టు 'ఇంతమంది కురుపులు కోశాను గాని ఏదీ నా కురుపంత నెప్పిగా లేద'ని. ప్లీజు గ్రో అప్. లివ్.సి ది వరల్డ్. లెరన్. అదీ మానసిక పరిణామానికి, ఉన్నతికి దారి. అదీ జీవితం.

టి. వి. వి. – జెక్‌పూర్

మీకు దేవుడు ప్రత్యక్షమై వరం కోరుకోమంటే ఏం కోరుకొంటారు?

ముందు పాదాలెటున్నాయని చూడ్డంలో పడిపోతాను. లేకపోతే కె. రా కి దేవుడెలా ప్రత్యక్షమవుతాడు. దెయ్యంకాక ? అని నాకే అనుమానం వస్తుంది! తరువాత బాపుగారి రాముడులాగా చక్కని కనుముక్కు తీరుందా, నగలన్నీ సంప్రదాయంగా ఉన్నాయా అని చూస్తూ ఉండిపోతాను. ఈలోగా మా పెద్దమావయ్య లాంటి ముక్కోపి అయితే ఆ దేవుడు 'ఏం కావాలో అడిగి చావ కూడదా? ఎంతసెపిలా నిలవెడతా'వంటూ, నిప్పులు కక్కుతాడు. ఇకప్పుడు నాకు నవ్వాగదు. ఎందుకో తెలుసా? దేవుడి భక్తులకేగాని, దేవుడికి వోర్పు తక్కువ అని! నవ్వితే ఒళ్లు మండి— సరే ఇంకో ఇంతమందిచేత తిట్లూ చీవాట్లూ తింటూ ఉండు అంటూ వెనక్కి తిరిగి నడిచిపోతూంటాడు. అప్పుడు చూస్తాను—నాలాగేదేవుడూ కాలు కుంటుతున్నాడు. సార్, ఆకు పంచర్‌కి ఏడాది రాదు కాలు నెప్పి ? అని చెప్తాను. "ఆర్థోపెడిక్ సెంటర్‌కి రండి హాట్ వాక్సు ట్రీట్‌మెంట్ వల్ల కాస్త"... అంటూండగా నా నోరు నొక్కేస్తాడు నా మనవడు. "ఏ క్యా కియా అమ్మమ్మా. భగవాన్ సె కుచ్ మాగ్ నా చాహియే!" అంటాడు. నీకేం కావాలో నే కొని పెడతాలేరా అంటారు మావారు!! దైవ దర్శనం నిజంగా జరిగినా, చెప్పినా నమ్మరు— మావాళ్ళు. నీకా? అంటారు నవ్వుతూ.

ఎమ్. వి. ఎస్ – తణుకు

మీ సామాధానాలు చూస్తుంటే లోకం గురించి పూర్తిగా తెలిసినట్టు, మనుష్యుల గురించిపూర్తిగా చదివినట్టు ఉంటాయి. మరి మీమీద మీకు అపనమ్మకం ఎప్పుడేనా కల్గిందా?

కల్గింది— స్నేహితులని నేను ఎంతో ఉన్నతంగా ఎంచిన వాళ్ళు నన్ను వెన్నుపోటు పొడిచినప్పుడు. కాని నా కోపతాపాలు చాలా క్షణికాలు. జీవితాన్ని లోకాన్ని మనుషులని కూడా చాలా చిన్నప్పటి నుంచీ తరిచి చూసే స్థితిలో పెరిగాను నేను. దరిద్రం చూసిన నాకు డబ్బు విలువే తెలిసింది గాని దానిపై మమకారం పెరగలేదు.అందుకే అప్పుడూ ఇప్పుడూ ఒక్కలాగే ఉండగల్గుతున్నాను ? అందుకనేమో దూషణ భూషణ తిరస్కారాలని నేను ఒకేలా స్వీకరించకల్గుతున్నాను. నాకు గర్వం లేదు. అహం ఉంది. నన్ను గౌరవించేవారినీ, గౌరవించనివారినీ కూడా గౌరవంగా చూడ గల సంస్కారం ఉంది నాకు.

వి. ఎమ్. బి. – ఏలూరు

నేనొక అమ్మాయిని ప్రేమించాను. మా ప్రేమబంధం ఎంతో పవిత్రమయింది. ఒకరి నొకరు తలవందే కలవందే క్షణమయినా ఉండ లేము. మా పరిచయము తలుచుకుంటే మాకు మర్చిపోలేని వో అందమయిన మధురానుభూతి కల్గుతుంది.

కానివ్వండి— అనుభూతి సిగ్గేరగదన్నారు!! (ఇంతకీ పెళ్లయిందా?!)

డి. వి. వి. వి. – కొండపల్లి

ఆడదానికంటే మగవాడిలో ఉండే ముఖ్యమైన బలహీనత ఏమిటి?

వేట!

జి. వి. ఎమ్ C/o 56 ఏ పి ఓ.

ఈరోజుల్లో సినిమాలు చూసేకదా స్త్రీజాతి చెడిపోవుటకు కారణం— అని నేను అనుకుంటున్నాను. మరి మీ ఉద్దేశ్యం?

చెడిపోతే చూసే వాళ్ళంతా చెడిపోవాలి గాని ఇలా ఒక సెక్షను వాళ్లే ఎలా చెడిపోతారు?

వి. వి. – కనిగిరి

మంచి మనసు ఎలా ఉంటుంది?

ఇంకా చూడలేదు. చూడగానే చెప్తా!

కాన్‌సన్‌ట్రేషన్ ఎక్కువ అయితే పిచ్చి ఎక్కుతుందంటాను. మరి మీరు....

ఇంకా సందేహమా? సత్యం....!

వి వి ఆర్. ము దాను


మీరు ఏ సమయంలో ప్రశ్నలకు జవాబులు రాస్తారు?

నా రాతకి ప్రత్యేకించి టైము లేదు. మూడ్‌తో పని అంతకంటే లేదు. అవసరం అయినప్పుడు అర్జెంటుగారాసేయడమే. (మరిచిపోయారా—నేను తర్ఫీదున్న జర్నలిస్టుని)

వి. వి. – తెనాలి

మా ఫ్రెండు ఒక అబ్బాయిని ప్రేమించింది. వాళ్లు కట్నం అడిగారు. ఇచ్చుకోలేని నా ఫ్రెండు తల్లిదండ్రులు తక్కువ కట్నంలో ఇంకొకనితో పెళ్లి జరిపించారు. ఆమె ఆత్మహత్య చేసుకు చనిపోయింది.

మీ ఫ్రెండు మూగ గొడ్డా?! తనకిష్టం లేకుంటే పెళ్లిచేసుకోననేమాటేనా చెప్పడానికేం ?.. పిరికివాళ్ళని ఎవరూ రక్షించలేరు.



శ్రీ గోరాశాస్త్రి కాలధర్మం :

సుప్రసిద్ధ పత్రికా రచయిత, సంపాదకుడు శ్రీ గోరాశాస్త్రి మే 1 వ తేదీ ఉదయం బహు కాలంగా నివాసమున్న జీరాలోని అద్దె ఇంట్లో మరణించారు. వయస్సు 64 సంవత్సరాలు. ఈయనకు ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. శ్రీ గోరాశాస్త్రి పూర్తి పేరు గోవిందు రామశాస్త్రి. ఈయన ప్రస్తుతం ఒరిస్సాలో భాగమైన గంజాం జిల్లా గుణుపురంలో జన్మించారు. పదిహేడో ఏట తొలి కథానిక వ్రాశారు. రైల్వేలోను, ఇతరత్రాను పెక్కు ఉద్యోగాలు చేసి, పత్రికా రచనలో ప్రవేశించారు. ఆంగ్లాంధ్రాలలో మంచి అధికారం సంపాదించారు. శ్రీ ఖాసాసుబ్బారావుతో కలసి ఆంగ్ల స్వతంత్రలో పనిచేశారు. పిదప ఆయన సహకారంతోనే తెలుగు స్వతంత్ర వార పత్రికను సమర్థంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ పిదప తెలుగు స్వతంత్రను హైదరాబాదు నుండి నిర్వహించి, ఆంధ్రభూమి దినపత్రికల సంపాదకులుగా చేరారు. ఆంధ్రభూమిని నిర్వహిస్తూనే, ఆ సంస్థ వారి డక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రికకు సంపాదకీయాలు వ్రాసేవారు. వందకు పైగా తెలుగు నాటికలు వ్రాశారు. వాటిలో పెక్కు ఆకాశవాణిలో ప్రసారమయ్యాయి. నాటికలలో ఆనంద నిలయం, సెలవుల్లో, ఆశ ఖరీదు, అనా—చాల పేరు పొందాయి. ఈయన సంపాదకీయాలు విషయ వైపుల్యానికి పేరు పొందాయి. శ్రీ శాస్త్రిని పెక్కు సాంస్కృతిక సంస్థలు సన్మానించాయి, ఉత్తమ పత్రికా రచయితగాను ఈయన అవార్డులు సంపాదించారు.

ఖాళీ కడవలతో ప్రదర్శనం :

జంటనగరాలలోని మంచినీటి ఎద్దడిని ప్రజా నాయకుల దృష్టికి, ప్రభుత్వం దివ్య చిత్తానికి తేవడానికి భారతీయ జనతా పార్టీ మహిళా విభాగం నాయకత్వాన మే మూడవ తేదీన దాదాపు 200 మంది మహిళలు ఖాళీ కడవల ప్రదర్శనం చేశారు. కడవల పై బి. జె. పి. అని, మంచి నీళ్ళ ఇవ్వండి, ఇందిరమ్మ రాజ్యంలో

హైదరాబాద్ నోట్‌బుక్

ఇదీ పరిస్థితి ముస్నగు నినాదాలు వ్రాశారు. ఈ పూరేగింపు వై. ఎం. సి. ఎ. నుంచి చిక్కడపల్లి ఆర్.టి.సి. క్రాసు రోడ్డుకు వెళ్లి అక్కడ మలుపు తిరిగి ట్యాంక్‌బండ్ మీదుగా సచివాలయం చేరింది. బి. జె.పి. మహిళా విభాగం, ప్రతినిధులు మునిసిపల్ వ్యవహారాల మంత్రిణి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డికి ఒక మెమోరాండం సమర్పించింది. సీతాఫల్‌మండి, మలక్ పేట, కారవాన్ చాంద్రాయణగుట్ట, సంతోషనగర్, పటేల్‌నగర్ రహ్మత్ నగర్‌లలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా వుందని, ఈ ఎద్దడిని తొలగించక పోతే బి.జె.పి. పెద్ద ఎత్తున ఉద్యమం జరుపుతుందని ఆ ప్రతినిధులు మంత్రిణిని హెచ్చరించారు. జంటనగరాలలో పెక్కు చోట్ల గొట్టపు బావులు పనిచేయడం లేదని, వాటిని వెంటనే మరమ్మత్తు చేయాలని వారు కోరారు. నగరానికి మంచినీటి సరఫరాకు ఉద్దేశించిన మంజీరా ప్రాజెక్టు మూడో దశను త్వరలో ప్రారంభించాలని కూడా వారు కోరారు. ప్రదర్శనానంతరం సచివాలయం ముందు జరిగిన సమావేశంలో బి. జె. పి. మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి కుముద్ బి. నాయక్ ప్రసంగించారు.

ఎన్. టి. ఆర్. కార్మిక పరిషత్తు :


మే నెల 1 వ తేదీన మే దినోత్సవం సందర్భంగా తెలుగు దేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు తెలుగు నాడు కార్మిక పరిషత్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఏటా మే దినోత్సవం జరుపుకొంటున్నా కార్మిక సమస్యలు పరిష్కారం కాకనే వుంటున్నాయని, కార్మికులు అశాంతితో, అసంతృప్తితో వున్నంత కాలం దేశానికి మోక్షంలేదని, కార్మిక శక్తిని సక్రమంగా వినియోగించుకోనిది ఏ దేశమూ అభ్యుదయం చెందదని అన్నారు. కార్మిక శ్రేయస్సే తెలుగు దేశం పార్టీ ధ్యేయమని ఆయన అన్నారు. శ్రీ నాదెండ్ల తమ ప్రసంగంలో అట్టడుగున ఉన్న కార్మికుల సంఘటన కోసమే కార్మిక పరిషత్తు ఆవిర్భవించిందని అన్నారు. తెలుగు దేశం పార్టీ ప్రారంభించిన మహోద్యమంలో కార్మికులు ముందుండాలని ఆయన ఉద్బోధించారు. మే దినోత్సవం సందర్భంగా ఎన్.టి.ఆర్. యువసేన సైకిల్ ప్రదర్శనం నిర్వహించింది. మే దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ తొమ్మిది మంది కార్మిక నాయకులకు "శ్రమ శక్తి అవార్డు"ను బహూకరించారు. అవార్డులను అందుకొన్న తొమ్మిది మంది వీరు. శ్రీయుతులు ధర్మారావు, ఎ. ఈశ్వర రెడ్డి (విధాన సభ తాత్కాలిక సభాపతి) పి. శశిభూషణరావు, మెహబూబ్ ఖాన్, మహమ్మద్‌గౌస్, మహమ్మద్ నవాజుఖాన్, మొదలి సత్యం, గోవింద సింగ్, డాక్టర్ ఎం. ఆర్. వీరాస్వామి. అవార్డుల ప్రదానం రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకటరావ్ చేశారు.

డాక్టర్ నాయుడమ్మ సూచనలు :

జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ వై. నాయుడమ్మ ఏప్రిల్ 29న ఆంధ్రప్రదేశ్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ సదస్సులో ప్రసంగిస్తూ దేశావసరాలకు అనుగుణంగా శాస్త్ర పరిశోధనను తీర్చి దిద్దాల్సిన అవసరం వుందన్నారు. మన దేశ సమస్యలు పాశ్చాత్య దేశాల సమస్యల కన్నా భిన్నమైనవని, పాశ్చాత్యులకు ఐశ్వర్యంలో కొత్త సమస్యలు పుట్టుకు రాగా మనకు దారిద్ర్యం వల్ల పెక్కు సమస్యలు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. మనం ఆయుర్వేదానికి సరైన స్థానం ఇవ్వడం లేదని మనిషికి ప్రకృతితో వున్న సంబంధం నుంచే ఆయుర్వేదం ఉద్భవించిందని, ఆయుర్వేదం పై పరిశోధనలు జరిపి, వాటి ఫలితాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాదులో సైన్సు టెక్నాలజీ పార్కును ఏర్పాటు చేయాలని డాక్టర్ నాయుడమ్మ మరొక సలహా ఇచ్చారు.

50 శాతం రిజర్వేషన్లు — అర్సు సూచన :

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సు ఏప్రిల్ 30 వ తేదీన రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ వెనుకబడిన వర్గాలకు 27 శాతం రిజర్వేషనులు సరిపోవని, ఆర్థికంగా వెనుకబడిన వారు కూడ వెనుకబడిన తరగతుల కిందికి వస్తారని ప్రధాని చెప్పడం వల్ల రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని సూచించారు. వెనుకబడిన తరగతుల విషయమై లోక్‌సభలో ప్రవేశపెట్టిన మండల్ కమిటీ నివేదికను ఆయన ప్రస్తావించి, ఆ నివేదికను ప్రభుత్వం ఆమోదించి అమలు జరిపినా అది వెనుకబడిన



తరగతుల పోరాటంలో తొలి ఘట్టమేనని శ్రీ అర్స్ అన్నారు. ఇది కలవారి, లేనివారి పోరాటమే నని, కులాల పట్టింపులు లేకుండా పేదవారంతా ఏకమై వోటుతో ప్రభుత్వాన్ని మార్చగలరనే సత్యాన్ని వారు గుర్తించాలని ఆయన అన్నారు. దేశం జనాభాలో 52 శాతం వున్న వెనుకబడిన వారు కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో పన్నెండు శాతమే వున్నారని, దేశం జనాభాలో ఐదుశాతం వున్న బ్రాహ్మణులు అత్యున్నత పదవులలో దాదాపు ఎనభయి శాతం వున్నారని బీహార్ మాజీ ముఖ్య మంత్రి శ్రీ కర్పూరీటాకూర్ అన్నారు. రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంఘం అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న మండల్ కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు పరచాలని కోరారు.

సాగర చీడ — గుర్రపుడెక్క మొక్క :

హుసేన్ సాగర్‌లోనే కాక వివిధ జలాశయా లలో వ్యాపించి జలాలను కలుషితం చేయడమే కాక జలాలను హరించి వేస్తున్న గుర్రపు డెక్క మొక్కను రూపుమాపడానికి పురపాలక సంఘం వారు, ప్రభుత్వమూ ఎన్నో ప్రయత్నాలు చేసినా అది పురాణాలలోని రక్తబీజ రాక్షసిలాగ లక్ష తలలతో పుట్టుకు రావడం విజ్ఞాన వేత్తలకు అధికారులకు విశేషంగా తలనొప్పి కలిగిస్తుండడం అందరికీ తెలిసిందే. ఈ మొక్క విషయమై ముఖ్య మంత్రి శ్రీ వెంకటరావ్ ఏప్రిల్ 29న లండన్ నుంచి వచ్చిన ఇద్దరు శాస్త్రజ్ఞులు శ్రీయుతులు జాన్ డివైన్, ఎ. సేదీలతో చర్చలు జరిపారు. వీరు లండన్‌లో పారిశ్రామిక వ్యర్థ పదార్థాల విషయజ్ఞులు. ఈ మొక్కను తొలగిం చడంతోపాటు వీటినుంచి గ్యాసును తయారు చేయాలని కూడ ముఖ్యమంత్రి వారికి సూచిం చారు. హుసేన్‌సాగర్ సౌందర్యరక్షణకు ఈమొక్కను తొలగించడానికి పడుతున్న పాట్లను మునిసిపల్ వ్యవహారాల శాఖామంత్రిణి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, నగర పాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ అర్జునరావు, ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎన్. కృష్ణారావు విదేశీనిపుణులకు వివరించారు.

ఉపశ్రుతి :

ఆంధ్రలో పరిశ్రమలకు ఏ కొదవా లేదని కేంద్ర పరిశ్రమల మంత్రి లోక్‌సభలో వివరిం చారుగదా, ఇంకా గోలెందుకు రాష్ట్రం పారిశ్రామి కంగా వెనుకబడి వుందని? అనడిగాడు నన్నొక పొరుగు రాష్ట్రం పెద్దమనిషి. "అంగట్లో అన్నీ వున్నాయి. అల్లుడి నోట్లో శని వుంది. అన్న సామెతగా వుంది మా బతుకు. మంత్రిగారు లిఖిత పూర్వకంగా చెప్పిన పరిశ్రమల సూచికలో ఎంత మంది తెలుగు వారున్నారో లెక్కించ మనండి తెలుస్తుంది?" అని విధాన సభలో గర్జించినట్టే గర్జించాడు ఒక ప్రతిపక్ష నాయకుడు మా సంభాషణ విని.

—తిరుమల రామచంద్ర

అవీ... ఇవీ... అన్నీ

నఫ్జా నాటకోత్సవాలు

నెల్లూరు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ వారు ఏప్రిల్ 18 నుంచి 22వరకూ నెల్లూరులో అఖిల భారత స్థాయి నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలునిర్వహించారు. ప్రారంభోత్సవసభకి నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు అధ్యక్షత వహించారు. రెవెన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి జ్యోతి వెలిగించి ప్రారంభోత్సవం చేశారు. సినీ నటి విజయశాంతి నటరాజ పూజ చేశారు. ఈ పోటీల్లో దేశంనలుమూలలనుంచి వచ్చిన దాదాపు వెయ్యిమంది కళాకారులు పాల్గొన్నారు.

22వ తేదీ జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకి ఇన్‌కంటాక్స్ అసిస్టెంటు కమిషనర్ శ్రీ సుబ్బారావు అధ్యక్షత వహించారు. నూటొక్క చిత్రాలు పూర్తి చేసిన నూతన్ ప్రసాద్‌కి నెఫ్జా ఘనసన్మానం చేసింది. సినీ నటులు మురళీమోహన్, రంగనాద్, శరత్‌బాబు, నటి రమాప్రభ, దర్శకుడు వేజెళ్ళ సత్యనారాయణ, రచయిత పరుచూరి గోపాల కృష్ణ, జె. కె. రెడ్డి, డి.పి.ఆర్.ఒ. చంద్రశేఖ రయ్యగార్లు పాల్గొన్నారు. నెఫ్జా అధ్యక్షుడు శ్రీ సుందర రామరెడ్డి వందన సమర్పణ చేశారు.

పోటీలో పాల్గొన్ననాటికలలో ఉత్తమ ప్రదర్శన: కోహినూర్ — నటనాలయ — చెర్వుజమ్మలపాలెం.

ద్వితీయ ఉత్తమప్రదర్శన — లంకాదహనం — శ్రీ నటరాజ కళానిలయం — నిజామాబాద్.

ఉత్తమ నటుడు — క్రకనకరాజర్షి — కోహినూర్ — వి. బుడ్డయ్యచౌదరి.

ద్వితీయ ఉత్తమ నటుడు — వ్యాస్ — లంకాదహనం — కె. వెంకటేశ్వరరావు.

ఉత్తమ విలన్ — ముకుందం — ఇదేనాదారి — ఎం. రాఘవేంద్రరావు.

ఉత్తమ హాస్య నటుడు — జగన్నాథం — త్రివేణి — కె. వి. ఎస్. డి. ప్రసాద్.

ఉత్తమ కేరెక్టర్ నటుడు — ధర్మయ్య — సూరీడు — బి. ఉమామహేశ్వరరావు.

ఉత్తమ నటి — సుమతి — వై. రాజకుమారి.

ద్వితీయ ఉత్తమ నటి — వెంకులు — ఇదే నా దారి — రేబాల లక్ష్మిశ్రీ.

ఉత్తమ రచన — లంకాదహనం — రచయిత ఎస్. బి. శ్రీరామ్.

ఉత్తమ దర్శకత్వం — కోహినూర్ — నటనా లయ — చెర్వుజమ్మలపాలెం — వి. బుడ్డయ్య చౌదరి.

ఏకపాత్రాభినయం పౌరాణికంలో ప్రథమ బహు మతి — ఎం. చంద్రమవుళి (కర్ణుడు).

ద్వితీయ బహుమతి — శ్రీనివాసులురెడ్డి — (దుర్యోధనుడు)కి లభించాయి.

చారిత్రిక ఏకాపాత్రాభినయంలో మొదటి బహు మతి ఎం. నీలకంఠం (చాణక్య)కి, ద్వితీయ బహు మతి శ్రీ ఎ. శ్రీనివాసులురాజా (బాలచంద్రుడు)కి లభించాయి.

—(ఒ. వి.)



నెఫ్జా 18వ నాటికోత్సవాల సందర్భంగా సంస్థ అధ్యకుడు శ్రీ సుందరరామిరెడ్డి, ప్రారంభోత్సవ సభాధ్యకులు శ్రీ హెచ్. కె. బాబు [జిల్లా కలెక్టర్], నటరాజ పూజ చేసిన సినీనటి విజయశాంతి, నూతన్ ప్రసాద్‌కి సన్మాన పత్రాన్నందజేస్తున్న శ్రీ చంద్రశేఖరయ్యగార్లని చిత్రంలో చూడవచ్చు.

అ వి–ఇ వి–అ న్వి

కళావాహిని ప్రథమ వార్షికోత్సవం

గుడివాడలోని సాంస్కృతిక సంస్థ కళావాహిని ప్రథమ వార్షికోత్సవము సందర్భముగా జరిగిన సభకి ముఖ్య అతిథిగా పట్టణ డి.ఎస్.పి. శ్రీ జి. వి. కృష్ణారావు విచ్చేశారు. శ్రీ భాగవతుల రామమోహన రావు శిష్యురాలు చి. రూపా కల్యాణిస్వాగతనృత్యముతో వినూత్న విధంగా సంస్థ అధ్యక్షులు శ్రీ ఎం. మల్లిక్ అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. ఎ.ఎన్.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. ఆం. ప్ర. నాటకఅకాడమీ కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి పువ్వుల అనసూయను నూతనవస్త్రములతో సంస్థ ఘనంగా సన్మానించింది. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఆర్. దాస్ సంస్థ ఆశయాలను వివరించి వందన సమర్పణ చేశారు.

అనంతరం ఆం. ప్ర. నృత్య అకాడమీ ఉపాధ్యక్షులు పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ బృందమువారిచే 'విప్రనారాయణ' కూచిపూడి నృత్య నాటకం ప్రదర్శింపబడినది. (టి. వి.)

రచయితల సహకార సంఘం

రచయిత(త్రు)లు, కవులు, విమర్శకులకుసహాయ పడే నిమిత్తం 'సాంస్కృతీ సమాఖ్య' (యువ సాహితీ వికాసవేదిక) ఆంధ్రప్రదేశ్‌వారు పుస్తక ప్రచురణ సహకార పథకాన్ని చేపట్టారు. వివరాలకి సమాఖ్య రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. శిరీష్ కుమార్, సాంస్కృతీ సమాఖ్య, నున్న, (వయా) విజయవాడ—521212కి స్వంత చిరునామాగల కవరు పంపి పొందవచ్చు.

బాలలు జాతి సంపద

రచన: శ్రీమతి వి. ఎస్. కమల. 134 పేజీలు. వెల 7 రూపాయలు. ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, చంద్రంబిల్డింగ్స్, విజయవాడ-4.

సంసార చక్రం

నవల, రచన శ్రీ బి. రామకోటయ్య, 204 పేజీలు, వెల 12రూపాయలు, ప్రచురణ: నవరత్న బుక్‌సెంటర్, ఏలూరురోడ్, విజయవాడ—520002.

మహా భాగవతం

మొదటిభాగం, బమ్మెరపోతన పద్యకృతికి వ్యావహారిక రూపం శ్రీ నాయుని కృష్ణమూర్తి 328 పేజీలు, వెల 15రూపాయలు. ప్రచురణ: విజయవాణి పబ్లిషర్స్, చౌడేపల్లి—517257 చిత్తూరు జిల్లా, (ఆం. ప్ర).

భగవదానుగ్రహానికి మార్గాలు

దేవుని చిరునామాకి రహదారులు, రచన శ్రీ బులుసు శ్రీరామచంద్ర ప్రభు, 48 పేజీలు, లక్ష్మీ పబ్లికేషన్స్, 8—10—22, గాంధినగర్, కాకినాడ—4.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar. Vijayawada-3. Editor : S. Radhakrishna



కాఫీ రుచిని అధికంచేసే క్రొత్త తయారీ విధానము
కాఫీ తాజాతనాన్ని అధికంగా సంరక్షించే క్రొత్త ప్యాకెట్
క్రొత్త బ్రూక్ బాండ్ గ్రీన్ లేబిల్
Brooke Bond
Green Labe
Blend of Coffee & Chicory
Brooke Bond
Green Label
Blend of Coffee & Chicory
Coffee blended with chicory.
This mixture contains
Coffee 53%
Chicory 47%
Now in a "KEEP-FRESH" pack
ఇప్పుడు బ్రూక్‌బాండ్ వారు ఉపయోగిస్తూన్న క్రొత్తతయారీ విధానంవల్ల క్రొత్త గ్రీన్‌లేబిల్ కాఫీ రుచి ఇదివరకు కంటే చాలా అమోఘంగా వుంటుంది.
అంతేకాదు బ్రూక్‌బాండ్ వారిచే ప్రథమంగా ప్రవేశపెట్టబడిన క్రొత్త 'కీప్-ఫ్రెష్' ప్యాకెట్ కాఫీపొడి అప్పుడే చేయించిన కాఫీపొడిలాగ చెమ్మ ఎక్కకుండా వారాలకొద్దీ ఎప్పటికప్పుడే తాజాగా వుంటుంది.
క్రొత్త గ్రీన్ లేబిల్
అమోఘమైన రుచి విశిష్టమైన తాజాతనము
(ఇది బ్రూక్‌బాండ్ వారు మాత్రమే చేయగలరు)
ఎన్నిక చేసిన కొన్ని పట్టణములలో మాత్రం లభించును.
OBM 7148 TG